# లోకానికి నేనే వెలుగు



## కతోలిక సత్యోపదేశ విధానాలు

సంపుటి : 48 జూలై - సెప్టెంబర్ 2025 సంచిక : 3

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం, హైదరాబాదు.

## ప్రచురణ

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయ ప్రచురణలు
రామాంతపురం, హైదరాబాదు.

## సంపాదక వర్గం :

ఫాదర్ దొడ్డ రాజా
ఫాదర్ మెడంకి ఆనంద్ అంద్రూ
ఫాదర్ కనపర్తి ప్రకాశ్
ఫాదర్ వల్లే విజయ జోజి బాబు

## గురు విద్యార్థుల బృందం :

బ్రదర్ పచ్చిగొర్ల ఒబేజీ
బ్రదర్ పగుర్ల భానుప్రసాద్
బ్రదర్ పెంటారెడ్డి బాల సంజయ్
బ్రదర్ బడిపాటి జాకబ్
బ్రదర్ అరికోట్ల భరత్ కుమార్
బ్రదర్ బాలసాని ప్రభు దాస్
బ్రదర్ దొప్పలపూడి రవీంద్ర
బ్రదర్ గొన్నాబత్తుల హేమంత్
బ్రదర్ కాకుమాను జాన్‌రాజు
బ్రదర్ కొట్టె అరవింద్
బ్రదర్ తుడుం సంపత్
బ్రదర్ తురకా మహేష్
బ్రదర్ చిన్నం హూవర్ వర్ధన్
బ్రదర్ గుత్తుల ప్రేమ్ కుమార్
బ్రదర్ ఓలిగింటి జోసఫ్ డాల్ఫిన్
బ్రదర్ ఎక్కిరాల శౌరి రాజు

## చందా వివరములు

సంవత్సరానికి మీ చందాను రూ॥ 100/- యం.ఓ., డి.డి.ల ద్వారా
**St. John's Regional Seminary Society, Hyderabad**
పేరున పంపించి మమ్ముల్ని ప్రోత్సహించమనవి. అన్ని సంప్రదింపులకు
మరియు మీ విరాళము పంపవలసిన అడ్రస్:

**St. John's Regional Seminary**
Ramanthapur, Hyderabad - 500 013.
Ph: 91-040-29561761, 29561762
e-mail: stjohnshyd2@gmail.com

# లోకానికి నేనే వెలుగు

సంపుటి : 48 జూలై - సెప్టెంబర్ 2025 సంచిక : 3

# కతోలిక సత్యోపదేశ విధానాలు

**ఫాదర్ కనపర్తి ప్రకాశ్**

సంచిక సంపాదకులు

మరియు

ప్రధాన సంపాదకులు

భక్త యోహాను ప్రచురణలు, భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం

రామాంతపురం, హైదరాబాదు-500 013.

ఫోన్ : 91-040-29561761, 29561762

E-mail : stjohnshyd2@gmail.com

Website : stjohnseminaryhyd.org

# విషయసూచిక

సంపాదకీయం

*- ఫాదర్ కనపర్తి ప్రకాశ్*..........................................**05**

**1. విశ్వాస బోధన యొక్క విశిష్టత**

*- ఫాదర్ కనపర్తి ప్రకాశ్*..........................................**08**

**2. విశ్వాస బోధన ఎవరికి చేయవచ్చు?**

*- బ్రదర్ సేనాపతి ఆనంద్*..........................................**14**

**3. అపోస్తలిక లేఖ "మన కాలంలో విశ్వాస బోధన"**
***(Catechesi Tradendae)***

*- బ్రదర్ గొన్నాబత్తుల హేమంత్*..........................................**19**

**4. బాల బాలికలకు విశ్వాస బోధన**

*- బ్రదర్ పగుర్ల భాను ప్రసాద్*..........................................**39**

**5. కౌమార దశ పిల్లలకు విశ్వాస బోధన**

*- బ్రదర్ కొమ్మెర పవన్*..........................................**45**

**6. యువతి యువకులకు విశ్వాస బోధన**

*- బ్రదర్ గుత్తుల ప్రేమ్ కుమార్*..........................................**58**

**7. సువార్త విస్తరణలో పెద్దవారికి ముఖ్యమైన అంశాలు**

*- బ్రదర్ అరికోట్ల భరత్ కుమార్*..........................................**65**

8. దివ్యాంగులకు విశ్వాస బోధన
– *బ్రదర్ ఆళ్ళ గుణసూర్య*..........68

9. కుటుంబాలలో క్రైస్తవ విశ్వాస బోధన
– *బ్రదర్ కొట్టే అరవింద్*..........73

10. విచారణలో విశ్వాస బోధన
– *బ్రదర్ గాయం రాజశేఖర్* ..........81

11. పాఠశాలల్లో పిల్లలకు విశ్వాస బోధన సమగ్రంగా నిర్వహించే మార్గదర్శిని
– *బ్రదర్ తురకా మహేష్*..........87

12. మరియదళం ద్వారా విశ్వాస బోధన
– *బ్రదర్ ఎక్కిరాల శౌరి రాజు*..........93

13. పునీత విన్సెంట్ ది పాల్ సంఘం ద్వారా విశ్వాస బోధన
– *బ్రదర్ ఓలిగింటి జోసెఫ్ డాల్ఫిన్*.......... 97

14. క్రైస్తవ మౌలిక సంఘాల ద్వారా విశ్వాస బోధన
– *బ్రదర్ బలసాని ప్రభుదాస్*..........102

15. సమాజం తిరస్కరించినవారికి క్రైస్తవ బోధన
– *బ్రదర్ చిన్నం హూపర్ వర్ధన్*.......... 108

16. గురువిద్యార్థులకు విశ్వాస బోధనలో ప్రతిష్టత మరియు ఆవశ్యకత
– *బ్రదర్ దొప్పలపూడి రవీంద్ర*..........113



# సంపాదకీయం



వినుట వలన విశ్వాసము కలుగును వినుట క్రీస్తును గూర్చిన వాక్కు వలన కలుగును (రోమీ 10:17). క్రీస్తు వాక్కును ఆలకించి ఆస్వాదించి ఆచరించుట ఎంతో ధన్యమైనది. సువార్తను ప్రకటించు వారి పాదములు సుందరమైనవి (యేషయా 52:7). ఇటువంటి తరుణంలో క్రీస్తు వాక్కును జీవించే వారి జీవితములు ఇంకా ఎంతో మనోహరమైనవి. మన దైనందిన జీవితంలో మన విశ్వాసమునకు కారకుడును పరిపూర్ణత ఒసగువాడు అయినా ఆ యేసుపై మన దృష్టిని నిలుపుదుము. విశ్వసించుట యన మనము నిరీక్షించు విషయముల యందు నిస్సందేహముగా ఉండుట చూడజాలని విషయములను గూర్చి నిశ్చయముగా ఉండుట (హెబ్రీ 11:1). మార్తా, లాజరు సహోదరి మరియ యేసు పాదముల చెంత కూర్చుండి ఆయన బోధలు సావధానముగా ఆలకించెను. ప్రతిరోజు యేసు యేరుషలేము దేవాలయంలో బోధించుచుండగా ప్రజలందరూ ఆయన బోధలు ఆలకించుటకు పెందలకడ వచ్చేవారు. భౌతికంగా బ్రతకడానికి శ్వాస ఎంత అవసరమో ఆధ్యాత్మికంగా జీవించటానికి విశ్వాసము మరింత అవసరము. రోగిని స్వస్థపరిచేటప్పుడు నీ విశ్వాసమే నిన్ను స్వస్థపరచును అని ప్రభువు పలికిడివారు. ఇటువంటి విశ్వాసం గురించి బోధించే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉన్నది. విశ్వాసములో వికసించాలి, విరాజిల్లాలి మరియు దేదీప్యమానంగా వెలుగొందుతుండాలి. విశ్వాసం దేవుడు మనకు ఉచితముగా ఇచ్చిన వరం. విశ్వాసమే మనలను రక్షించును. విశ్వాసాన్ని భద్రంగా కాపాడుకోవాలి అటువంటి విశ్వాసాన్ని అందరికీ పంచాలి మన జీవితము ద్వారా ఆ విశ్వాసాన్ని బోధించగలగాలి. అప్పుడు మనము ధన్యులం కాగలం

మన జీవితానికి అర్థము పరమార్థం ఉంటుంది. దేవునిపై నమ్మకము ఉంచి ముందుకు నడిపించేది విశ్వాసమే దైవ చిత్తానికి లోనై విశ్వాసపు తండ్రిగా అలరించి దానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఉత్తమ వ్యక్తి అబ్రహాము. తన యొక్క విశ్వాసము దేవునిపై ఆయనకున్న అచంచలమైన నమ్మకానికి ప్రతీక. మరియ తల్లి కూడా ఇదిగో నేను దేవుని దాసురాలనని తన విశ్వాసాన్ని ప్రకటించింది దైవచిత్తానికి లోబడింది. శ్రీసభ అమ్మలాంటిది. తన బిడ్డలమైన మనకు ఎల్లప్పుడూ బోధిస్తూనే ఉంటుంది. మన విశ్వాసము క్రీస్తులో ఉన్నతంగా ఉండాలి అలా ఉండాలంటే మనకు సరియైన విధంగా నేర్పించే బోధించేవారు తప్పనిసరిగా ఉండాలి. శ్రీసభ ఈ ముఖ్యమైన భాగాన్ని బాధ్యతను భర్తీ చేస్తుంది. మన విశ్వాస ఎదుగుదలకు ప్రతిష్టతకు శ్రీసభ అవలంబించే విధానమే విశ్వాస వికాస బోధన. మరొక మాటలో చెప్పాలంటే ఒక వ్యక్తిని సంపూర్ణ విశ్వాసంలోకి నడిపించడానికి క్రీస్తుని గురించిన జ్ఞానాన్ని అందిస్తూ ఆనందభరితమైన జీవనాన్ని ఆధ్యాత్మికత యందు ఆదర్శంగా ఉండేలాగా చేయటమే విశ్వాస వికాస విధానం యొక్క కర్తవ్యం. కతోలిక బిడ్డలుగా ప్రతి ఒక్కరు దేవుని గురించిన జ్ఞానంలో ఎదిగి ఒదిగి ఉండే లాగున చేయటమే శ్రీసభ బాధ్యత. ఇటువంటి ప్రేషిత కార్యాన్ని చేయడానికి శ్రీసభ దేవుడు అభిషేకించిన వారిని విరివిగా వినియోగించుకుంటుంది పవిత్రాత్మ దేవుని సాయంతో అభిషిక్తులు మరియు విశ్వాస విషయాలలో దిట్ట అయినవారు శ్రీసభ సిద్ధాంతాలను దేవుని ఆజ్ఞలను విశ్వాస ప్రమాణము దేవుని వాక్యము అనేటువంటి విషయాలలో దాగివున్న అంతర్లీన అర్థాన్ని అందరికీ వివరిస్తూ తద్వారా విశ్వాస బిడ్డలుగా జీవించడానికి దారిని వేస్తారు. ఈ కతోలిక సత్యోపదేశ విధానాలు ప్రక్రియను బైబిల్ గ్రంథం కూడా పొందుపరిచింది. అపోస్తుల కార్యాలు 18:25 అపోల్లో అను భక్తుడు ప్రభువు మార్గము విషయమై ఉపదేశము పొంది తన ఆత్మ యందు బలపడేను. పౌలు గారు కూడా తన లేఖలలో ఈ విశ్వాస వికాస బోధన గురించి వివరించారు. కనుక ఈ విశ్వాస బోధన ప్రక్రియ మన ఆవిష్కరణ కాదు కానీ క్రీస్తులో మనము బలపడే ఒక చక్కని మార్గం. విశ్వాస వికాస బోధన ఎవరికి చేయవచ్చు? దాన్ని విశిష్టత వివిధ వయసులలో అంతస్తులలో ఉన్న వారి జీవితాలు మార్పుకు బీజం వేసి వారి విశ్వాసాన్ని

ప్రతిష్టపరచుకునే మార్గం ఈ సంచికలో మా గురువిద్యార్థులు పరిశోధించి రచించిన వ్యాసాలను మీకు అందించుటలో ఎంతో ఆనందిస్తున్నాము. ఈ సంచికలో పొందుపరిచిన విషయములు మీ బోధన పరిచర్యలో ఇవి ఎంతో ఉపయోగము కాగలవని ప్రగాఢంగా నమ్ముతున్నాను. దీనులో వున్న వ్యాసములను పఠించి ఆస్వాదించవలసినదిగా పాఠకులను సహృదయముగా ఆహ్వానిస్తున్నాను. ఈ విధంగా దేవున్ని మహిమ పరుస్తూ మన కతోలిక విశ్వాసంలో ముందుకు సాగుతూ రక్షణను పొందడానికి ప్రయాసపడతాం. విశ్వాస వికాస బోధన విలువను మన జీవితాలలో గుర్తించుకుంటూ అన్వయించుకుంటూ, ఇరుగుపొరుగు వారికి catechesis విలువను తెలియజేస్తూ ముందుకు సాగుదాం. మన ఈ ప్రయత్నంలో దేవుని సాయం పవిత్రాత్మ దేవిని నడిపింపు ఉండాలని కోరుకుంటూ,

ప్రభూ సేవలో.....
**ఫాదర్ కనపర్తి ప్రకాశ్**
సంచిక సంపాదకులు

# 1. విశ్వాస బోధన యొక్క విశిష్టత

- ఫాదర్ కనపర్తి ప్రకాశ్

## ఉపోద్ఘాతం



విశ్వాస బోధన అను పదమును అంగ్లములో "Catechesis" అని అంటారు. ఇ పదము ముందుగ గ్రీకు బాషలోనిది. గ్రీకులో దినిని *"Katecheo"* అని అంటారు. దీని అర్ధము "మౌఖింగ నేర్పించుట" లేదా "మౌఖింగ ఉపదేశించుట" అను అర్ధములు వచ్చును. కతోలిక శ్రీసభలో విశ్వస బోధన చాలా గొప్పది. ప్రతి ఒక్కరు విశ్వసబోధన ద్వారా విశ్వసంలో బలపడతారు. కతోలిక శ్రీసభలో విశ్వాసబోధన అంటే "క్రమ బద్దముగ లేదా పద్దతి ప్రకారము విశ్వాస రహస్యలను, సత్యాలను విశ్వాసులకు బోధించుట. విశ్వాస సత్యాలు కేవలం నేర్చుకోటానికి కాదు, అన్నియు నిజమైన దేవుడైన యేసుక్రీస్తు ప్రభువులో జీవమైన సత్యసంబందాన్ని ఏర్పరుచుకొనుటకు బోధింపబడతాయి. తద్వారా హృదయంతో ప్రభుని ఒప్పకొని, ఆయనను విశ్వాసించు ప్రతివారు ఆయనకు శిష్యులుగాను మరియు సాక్షులుగ నిలబడేదరు. విశ్వాస బోధన చేయమని స్వయాన క్రీస్తు ప్రభువే అజ్ఞాపించారు "కనుక మీరు వెళ్ళి, సకల జాతి జనులకు పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున జ్ఞానస్నాన మెసగుచు, వారిని నా శిష్యులను చేయుడు. నేను మీకు అజ్ఞాపించినదంత వారు అచరింప బోధింపుడు. ఇదిగో లోకాంతము వరకు సర్వదా నేను మీతో ఉందును అని అభయము ఒసగెను" (మత్తయి 28:19-20). మనం అర్థం చేసుకోవాల్సిన విషయం ఏమిటంటే క్రీస్తు ప్రభువే శిష్యులకు మెట్టమొదటగ విశ్వాస బోధన చేసి వారిని బహిర్గత సేవకు ప్రేరేపించి, వారిని ప్రపంచ మంతట వ్యాప్తి చేయమని అజ్ఞానిచ్చారు.

కనుక విశ్వాస బోదన అనునది సువార్తను ముందుకు కొనసాగిస్తుంది. సువార్తీకరన విశ్వాసాన్ని మెల్కోలుపుతుంది. విశ్వాస బోధన విశ్వాసాన్ని లోతుగ, పోషణలో, పరిపక్వత లోనికి నడిపిస్తుంది. విశ్వాస బోధన యొక్క విశిష్టత ఏమిటంటే, విశ్వాసులకు పరిపూర్ణంగ శ్రీసభ జీవనయానంలోనికి, మరియు దివ్యసాంస్కారాలు, ప్రార్థన, నైతికత, ప్రేషిత కార్యంలోనికి పాల్గొనుటకు సహరిస్తుంది.

కతోలిక శ్రీసభ విశ్వాస బోధనను సక్రమముగ నేర్చుకొనుటకు కొన్ని గ్రంధాలను ముందుకు తీసుకొనివచ్చింది. (1) కతోలిక శ్రీసభ సత్యోపదేశం (1992) (2) జెనరల్ డైరెక్టరి ఫర్ కటేకేసిస్ (1997) (3) పునీత రెండవ జాన్ పాల్ పాపుగారి కటేకేసిస్ ట్రెదేందె (1979) పైన పేర్కొన ప్రతి పత్రము లేదా గ్రంథము కచ్చితమగ విశ్వాస బోధనలో క్రీస్తు ప్రభువు కేంద్ర బిందువుగ, పవిత్ర గంథ బోధనాలు, శ్రీసభ సంప్రదాయాలు, అన్నియు ప్రేషిత కార్యానికై, గొప్ప శిష్యులుగ తర్ఫిదు పొందుటకు తోడ్పడతాయి.

## 1. అపోస్తుల అదేశం : విశ్వాసాన్ని అందించడం

విశ్వాస బోధన క్రీస్తు ప్రభుని పరిచర్యతో మొదలవుతుంది. “కనుక మీరు వెళ్ళి, సకల జాతి జనులకు పిత, పుత్ర, పవిత్రాత్మ నామమున జ్ఞానస్నానమెసగుచు, వారిని నా శిష్యులను చేయుడు. నేను మీకు అజ్ఞాపించినదంతయు వారు అచరింప బోధింపుడు. ఇదిగో లోకాంతము వరకు సర్వదా నేను మీతో నుందును అని అభయ మెసగెను. ఈ ప్రేషితకార్యన్ని అపోస్తులుల ఎంతో బాధ్యతగ, విధేయతతో ముందుకు తీసుకొనివెళ్ళారు. వారి యొక్క ప్రసంగాలద్వారా, బోధనల ద్వారా, ఉపదేశాల ద్వారా, సూచనలద్వారా ప్రజలకు నేర్పించారు. తర్ఫిదునిచ్చారు. రెండవ శతాబ్దానికి చెందిన పునీత ఇరేనియస్‌గారు ఇలా అంటున్నారు. “శ్రీసభ ప్రపంచ నలుములల వ్యాప్తి చెందుతు, క్రీస్తు బోధనలు అందరికి నిష్టగ అందిస్తు, ఒకే ఆత్మ, ఒకే హృదయాన్ని తలపిస్తుంది అని అంటున్నారు. విశ్వాస బోధన విశిష్టత ఏమిటంటే ప్రతి ఒక్క విశ్వాసి విశ్వాస పరమ రహస్యాలను అందరికి అందించు బాధ్యత. ఈ బాధ్యత అనునది అపోస్తుల నుండి అందుకున్న సంపదవంటిది (CCC

3)". "అపోస్తుళ్ల నుంచి అందుకొన్న ఈ సంపదను వాళ్ళ వారసుల విశ్వాస పాత్రంగా పరిరక్షిస్తు వచ్చారు. విశ్వాస ప్రయాణం ద్వారా, పరస్పరం పంచుకొని ప్రేమ భావంతో దానిని జీవించడం ద్వారా, అర్చనలో దానిని వేడుకగా జరుపుకోవటం ద్వారా క్రీస్తు విశ్వాసులు తరతారలకు దాన్ని అందివ్వడానికి పిలుపునందుకున్నారు". విశ్వాస బోధన అపోస్తుళ్ళ నుండి అందుకున్న ఇది శ్రీసభ యొక్క గుర్తింపు. విశ్వాస బోధన అభివృద్ధి చెందితే శ్రీసభ నూరంతలుగా ఫలిస్తుంది అని అర్థం.

## 2. వ్యక్తిగతంగా క్రీస్తుని అనుభవించు సాదనం విశ్వాస బోధన

విశ్వాస బోధన యొక్క ముఖ్య ఉద్దేశం, లేక లక్ష్యం ఏమిటంటే క్రీస్తు ప్రభునిలో లీనం కావడం, ఏకం కావడం, విశ్వాస బోధన జ్ఞానం కోసం మాత్రమే కాదు నిజమైన దేవుని ఎరిగి జివించడం. యెరుషలేములోని 4వ శతాబ్దానికి చెందిన పునీత సిరిల్ గారు నూతనంగా జ్ఞానస్నానం పొందబోవుతున్న వారిని ఉద్దేశించి ఇలా అంటున్నారు. "మీరు మానవుల కథనాలు, కథల వినటానికి పిలువబడలేదు, ప్రేరణను కలిగించే దైవవాక్యన్ని వినుటకు పిలువబడ్డారు. మీరు శ్రీసభలో ఓలివ మెక్కలవలే ఫలించుటకు నాటబడ్డారు అని అన్నారు".

కనుక ప్రతి ఒక్కరము విశ్వాస బోధను, ఆచరించటం, నేర్పించడం, వ్యాప్తి చెందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తూ, జీవించాలి. క్రీస్తు అనుభవాన్ని అందరికి అందించాలని, తపనపడుతు, మనము విశ్వాస బోధనలో బాగస్థులమై మన యొక్క ఐక్యత శ్రీసభలో, క్రీస్తునివలే ఫలించువిధంగా కొనసాగాలి. మానవజీవితంలో అనేకమైన వాటికి మన యొక్క సమయాన్ని కేటయిస్తున్నాం. బందాలకు, డబ్బుకు, పరపతికి, పలుకుబడికి ఇవన్ని అశాస్వతము అని తెలుసుకొనలేకపోతున్నాం. శాస్వతమైన వాటిని వేదకుటకు, అనుభవించుటకు మనము సమయం కేటాయించాలి. అశాస్వతమైనది దేవునిలో మాత్రమే దోరుకుతుంది. ఒక్కసారి విశ్వాస బోధనలో మనవంతు ప్రయసపడుతు ప్రయానించమంటు వ్యక్తిగతంగా తప్పకుండ క్రీస్తుని ఐక్యమవ్వుటకు దారి కనబడుతుంది. విశ్వాస బోధన సిద్దాంతాల నుండి జీవము గల దేవున్ని కలుసుకొనుటకు తోడ్పడు సాదనం. మనం జీవముగల విశ్వాసాన్ని, ఐక్యతను

ఆయనలో కనబర్చినప్పుడు మన వ్యక్తిగత జీవితం, నిర్ణయాలు, రోజువారి జీవితంలో అనేక మార్పులకు సాక్ష్యులమవుతాము.

### 3. విశ్వాస బోధన ఎదుగుదలను పోషిస్తుంది

విశ్వాసం దేవుడు అనుగ్రహించు గొప్పవరం, అది ప్రతిరోజు పోషింపబడాలి. క్రీస్తు ప్రభు సువార్తల్లో అనేకమార్లు విశ్వాసాన్ని విత్తనంతో పోల్చారు. ఏ విత్తనమైన సరే, ఎంత బలమైనదైన, చిన్నదైన, పెద్దదైన సరే ఒక్కసారి భూమిలో ఫలించుటకు నాటినప్పుడు వదిలివేయ్యం కదా! ప్రతిరోజు మొక్కగ, చెట్టుగా బలపడేంత వరకు దానిని కంటికి రెప్పల కాపాడుతు, నిటిని అందించి సంరక్షిస్తాం. దైవం అనుగ్రహించిన ఈ విశ్వాసం కూడ ప్రతిరోజు మన ప్రార్థనల ద్వారా, వాక్య పఠనాల ద్వారా, ద్యానం ద్వారా, పరిచర్య ద్వారా, సాక్షిజీవితం ద్వారా పోషించాలి సంరక్షించాలి. అది మన బాధ్యత, మన విశ్వాసం అనేది ప్రతిరోజు సంరక్షింపబడాలి. అలాగే విశ్వాసం మన యొక్క పనులలో, కార్యకాలపలలో కనబరచాలి. లేదేని విశ్వాసానికి ఫలితం ఉండదు. క్రియలేని విశ్వాసం నిర్జీవము అని యాకోబుగారు తన లేఖలో వ్రాసారు (CCC 1254) మన విశ్వాసం జ్ఞానస్నానం పొందిన తరువాత అదికంగ ఫలించాలి. ప్రతి సంవత్సరం, పాస్క జాగరణలో జ్ఞానస్నాన వాగ్దానాల నూత్నికరణను శ్రీసభ నిర్వహించుటకు ఇదే కారణం. జ్ఞానస్నానం క్రీస్తులో నూతన జీవానికి మూలం. ఆ మూలం నుంచే క్రీస్తు జీవమంతా పెల్లుబుకుతుంది (1 పేతురు 3:15). "మీ హృదయములందు క్రీస్తును ప్రభువుగ ప్రతిష్టించు కొనుడు. మీయందున్న నమ్మకమును గూర్చి ఎవరని ప్రశ్నించినచో సమాధానము నోసగ సర్వదా సంసిద్దముగ ఉండుడు". అని తెలియపరస్తున్నారు. కనుక మనము విశ్వాసంతో ప్రభుని మన మదిలో ప్రతిష్ఠించుకుందాము.

### 4. విశ్వాసం మనల్ని పవిత్ర పరిచే మార్గదర్శం

గత కొన్ని శతాబ్దాలుగ విశ్వాస బోధన, శ్రీసభ విశ్వాసాన్ని అనేక మత విరోదమైన సిద్దాంతాలనుండి మార్గదర్శంగ నిలుస్తుంది. ఎంతో మంది క్రీస్తును గూర్చి, దివ్యసంస్కారాలను, మరియతల్లిని, పునీతులను అనేక విరుద్ద సిద్దాంతాలతో ముందుకు వచ్చిన శ్రీసభ ఏక స్వరముతో, పిత్రుపాదుల

బోధనలతో, విశ్వాస బోధనలతో వాటిన్నింటిని స్థిరపరిచింది. ముఖ్యముగ ఏరియన్స్ క్రీస్తుని గూర్చి విరుద్ధంగ సిద్ధాంతలను చేసినప్పుడు పునీత అతనేసియస్‌గారు వాటిన్నింటిని కొట్టిపడేశారు. విశ్వాసాన్ని బలంగా సిద్ధాంతంగా ఏర్పరిచారు. (CCC 2033) విశ్వాస బోధన అనునది విశ్వాసులను సత్య మార్గంలోనికి తీసుకొని వెళ్తుంది. అది వారికి స్వేచ్ఛనిస్తుంది.

పదిహేనవ బెనెడిక్ట్ పాపుగారు ఇలా అంటున్నారు "బలమైన విశ్వాస బోధన లేనిచో విశ్వాసులు గాడి తప్పే అవకాశాలు ఉన్నాయి" అంటున్నారు (ఎఫెసీ 4:14). "అప్పుడు ఇంక మనము పసిబిడ్డలము కాము. తమ టక్కరిజిత్తులతో ఇతరులను తప్పు తవను నడుపు మోసగండ్ర బోధన గాలితాకిడికిని, అలల పోటునకును కొట్టుకొనిపోయ" అందులకే విశ్వాస బోధన ప్రముఖ్యమైనది. విశ్వాసాన్ని నిజముగ మనం కాపాడుకోగలగితే పవిత్రంగ జీవించగలము. అది మనల్ని నడిపించే మార్గదర్శకంగ నిలస్తుంది.

## 5. ప్రపంచంలో సాక్ష్య జీవితం జీవించే బోధకులను చేస్తుంది

విశ్వాస బోధన ఎప్పుడు ఫలిస్తుదంటే, విశ్వాసులు అందరు కూడా సాక్షి జీవితం జీవిస్తు విశ్వాసాన్ని ప్రబోధించడం ద్వారా ఫలిస్తుంది. విశ్వాసాన్ని శ్రీసభ గోడలనుండి అవతలకి తీసుకొనిపోవాలి. పునీత అగస్టిన్ గారు ఇలా అంటున్నారు. "మీరు బయటకి వెళ్లినప్పుడు సువార్తను అందించు గొంతుకలుగ నిలవాలి, మీ నాలుకలు ఏ విశ్వాసాన్ని బలంగా బోధిస్తుందో అది మీ జీవితాలలో అచారించాలి. పరిశుద్ధ ఫ్రాన్సిస్ పాపుగారు అందరిని "ప్రేషితకార్య శిష్యులు" అని సంబోధిస్తున్నారు. ఎవరైతే క్రీస్తు ప్రేషితకార్యన్ని, ఆయన వెలుగును ప్రపంచంలోని ములలకు తీసుకొనిపోవు నిజమైన బోధకులు అని అంటున్నారు. విశ్వాస బోధన ప్రతి ఒక్కరిని తనలో మిళితం చేసుకుంటుంది. "చిన్న పిల్లలను, తల్లిదండ్రులను, గురువులను, మఠవాసులను మరియు గృహస్థ క్రైస్తవులను, వారందరు కూడా భూమికి ఉప్పువలె, ప్రపంచానికి వెలుగువలె (మత్తయి 5:13-14) ఉండాలని సూచిస్తుంది. ప్రతి ఒక్కరు తమ పనిచేయు స్థలంలో, కుటుంబంలో, జీవితాలలో, సామజంలో సాక్ష్యులుగ నిలవాలని కోరుకుంటుంది.

విశ్వాస బోధనలో ప్రేషితకార్యం చాలా గొప్పగ పనిచేస్తుంది. క్రీస్తుని ప్రేషితకార్యం మానవాళిని విశ్వాసబోధనలో ఐక్యం చేస్తుంది. విశ్వాస బోధన శ్రీసభలోనే కాదు, బయట కూడా అందించాలి. ప్రపంచం మొత్తం సత్యానికి, న్యాయానికి, నిరిక్షణకు ఎదురుచుస్తుంది. ఇటువాంటి సమయంలో విశ్వాస బోధన అత్యవసరం, అకలిగొన్నవారికి విశ్వాసం, బోధన ద్వారా సంతృప్తులను చేయాలి.

**ముగింపు**

విశ్వాస బోధన అనేది పవిత్రమైన, అనందకరమైన బాధ్యత, ఈ విశ్వాస బోధన అపోస్తులులు అందించిన సూత్రాలను రక్షిస్తూ, క్రీస్తునిలో ఐక్యమవ్వటకు తోడ్పడుతుంది, అదే విధముగా మన శిష్యరికాన్ని పెంపొందిస్తుంది. తన తప్పులను సరిచేస్తుంది మన అందకర, ఆవిశ్వాస ప్రయాణలను చదును చేస్తుంది, అటు తరువాత మనల్ని గొప్ప సాక్ష్యులుగ నిలుపుతుంది. శ్రీసభ విశ్వస బోధన ద్వారా ప్రేషితకార్యన్ని మరియు పవిత్ర జీవితం జీవించు బాధ్యతను ఇస్తుంది. అలాగే లూకా సువార్త 22:32 చెప్పిన విధముగా “నీ సోదరులను స్థిరపరపుము” అనే పిలుపును ఇస్తుంది.

❋ ❋ ❋ ❋

# ౨. విశ్వాస బోధన ఎవరికి చేయవచ్చు?

– బ్రదర్ సేనాపతి ఆనంద్



ఇది దేవుని సత్యాలను, యేసు క్రీస్తు వికాసాలను, ప్రార్థనద్వారా మనం దేవునితో మాట్లాడే విధానం. మన అభిలాషలు, కృతజ్ఞతలు, మన పాపాలకై పశ్చాత్తాపం లేదా మన అవసరాలను దేవునికి చెప్పే విధానన్నీ శ్రీసభ యొక్క ధర్మాలను మరియు క్రైస్తవ జీవన విధానాల్ని సరళమైన రూపంలో బోధిస్తుంది." అదే విధంగా ఇది విద్యార్థులకు, బోధకులకు, విశ్వాసులకు మద్దతుగా మరియు మార్గదర్శంగా ఉపయోగపడుతుంది.

1985లో పీఠాధిపతులు అసాధారణ సమావేశంలో చేసిన కృషితో కథోలిక శ్రీసభ యొక్క సత్యోపదేశం ఉద్భవించింది. 1986లో పరిశుద్ధ తండ్రిగారు పునీత రెండవ జాన్ పాల్ పాపుగారు, కతోలిక శ్రీసభ సిద్ధాంతాల సంకలనాన్ని అభివృద్ధి చేయడానికి కార్డినల్స్ మరియు పీఠాధిపతుల కమిటిను నియమించారు. 1989లో ఈ కమిటి చేసిన అంశాలను ప్రపంచంలోని అన్ని పీఠాధిపతులకు సంప్రదింపుల కోసం ఒక పుస్తకంగా పంపింది. 1990లో ఈ కమిటి చేసిన అంశాలను ప్రపంచ పీఠాధిపతులు సూచించిన 24,000 సవరణలను పరిశీలించి మూల్యాంకనం చేసింది. ముందు పంపిణీ చేయబడిన దానికంటే చాలా భిన్నంగా ఉంది. 1991లో ఈ కమిటి,పరిశుద్ధ తండ్రిగారి అధికారిక ఆమోదం కోసం ఆ అంశాలను సిద్ధం చేసింది. జూన్ 25, 1992న పునీత రెండవ జాన్ పాల్ పాపుగారు అధికారికంగా కతోలిక శ్రీసభ యొక్క సత్యోపదేశం యొక్క ఖచ్చితమైన రూపాంతరాన్ని ఒక పుస్తకంగా ఆమోదించారు. డిసెంబర్ 8, 1992న పునీత రెండవ జాన్ పాల్ పాపుగారు అపోస్టోలిక్ రాజ్యాంగంతో సత్యోపదేశ పుస్తకమును ప్రకటించారు.

## సత్యోపదేశం ఎవరి కోసం ఉద్దేశించబడింది?

ఈ సత్యోపదేశం, మొదటగా, విశ్వాస బోధకులుగా పీఠాధిపతులకు మరియు కతోలిక శ్రీసభ గురువులుకు ఉద్దేశించబడింది. సత్యోపదేశంలో వారికి మొదటి బాధ్యత ఉంది. పీఠాధిపతుల ద్వారా, సత్యోపదేశం సంపాదకులు, గురువులు, ఉపదేశులుగా బాధ్యత వహించే వారందరికీ ఉద్దేశించబడింది. ఇది విశ్వాసులకు ఉపయోగకరమైన అంశముగా ఉంటుంది. సత్యోపదేశం అంటే సత్యాన్ని ఉపదేశించడం, బోధించడం. దీని కోసం ఎంతోమంది పీఠాధిపతులు గురువులు, పండితులు, మఠాకన్యలు, ఉపదేశకులు, ఎందరో మహానుభావులు, కృషి చేశారు. దేవుడు మనలను ఎందుకు సృష్టించాడో తెలుసుకొని, మంచి జీవితాన్ని జీవించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ బోధన విన్నవాడు, తెలుసుకొని జీవించినవాడు, తన జీవితం రాతి పునాదిపై కట్టిన ఇల్లు వంటిది. ఈ బాధను విననివాడు, ఇసుక పునాదిపై కట్టిన ఇల్లు లాంటివారు (మత్తయి 7:24-28).

రెండు, మూడు తరాలు మనకు ముందు చూసినట్లయితే పీఠాధిపతులు, గురువులు, కన్య స్త్రీలు కొంతమందిని విశ్వాసం ఉన్న వారిని ఎన్నుకొని వారికి ఈ సత్యఉపదేశాన్ని బోధించారు. నేర్పించారు. వారి గ్రామంలో ఉన్న ప్రజలకు ఈ సత్యఉపదేశాన్ని నేర్పించవలసిందిగా కోరారు. వారు ఈ సత్యఉపదేశాన్ని అనేక కార్యక్రమాల ద్వారా అందించారు. పుస్తకాల ద్వారా, కథల ద్వారా, నాటికల ద్వారా, గీతాల ద్వారా, ఈ సత్యఉద్దేశం బోధిస్తూ అందరిని సత్య మార్గంలో నడిపించారు. మరి ఈ రోజుల్లో మనం చూసినట్లయితే సత్యోపదేశం బోధించేవాళ్లు కనుమరుగైపోతున్నారు, కానరాకున్నారు. ఎక్కడో నూటికి ఒక్కరు ఇద్దరు మాత్రమే ఉన్నారు.

ఈ సత్యోపదేశం యువకులు లేదా పిల్లలు ప్రత్యక్షంగా బోధించడానికి ఉద్దేశించబడనప్పటికీ, "ఈ సత్యోపదేశం అనేది మోక్షం యొక్క తరగని సంపదలను బాగా అర్థం చేసుకోవాలనుకునే విశ్వాసులందరికీ ఉపయోగపడుతుంది." అని పునీత రెండవ జాన్ పాల్ పాపుగారు పలికారు.

ఈ సత్యోపదేశంలో బోధించిన బోధన విశ్వాసంతో నిండి దేవుని గురించి తెలుసుకొని ఆ సత్యం కోసం తన ప్రాణాలను ధారబోసిన వారు ఎంతో మంది

మహానుభావులు ఉన్నారు. ఈ సత్యోపదేశం ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరూ దేవుని బిడ్డలుగా జీవించడానికి దారి చూపుతుంది. మానవులందరూ రక్షింపబడాలి, అనేదె దేవుని ప్రణాళిక..! మరి ఇందులో మనం జ్ఞాన స్నానం తీసుకున్న ఒక క్రైస్తవుడుగా, క్రైస్తవురాలిగా ఏం చేస్తున్నాము? ఆ సత్యోపదేశం ద్వారా స్వీకరించిన సత్యం అనే వెలుగును మంచం కిందను, గంప క్రిందను దాస్తున్నామా? (మత్తయి 5:15).

లేక దేవునికి, క్రీస్తుకి, పరిశుద్ధాత్మకి సాక్షిగా జీవిస్తున్నామా? అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఈ ప్రస్తుత కాలంలో అందరూ తప్పు త్రోవ పట్టించే బోధనలు చేస్తున్నారు. నిజమైన సత్యాన్ని అర్థం చేసుకోకా ఆ అసత్య మార్గంలోనే నడిపిస్తున్నారు, నాడుస్తున్నారు. కానీ సత్యాన్ని తెలుసుకున్న వారు ఏం చేస్తున్నారు? మనందరం దేవుని ముందర ఒకరోజు నిలబడి సమాధానం చెప్పవలసి వస్తుంది. అప్పుడు ఏం సమాధానం చెప్పాలో ఇప్పుడే జీవించి ఉండగా నిర్ణయించుకోలి.

కానీ ఆయన ఎన్నుకున్న మహాబలము, దళము, సమూహాము అయినా 12 మంది శిష్యులతో మీరు లోకమంతా వెళ్లి సత్యాన్ని బోధించి వారిని సత్య బిడ్డలుగా మలచమని చెప్పారు (మత్తయి 28:19-20). దేవుడు ఆదిలో ప్రారంభించిన దానిని క్రీస్తు ఈ లోకంలో దాన్ని పరిపూర్తి చేసి కతోలిక శ్రీసభ ద్వారా దానిని కొనసాగిస్తున్నారు. ఈ సత్యం కోసం శ్రీసభ ఒక ముఖ్యమైన, ప్రముఖమైన పాత్రను పోషిస్తుంది. తల్లి, తన బిడ్డలకు పుట్టిన దగ్గరనుంచి, తన బిడ్డ అన్ని పనులు తానే చేసుకునేలాగా నేర్పిస్తుంది. అలానే తల్లి శ్రీసభ కూడా మనకు మనముగా దేవుని తెలుసుకొని, సేవించి, ప్రేమించి అటువెనక మోక్షం పొందేలాగా, దేవుని ప్రార్థన చేసుకొనేలాగా చేస్తుంది. కానీ ఆధునిక యుగములో తల్లులే పుట్టిన బిడ్డలను చంపుకుంటున్నారు. పిల్లలు తల్లిదండ్రులను చంపుకుంటున్నారు. భార్య భర్తను, భర్త భార్యను చంపుకుంటున్నారు. వేశ్య సంబంధమైన జీవితం జీవిస్తున్నారు. అందరూ కూడా అసత్యమైన ఈ లోకాన్ని చూస్తున్నారు కానీ, సత్యమైన పరలోకాన్ని చూడటం లేదు.

"మొక్కై వంగనిది మ్రానై వంగునా" అనే మాట అర్థం చేసుకుంటే, మొక్కగా ఉన్నప్పుడే మనం దాన్ని జాగ్రత్తగా చూసుకొని పెంచాలి. అలా పెంచినప్పుడు మ్రానుగా ఎదిగిన తర్వాత చక్కగా ఉంటుంది. అది మొక్కగా ఉన్నప్పుడు పట్టించుకో లేకపోతే అది అలానే ఉండిపోయి, ఎలా పెరుగుతుందో దానికే తెలియకుండా పోతుంది. అదే విధంగా పిల్లలను కూడా వారిని చిన్నప్పుడే మంచి సక్రమమైన మార్గంలో పెంచగలిగితే రేపు పెద్దయ్యాక పదిమందికి ఆదర్శంగా నిలుస్తారు. కాబట్టి ఈ సత్యోపదేశాన్ని వారికి అందించగలిగితే, వారు తెలుసుకొని పెద్దయిన తర్వాత మంచి విలువలు నేర్చుకుంటూ, తల్లిదండ్రులతో, కుటుంబ సభ్యులతో, ఇరుగు పొరుగువారితోను అటు సంఘముతోను మరియు దేవునికి దగ్గరగా జీవిస్తూ ఒక ఉన్నతమైన క్రైస్తవుడుగా ఎదిగే అవకాశం ఉంటుంది. సమాజంలో మంచి పేరు ఉంటుంది. ఈ సత్యోపదేశం ద్వారా దేవుని గురించి జ్ఞానం వారికి అందజేయగలుగుతాం.

"నేటి బాలలే రేపటి పౌరులు" అన్న మాట మనం అర్థం చేసుకోగలిగితే ఈ సమయంలో వారికి దేవుని జ్ఞానాన్ని దైవభక్తిని అందించగలిగితే, వారే రేపటి రోజున ఇతరులకు చెప్పే వారిగా మారుతారు. కాబట్టి ఈ సత్యోపదేశాన్ని పిల్లలకి అందించడంలో శ్రీసభ ఎప్పుడు ముందంజలోనే ఉంటుంది. కానీ ఒక తల్లిదండ్రులుగా మరియు ఒక బాధ్యతగల క్రైస్తవుడిగా మన వంతు సహకారం అందించాలి. పిల్లలకు మన ఇంటి వద్ద కూడా దేవుని గురించి జ్ఞానాన్ని బోధిస్తూ సంఘ పెద్దలుగా ఉన్న ఉపదేశకులకి వారిని అప్పగించి దేవుని జ్ఞానమును గురించి మరింతగా తెలియజేయమని చెప్పాలి. కానీ ప్రస్తుతం ఉన్న రోజులు గమనించినట్లయితే పిల్లలకి చదువు పైన ధ్యాస ఉంచుతున్నారు. కానీ దేవుని జ్ఞానం పైన మాత్రము ధ్యాస ఉంచటం లేదు. ఆ దైవ భయం, ఆ దైవభక్తి లేకే పిల్లలు ఫోన్లలోనూ, ఆటపాటల్లోనూ లినమైపోయి అటు తల్లిదండ్రులను, ఇరుగుపొరుగు వారిని, దేవుని మరిచిపోయి వారికి నచ్చినట్లుగా జీవిస్తున్నారు. వారు పెద్దయ్యాక అదే విధంగా జీవిస్తారు. ఆ సమయంలో మార్చడం మన తరం కాదు అందుకే అన్నారు మొక్కై వంగనిది మ్రానై వంగునా అని. కాబట్టి పిల్లల పైన శ్రద్ధ కలిగి వారికి సత్యోపదేశం బోధించడంలో లేక

వారికి అందించడంలో మనం అశ్రద్ధగా ఉండకూడదు. ఈ సత్యోపదేశం ద్వారా పిల్లల జీవితం మారుతుందే గాని బంగపాటు చేయదు.

ఒక క్రైస్తవ జీవితానికి పునాదులు ప్రేమ, విశ్వాసం, నమ్మకం అయితే వాటిని బలపరిచేది ఈ సత్యోపదేశమే ఈ సత్యోపదేశం లేకుండా దేవుని తెలుసుకోలేము, తెలుసుకున్న, పూర్తిగా అర్థం చేసుకోలేం. ఎందుకంటే దేవునితో ఎలా ఉండాలి. దేవుడంటే ఎవరు? అని తెలిపేదే ఈ సత్యోపదేశం. దీని ద్వారా జపాలు నేర్చుకుంటాం, దేవునితో ఎలా ఉండాలో నేర్చుకుంటాం, ఎలా మాట్లాడాలో నేర్చుకుంటాం, దేవుని యొక్క కృపావరాలు ఏమిటో? అని తెలుసుకుంటాం, అదే విధముగా దేవుని గురించి ప్రముఖమైన, ముఖ్యమైన ఎన్నో విషయాలను మనము ఈ సత్యోపదేశంలో నేర్చుకుంటాం. చిన్నపిల్లలు ఏ విధంగా అయితే మొదట తన తల్లి దగ్గర, కుటుంబం దగ్గర కుంత జ్ఞానం సంపాదించుకొని పాఠశాలకు వెళ్లి మరింత జ్ఞానాన్ని సంపాదించుకొని ఒక ఉన్నతమైన వ్యక్తిగా లోకంలో జీవిస్తాడు. అలానే ఈ సత్యోపదేశం ద్వారా మనందరం కూడా కుంత జ్ఞానాన్ని సంపాదించుకొని దేవునితో సంబంధం కలిగి మరింత దగ్గరగా ఒక ఉన్నతమైన క్రైస్తవుడగా జీవించగలుగుతాము మరియు కతోలిక శ్రీసభలో లేదా సంఘంలో అన్నీ కార్యక్రమలో పాలుపంచుకుంటాము. దేవుని తెలుసుకుంటాము, ప్రేమిస్తాము, చివరికి మోక్షం చేరుకుంటాము. ఒక కతోలిక క్రైస్తవుడగా జీవిస్తూ అందరికీ ఆదర్శంగా జీవిస్తవు.

ఈ సత్యోపదేశాన్ని నేర్చుకుందాం..... నేర్పించుదం....... క్రైస్తవుడగా జీవిద్దాం........

❋ ❋ ❋ ❋

# 3. అపోస్తలిక లేఖ మన కాలంలో విశ్వాస బోధన

## *(Catechesi Tradendae)*

**- బ్రదర్ గొన్నాబత్తుల హేమంత్**

**ఉపోద్ఘాతము**



ద్వితీయ వాటికన్ మహాసభ అనంతరం దాదాపు 45 సంవత్సరాలు గడిచిన తర్వాత కతోలిక విశ్వాసాన్ని, విశ్వాస బోధనను అర్ధవంతంగా కతొలికులకు అందించుటకు **"మన కాలంలో విశ్వాస బోధన"** అను అపోస్తలిక లేఖ ద్వారా శ్రీసభ మరియొకమారు ప్రయత్నాన్ని ఆరంభించింది. ఈ అపోస్తలిక లేఖను 1979లో రెండవ జాన్ పాల్ పాపుగారు విడుదల చేశారు. వాస్తవానికి ఇది 1977లో విశ్వాస బోధనపై జరిగిన పీఠాధిపతుల సమావేశ ఫలితం. ఈ లేఖను ప్రపంచం అంతటా ఉన్న పీఠ కాపరులకు, గురువులకు, ఉపదేశకులకు, సామాన్య క్రైస్తవులకు ఉద్దేశించబడింది. ఈ విశ్వాస బోధన సువార్తీకరణకు కేంద్రంగా నిలిచింది. పాపుగారు విశ్వాస బోధనను సువార్తీకరణ విస్తృత పరిధిలో ఉంచారు. ప్రజలను విశ్వాసాన్ని చేకొనమని పిలుపునిస్తూ, విశ్వాసాన్ని లోతుగా అర్థం చేసుకొనుటకు మరియు విశ్వాసులకు యేసు క్రీస్తుతో సన్నిహిత సంబంధం ఏర్పరుచుటకు తోడ్పడుతుంది.

విశ్వాస బోధన అనేది కేవలం విశ్వాసి బాల్య జీవితంలో దివ్య సంస్కారాలను లోకొనుటకు మాత్రమే కాక మానవ జీవితంలోని అన్ని దశల్లో తోడ్పడే జీవితాంత ప్రక్రియ అని ఈ లేఖ విశ్వాసులకు గుర్తుచేస్తుంది. పరిశుద్ధ గ్రంథ సందేశాన్ని అర్థం చేసుకోవడం, దైవార్చనలో పాల్గొనటం మరియు నైతిక జీవితం ద్వారా నేర్చుకున్న బోధనలను అమలు చేయడం ద్వారా విశ్వాస

బోధన, విశ్వాసాన్ని కేవలం జ్ఞానం పొందడం కొరకు మాత్రమే కాక, జీవన అనుభవంగా మారుస్తుంది. విశ్వాస బోధన యొక్క లక్ష్యము క్రీస్తు కేంద్రంగా క్రైస్తవ సందేశంఅందించటము, క్రీస్తుతో ఐక్యత పెంపొందించడం మరియు క్రీస్తుకు నిజమైన సాక్షులుగా ప్రతి విశ్వాసిని చేయటము. ఈ లేఖలో పాపుగారు సువార్తను సమర్ధవంతంగా ప్రపంచమంతటా ప్రకటించాలన్న క్రీస్తు ఆజ్ఞ ప్రకారము చేరవేయాలంటే విశ్వాస బోధన అవసరమని పేర్కొన్నారు. ఈ విశ్వాస బోధనకు కేంద్రము మానవుడై అవతరించిన యేసుక్రీస్తే. కావున, విశ్వాస బోధనలో, ఆయన దైవత్వము మానవత్వము ఆయన చేసిన పరిచర్య, మరణ పునరుత్థానాలను ప్రతిబింబించాలి.

## శ్రీసభ ప్రేషిత కార్యములో విశ్వాస బోధన

పునీత ఆరవ పౌలు జగద్గురువులు విడుదల చేసిన ఇవాంజేలియుమ్ నుంషియామ్దే *(Evangelii nuntiandi)* గుర్తు చేసుకుంటూ పునీత రెండవ జాన్ పాల్ పాపు గారు ఈ పరిశుద్ధ కార్యము శ్రీసభ యొక్క లోతైన గుర్తింపు. దీని ద్వారా ప్రపంచ నలుమూలల సర్వమానవాళికి క్రీస్తు సువార్తను చేరవేయుటకు అన్ని మార్గములను ఉపయోగిస్తుంది అని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో విశ్వాస బోధన కీలక పాత్రను పోషిస్తుంది శ్రీసభ ప్రేషిత కార్యము మానవాళిని విశ్వాసానికి పిలిస్తే, విశ్వాస బోధన ఆ విశ్వాసాన్ని మరింత లోతుగా సుస్థిరంగా పెంపొందిస్తుంది. దీని ద్వారా దైవ ప్రజలకు రక్షకుడైన క్రీస్తుని పరిచయం చేయడమే కాక క్రీస్తుతో ఐక్యమై జీవించేలా తోడ్పడుతుంది. విశ్వాస బోధన అనేది ఒక సాధారణ చట్టం లేదా కొన్ని ఆధ్యాత్మిక విషయాలన్నీ ఒకచోట చేర్చే ప్రక్రియ కాదు విశ్వాస బోధన సమగ్రమైనది ఇది ప్రతి క్రైస్తవుని జీవితంలో విశ్వాసాన్ని సంపూర్ణతతో ఆకృతికరిస్తుంది. విశ్వాస బోధన అనేది సువార్త సందేశాన్ని తెలుసుకొనుటకు మరియు దైవార్చనలో అర్థవంతంగా పాల్గొనుటకు మరియు జీవితంలో నైతిక నిర్ణయాలు తీసుకొనుటకు ఇంకను శ్రీసభ కార్యానికి సహాయపడేందుకు ఒక మార్గము. విశ్వాస బోధన లేని సువార్తీకరణ ఫలించదు. విశ్వాస బోధన కేవలం దివ్య సంస్కారాలు లోకొనుటకు సిద్ధమవుతున్న పిల్లలకు మాత్రమే పరిమితం కాదు ఇది జీవితాంతపు ప్రక్రియ

చిన్న వయస్సు నుండి యువత, గృహస్థ జీవితము మరియు వృద్ధాప్యం వరకు విశ్వాసులను విశ్వాసంలో బలపరిచే ప్రక్రియ. సువార్త బీజములు లోతుగా విశ్వాసుల జీవితంలో మరియు సువార్త విలువలను వారి జీవితాల్లో అవలంబించుకుంటూ వారి జీవితాల్లో క్రీస్తును కేంద్రీకృతం చేస్తూ వారి జీవితాలను మార్చేలా విశ్వాస బోధన అనేది జరగాలని పాపు గారి ఉద్దేశించి ఈ లేఖన విడుదల చేశారు. ఇటువంటి అధికారక లేఖలో పొందుపరిచన విషయాలను, మనం తప్పక తెలుసుకోవాలి. అందుకుగాను పాఠకులు సులువుగా పాపుగారి ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకొనుటకు, ముఖ్యమైన అంశాలను అధ్యాయాల ప్రకారం, ఈ లేఖను విభజించి, అంశాలన్నింటిని సంగ్రహించి, ఈ వ్యాసంలో వ్రాయడం జరిగింది.

## అధ్యాయం I – యేసు క్రీస్తు మన ఏకైక గురువు

విశ్వాస బోధన అనేది క్రైస్తవ జీవితంలో ఎంతో ప్రాధాన్యత గలది. విశ్వాస బోధన యొక్క కేంద్రబిందువు స్వయంగా యేసు క్రీస్తు. ఆయనను వదిలి విశ్వాస బోధన గురించి మాట్లాడటం అసాధ్యం. గురువులు, మఠవాసులు, గృహస్థ క్రైస్తవులు ఎవరైనా విశ్వాస బోధన చేయవచ్చు, కానీ వారు చెప్పేది తమ వ్యక్తిగత ఆలోచనలు లేదా అభిప్రాయాలు కాకుండా, క్రీస్తు స్వయంగా బోధించిన సత్యం కావాలి. కాబట్టి ఉపదేశి యొక్క మొదటి బాధ్యత యేసును సాక్ష్యంగా నిలిపి, ప్రజలకు ఆయనను పరిచయం చేయడం.

యేసు బోధించిన విధానం ప్రత్యేకమైనది. ఆయన మాటల ద్వారా, ఉపమానాల ద్వారా, మరియు కరుణ క్రియల ద్వారా ప్రజలను దైవ రహస్యాలలోకి నడిపించాడు. ఉదాహరణకు, ఆయన "దేవుని రాజ్యం" గురించి చెప్పిన ప్రతిసారీ, కేవలం ఒక సిద్ధాంతాన్ని కాకుండా, దేవుని జీవనశైలిని చూపించాడు. అలాగే ఆయన చేసిన అద్భుతాలు, రోగులను స్వస్థపరచడం, ఆకలిగొన్నవారికి ఆహారం ఇవ్వడం, పాపులను క్షమించడం 'ఇవన్నీ ఆయన బోధనలో భాగమే. అందువల్ల యేసు చెప్పిన మాటలు, ఆయన చేసిన కార్యాలు, ఆయన స్వయంగా జీవించిన ఉన్నతమైన జీవితం 'ఇవి విడదీయరాని బంధంగా విశ్వాస బోధనలో ఉండాలి అని ఈ అధ్యాయం స్పష్టంగా చెబుతుంది: విశ్వాస

బోధన కేవలం ఒక తత్త్వ బోధన కాదు, అది వ్యక్తిగత పరిచయం. యేసు క్రీస్తును ఒక తత్వవేత్త గానీ, ఒక మతపరమైన గురువు గానీ కాకుండా, ఆయన స్వయంగా దేవుని కుమారుడు అని ఆయనను తెలుసుకోవడం అంటే, ఆయనను అనుసరించడం. కాబట్టి విశ్వాస బోధన యొక్క లక్ష్యం విశ్వాసులను యేసుతో స్నేహం మరియు జీవనమంతటి సమీప సంబంధంలోకి తీసుకెళ్ళడం.

విశ్వాస బోధనలో క్రీస్తే సర్వమను దృక్పథం (Christo centric approach) అత్యంత కీలకం. యేసు క్రీస్తును కేంద్రంగా ఉంచకుండా విశ్వాస బోధన చేస్తే, అది సజీవమైన విశ్వాసాన్ని ఇవ్వలేకపోతుంది. ఒక ఉపదేశి తన మాటల్లో, తన బోధనలో, తన జీవనశైలిలో "నేనే సత్యం, జీవం, మార్గం" అని చెప్పిన యేసు వాక్యాన్ని ప్రతిబింబించాలి. ఈ విధంగా విశ్వాసులు యేసుతో వ్యక్తిగతంగా అనుభూతిచెంది, ఆయన సత్యాన్ని కనుగొంటారు.

ఇంకా, యేసు బోధన కేవలం గతానికి చెందినది కాదు. ఆయన పునరుత్థానంతో సజీవుడు పవిత్రాత్మ ద్వారా నేటి శ్రీసభలో ఆయన మాటలు కొనసాగుతూనే ఉన్నాయి. కాబట్టి విశ్వాస బోధన అనేది పాత కథల సమాహారం కాదు, అది ప్రస్తుత అనుభవం. ప్రతి విశ్వాసి యేసు జీవన సత్యాన్ని తన జీవితంలో అనుభవించడానికి ఆహ్వానం.

ఈ అధ్యాయం మరో ముఖ్యమైన విషయాన్ని గుర్తు చేస్తుంది: "యేసే స్వయంగా గురువు". ఉపదేశి ఆయనకు ప్రతినిధి మాత్రమే. కాబట్టి ఎవరైనా విశ్వాస బోధన చేస్తే, అది తన వ్యక్తిగత అధికారం వల్ల కాదు, యేసు నామమున, శ్రీసభ ద్వారా జరుగుతుంది. దీని వలన విశ్వాసులకు అందే బోధనకు విశ్వసనీయత, సత్యత, దైవాధారిత గౌరవం లభిస్తుంది.

అదే విధంగా, యేసును బోధించడమే కాకుండా, ఆయనను చూపించడమూ అవసరం. విశ్వాస బోధన అంటే కేవలం శిక్షణ కాదు, అది సాక్ష్యం. ఒక మంచి ఉపదేశి తన జీవితం ద్వారా యేసును ప్రతిబింబించాలి. యేసు క్రీస్తు యొక్క దయ, వినయం, ప్రేమ, నిజాయితీ అతని ప్రవర్తనలో కనబడాలి. ఈ విధంగా, విశ్వాసులు మాటలతో మాత్రమే కాక, జీవన శైలి ద్వారా కూడా యేసు మార్గమును అలవరచుకుంటారు.

మొత్తానికి, ఈ అధ్యాయం, విశ్వాస బోధన యొక్క కేంద్రం లేదా మూలం, యేసు క్రీస్తు మాత్రమే అని తెలియజేస్తుంది. ఆయనను పరిచయం చేయకుండా, ఆయన జీవితం, బోధనలు, రహస్యాలు తెలియజేయకుండా, విశ్వాస బోధన అసంపూర్ణం. అందువల్ల ప్రతి ఉపదేశి మొదట తన హృదయంలో యేసును అనుభూతిచెంది, తరువాత ఇతరులకు ఆయనను తెలియజేయాలి.

## అధ్యాయం II – శ్రీసభ మరియు విశ్వాస బోధన

విశ్వాస బోధన అనేది వ్యక్తిగత ఆవిష్కరణ కాదు, అది శ్రీసభకు క్రీస్తు అందించిన ఆజ్ఞ. యేసు మోక్షారోహణకు ముందు తన అపొస్తలులకు ఇచ్చిన ఆజ్ఞ – "ప్రతి జాతి ప్రజలను శిష్యులుగా చేయుడి, వారికి జ్ఞానస్నానం ఇవ్వండి, నేను మీకు ఆజ్ఞాపించిన అన్నిటినీ బోధించుడి" – ఇది శ్రీసభ చరిత్రలో ఎప్పటికీ మర్చిపోలేని బాధ్యతగా నిలిచింది. ఈ ఆజ్ఞ, విశ్వాస బోధన ద్వారా ఎల్లప్పుడూ కొనసాగుతుంది.

అపొస్తలుల కాలం నుంచే విశ్వాస బోధన శ్రీసభలో ప్రధాన పాత్ర వహించింది. అపొస్తలులు యేసు బోధించిన సత్యాలను కేవలం గుర్తు పెట్టుకోవడమే కాదు, వాటిని ఇతరులకు జీవనమార్గంగా అందించారు. వారి సువార్తీకరణలో ఎల్లప్పుడూ విశ్వాస బోధన అంతర్లీనంగా ఉండేది. ఆ కాలంలో విశ్వాస బోధన అనేది కొత్తగా విశ్వాసంలో చేరినవారిని సువార్తలో పెంచే ప్రాధమిక మార్గం.

అపొస్తలుల తరువాత, శ్రీసభ పితామహులు (Church Fathers) ఈ బాధ్యతను కొనసాగించారు. వారు తమ రచనల ద్వారా, ప్రసంగాల ద్వారా, మరియు విశ్వాస బోధన ద్వారా నూతనంగా విశ్వాస బోధన పొందుకునే వారికి మరింత బలపరిచారు. ఉదాహరణకు, పునీత సిరిల్ ఆఫ్ జెరూసలేం, పునీత ఆగస్టిన్, పునీత జాన్ క్రిసోస్తమ్ లాంటి పితామహులు కొత్తగా విశ్వాసంలో చేరినవారికి స్పష్టమైన బోధనలు అందించారు. ఈ బోధనలు కేవలం సిద్ధాంతపరమైనవి కాక, జీవనవిధానానికి మార్గదర్శకంగా నిలిచాయి.

తర్వాతి శతాబ్దాల్లో, సార్వత్రిక సభలు (Ecumenical Councils) కూడా విశ్వాస బోధనకు సహకరించాయి. ముఖ్యంగా నైసియా, ట్రెంట్ వంటి సభలు

విశ్వాస సత్యాలను స్పష్టంగా నిర్వచించి, అవి విశ్వాస బోధనలో కీలక మూలాలుగా నిలిచాయి. ఈ విధంగా, విశ్వాస బోధన ఎప్పటికీ శ్రీసభ యొక్క భాగమైంది.

విశ్వాస బోధన అనేది కేవలం శ్రీసభ యొక్క బాధ్యత మాత్రమే కాక, ప్రతి విశ్వాసి యొక్క హక్కు. జ్ఞానస్నానం పొందిన ప్రతి వ్యక్తికి, విశ్వాస రహస్యాలను తెలుసుకునే హక్కు ఉంది. ఈ హక్కును గౌరవించడం అంటే వారికి సరైన, విశ్వసనీయమైన, సమగ్ర విశ్వాస బోధన అందించడం. విశ్వాసంలో ఎదగడానికి, శ్రీసభ జీవనంలో పూర్తిగా పాలుపంచుకోవడానికి ఈ బోధన అత్యవసరం.

ఈ అధ్యాయం మరో ముఖ్యమైన సత్యాన్ని చెబుతుంది: విశ్వాస బోధన ఎప్పటికీ శ్రీసభ అనుభవానికి అనుసంధానమై ఉండాలి. అది వ్యక్తిగత అభిప్రాయాల ప్రకారం ఇవ్వబడకూడదు. శ్రీసభ బోధనను ఆధారంగా తీసుకొని, ప్రతి ఉపదేశి విశ్వాసాన్ని స్పష్టంగా అందించాలి. ఈ విధంగా మాత్రమే విశ్వాస బోధన క్రైస్తవ సమాజాన్ని ఏకత్వంలో ఉంచుతుంది.

అలాగే, విశ్వాస బోధన మరియు పరిచర్య విడదీయరానివి. క్రైస్తవ పరిచర్య కేవలం సువార్తను ప్రకటించడం మాత్రమే కాదు, విశ్వాసంలో కొత్తగా చేరినవారిని పెంపొందించడం కూడా. ఈ కారణంగా విశ్వాస బోధన లేకుండా పరిచర్య అసంపూర్ణం. మిషనరీలు కొత్త దేశాలలో సువార్తను ప్రకటించినప్పుడు, అక్కడి ప్రజలకు విశ్వాస బోధన అందించడం ద్వారా విశ్వాసం లోతుగా వేరుపాతుకుపోయింది.

మొత్తానికి, ఈ అధ్యాయం మనకు విశ్వాస బోధన అనేది యేసు ఆజ్ఞకు విధేయతగా శ్రీసభ చరిత్రలో కొనసాగుతున్న ఒక సజీవ సాంప్రదాయం అని తెలియజేస్తుంది. అది అపొస్తలుల నుండి శ్రీసభ పితామహులు వరకు, సభల నుండి నేటి బోధన వరకు, ఎప్పటికీ విశ్వాసులను క్రీస్తులో పెంచే శక్తిగా పనిచేస్తుంది. కాబట్టి శ్రీసభ విశ్వాస బోధనను తన ప్రధాన కర్తవ్యంగా చూసుకోవాలి, విశ్వాసులు దాన్ని తమ హక్కుగా స్వీకరించాలి అని బోధిస్తుంది.

**మూడవ అధ్యాయం: విశ్వాస బోధన మరియు వ్యక్తిగత సంబంధం**

నిజమైన క్రైస్తవ బోధన మనలను క్రీస్తుతో వ్యక్తిగత సంబంధంలోకి నడిపిస్తుంది. యేసు కేవలం ఒక నీతిశాస్త్ర బోధకుడు కాదు, కానీ దేవుని కుమారుడు, మన రక్షకుడు, మన విశ్వాసానికి కేంద్రబిందువు. కాబట్టి ప్రతి విశ్వాస బోధన కార్యక్రమం క్రీస్తు వైపు దృష్టి సారించాలి.

రెండవ జాన్ పాల్ పాపుగారు ఇలా చెబుతున్నారు: "యేసు క్రీస్తు క్రైస్తవ ధర్మానికి మూలము మరియు శిఖరము. ఆయనలోనే మానవ జీవిత నిజమైన అర్థం బయటపడుతుంది". కాబట్టి విశ్వాస బోధన కేవలం నైతిక నియమాల గురించి చెప్పడమే కాకుండా, క్రీస్తు యొక్క మర్మాన్ని పూర్తిగా వెల్లడించాలి. క్రీస్తు జీవితం, మరణం, పునరుత్థానం, ఆయన బోధన అలా ఇవి అన్నీ కూడా విశ్వాసుల జీవితానికి ప్రాణం లాంటివి.

**ఈ అధ్యాయం మూడు ముఖ్యమైన దృక్కోణాలను వివరిస్తుంది**

ప్రతి విశ్వాస బోధన పాఠం, ప్రార్థన, బోధన చివరికి యేసు వైపు తీసుకెళ్లాలి. విశ్వాసి క్రీస్తును ఒక ఆదర్శమూర్తిగా మాత్రమే కాకుండా, వ్యక్తిగత రక్షకుడిగా స్వీకరించాలి.

**సమగ్ర ప్రకటన**

క్రీస్తు గురించి మాట్లాడేటప్పుడు ఆయన బోధనలో ఏదీ విడిచిపెట్టరాదు. కొందరు కేవలం ఆయన మానవత్వాన్ని లేదా ఆయన సామాజిక న్యాయం బోధలను మాత్రమే ప్రముఖంగా పెట్టవచ్చు. కానీ నిజమైన విశ్వాస బోధన, ఆయన మానవత్వాన్ని ఆయన దైవత్వాన్ని, రక్షణ కార్యమైన మరణాన్ని, పునరుత్థానాన్ని కూడా సమానంగా ప్రస్తావించాలి.

**వ్యక్తిగత సాక్ష్యం**

విశ్వాస బోధన కేవలం సిద్ధాంత బోధ కాదు, అది జీవన బోధ. క్రీస్తును తెలిసిన వ్యక్తి తన జీవితంలో ఆయనను సాక్ష్యంగా చూపాలి. విశ్వాసులు తమ రోజువారీ జీవితంలో క్రీస్తు బోధనను అమలు చేయడం ద్వారా ఆయనను సజీవంగా పరిచయం చేస్తారు.

ఈ అధ్యాయం ఒక క్రైస్తవుడు నిజమైన విశ్వాస బోధన పొందితే, ఆయన కేవలం సిద్ధాంతాలను కంఠస్థం చేయడమే కాదు, యేసుతో వ్యక్తిగతంగా సంబంధం పెంచుకుంటాడు. ఈ సంబంధం వల్ల విశ్వాసి తన జీవితంలో మార్పును పొందుతాడు. క్రీస్తుతో ఏకమై జీవించే విశ్వాసి సువార్తను సాక్ష్యంగా ప్రకటించగలడు.

**క్రైస్తవ ధర్మం,** యేసు క్రీస్తుని అనుసరించడం గూర్చి నేర్పిస్తుంది. క్రైస్తవం ఒక సిద్ధాంతాల సమూహం కాదు, ఒక నైతిక నియమాల పుస్తకం కాదు, అది యేసు క్రీస్తుతో ఉండే వ్యక్తిగత, సజీవ సంబంధం అని పాపు గారు గుర్తుచేస్తున్నారు. కావున, విశ్వాసులు ఆయనతో వ్యక్తిగత సంబంధాన్ని పెంపొందించుకోవాలి.

క్రీస్తు సువార్తను వారి జీవితంలో, ప్రతిబింబించడం విశ్వాస బోధన యొక్క పరమ ఫలితం అని గ్రహించాలి.

విశ్వాస బోధన యొక్క గమ్యం ఏ సిద్ధాంతం కాదు, ఏ తాత్త్వికతా కాదు, కానీ యేసు క్రీస్తే. ఆయనను తెలిసుకోవడం, ప్రేమించడం, అనుసరించడం ద్వారానే విశ్వాస జీవితం అర్థవంతం అవుతుంది అని మూడవ అధ్యాయం మనకు స్పష్టంగా తెలియజేస్తుంది.

**నాలుగవ అధ్యాయం: విశ్వాస బోధన యొక్క ముఖ్య విషయాలు - విశ్వాసపు సంపూర్ణత** ఈ అధ్యాయం విశ్వాస బోధనలో విషయ పరిమళాన్ని వివరిస్తుంది. క్రైస్తవ విశ్వాసం చాలా విస్తృతమైనది, అది కేవలం కొన్ని నియమాలు లేదా ఆచారాలు మాత్రమే కాదు, దేవుని పరమరహస్యాలను వ్యక్తపరిచే ఒక సమగ్ర సంపద. కాబట్టి విశ్వాస బోధన ఈ విశ్వాసాన్ని సంపూర్ణంగా, సమతుల్యంగా, వికృతం కాకుండా బోధించాలి.

**ఈ అధ్యాయలో మనం గమనించే విషయాలు**

**1. విశ్వాసం యొక్క సంపూర్ణత**

క్రైస్తవ విశ్వాసం ఒక సంపూర్ణ నిర్మాణం లాంటిది. దానిలో ఏ భాగాన్నీ విస్మరించకూడదు, ఎందుకంటే ప్రతి అంశం ఒకదానితో ఒకటి సంబంధం కలిగి ఉంటుంది. ఉదాహరణకు, క్రీస్తు మనుష్యావతారం గురించి మాట్లాడితే,

దానిని ఆయన సిలువపై మరణం, పునరుత్థానం, పరిశుద్ధాత్మ పంపకం వంటి అంశాల నుంచి వేరుచేయలేము. విశ్వాసం సమగ్ర రూపంలోనే అర్థమవుతుంది.

## 2. బోధనలో సమతుల్యత

చాలా సార్లు కొందరు విశ్వాసంలోని ఒక అంశానికి మాత్రమే ఎక్కువగా ప్రాముఖ్యం ఇస్తూ, మిగిలిన వాటిని విస్మరించడాన్ని చూస్తాము. ఉదాహరణకు, కేవలం నైతిక బోధనే ఎక్కువగా చెప్పడం లేదా కేవలం ఆచారాలపైనే దృష్టి పెట్టడం వంటివి. కానీ నిజమైన విశ్వాస బోధన సమతుల్యతతో, అన్ని అంశాలను తగిన ప్రాముఖ్యతతో బోధించాలి.

## 3. పవిత్ర గ్రంథం, సంప్రదాయం, శ్రీసభ బోధన

విశ్వాస బోధన విషయానికి ప్రధాన ఆధారం పవిత్ర గ్రంథం. అయితే అది మాత్రమే కాదు సంప్రదాయం (Tradition) మరియు శ్రీసభ అధికారిక బోధన (Magisterium) కూడా సమానంగా ప్రాముఖ్యం కలిగినవి. ఈ మూడు కలిసే విశ్వాసానికి స్థిరమైన పునాది. కాబట్టి విశ్వాస బోధనా బోధకులు ఈ మూలాలను సమన్వయం చేసి విశ్వాసాన్ని వివరించాలి.

## 4. జీవన అనుభవం

విశ్వాసం కేవలం తాత్త్విక ఆలోచనల్లో మాత్రమే ఉండకూడదు. అది జీవన అనుభవంలో ప్రతిబింబించాలి. విశ్వాస బోధన విశ్వాసిని కేవలం సిద్ధాంతాన్ని నేర్చుకోవడానికే కాకుండా, ఆ సిద్ధాంతాన్ని జీవితంలో ఆచరించడానికీ దారి చూపాలి. సువార్తను రోజువారీ జీవితంలో అమలు చేయడం ద్వారానే విశ్వాసం ప్రాణవంతంగా ఉంటుంది.

## 5. వివిధ వర్గాలకనుగుణంగా బోధన

విశ్వాస బోధన ఒకే విధంగా అందరికీ చెప్పబడదు. పిల్లలకు, యువతకు, పెద్దలకు, ప్రతి వర్గానికీ తగిన విధంగా విశ్వాసాన్ని వివరించాలి. కానీ విషయసారం మాత్రం మారకూడదు, అది ఎల్లప్పుడూ క్రీస్తును మరియు ఆయన సువార్తనే కేంద్రంగా ఉంచాలి.

## 6. సమకాలీన అవసరాలు

ప్రపంచం మారుతున్నందున, విశ్వాస బోధన కూడా సమకాలీన సమస్యలను, సవాళ్లను గుర్తించి వాటికి సువార్త వెలుగులో సమాధానాలు ఇవ్వాలి. నేటి యువత ప్రశ్నలు, సమాజంలో ఉన్న అన్యాయం, శాస్త్రసాంకేతిక పరిణామాలు అలా ఇవన్నీ విశ్వాస బోధనలో సువార్తాత్మక దృక్కోణంలో ప్రతిఫలించాలి.

విశ్వాస బోధనలో ఎల్లప్పుడూ విశ్వాసపు సంపూర్ణతను కాపాడాలి. ఏ అంశాన్నీ విస్మరించకుండా, ఏ అంశాన్నీ అతిశయింపజేయకుండా, సమతుల్యతతో, పవిత్ర గ్రంథం, సంప్రదాయం, శ్రీసభ అధికారిక బోధనల ఆధారంగా విశ్వాసాన్ని వివరించాలి. చివరికి, ఈ బోధన జీవన అనుభవంలో ప్రతిఫలించినప్పుడే విశ్వాస బోధన నిజమైన ఫలితాన్ని ఇస్తుంది అని నాలుగవ అధ్యాయం మనకు నేర్పిస్తుంది.

**ఐదవ అధ్యాయం: విశ్వాస బోధన శాశ్వత మూలం - దైవ వాక్కు**

ఈ అధ్యాయం విశ్వాస బోధన యొక్క ప్రాథమిక మూలాన్ని స్పష్టంగా వివరిస్తుంది. క్రైస్తవ విశ్వాసానికి మూలాధారం దేవుని వాక్యమే. కాబట్టి, విశ్వాస బోధన ఏ రూపంలోనైనా, అది పవిత్ర గ్రంథం (Sacred Scripture), సంప్రదాయం (Tradition), మరియు శ్రీసభ అధికారిక బోధన (Magisterium) ఆధారంగా ఉండాలి. ఈ మూడు కలిసినప్పుడే దేవుని వాక్యము సంపూర్ణంగా ప్రతిఫలిస్తుంది.

## 1. పవిత్ర గ్రంథం ప్రాధాన్యత

పవిత్ర గ్రంథం దేవుని వాక్యాన్ని నేరుగా వ్యక్తం చేస్తుంది. విశ్వాస బోధన బోధనలో ప్రతి పవిత్ర గ్రంథ వచనం ఒక వెలుగులా ఉండాలి. బోధకులు బైబిల్‌ను కేవలం ఒక సూచనగా కాకుండా, విశ్వాస బోధనకు జీవన మూలంగా ఉపయోగించాలి. యేసు క్రీస్తు సువార్తే విశ్వాస బోధన యొక్క మూలం.

## 2. సంప్రదాయం (Tradition)

క్రైస్తవ విశ్వాసం కేవలం పుస్తక రూపంలో మాత్రమే కాదు అది శ్రీసభలో జీవించిన విశ్వాస సంప్రదాయంలో కొనసాగుతుంది. అపొస్తలులు ఇచ్చిన

బోధన, శ్రీసభలో రూపుదిద్దుకున్న ఆచారాలు, దివ్యసంస్కారాలు ఇవి అన్నీ దేవుని వాక్యానికి భాగాలే. కాబట్టి విశ్వాస బోధన కేవలం పవిత్ర గ్రంథాన్ని మాత్రమే కాకుండా సంప్రదాయాన్ని కూడా బోధించాలి.

## 3. శ్రీసభ బోధన (Magisterium)

విశ్వాస బోధనలో శ్రీసభ యొక్క అధికార బోధకులు (పాపుగారు మరియు పీఠకాపరులు) కీలక పాత్ర వహిస్తారు. వారు పవిత్ర గ్రంథం మరియు సంప్రదాయాన్ని నిజమైన అర్థంలో వివరిస్తారు. కాబట్టి విశ్వాస బోధన ఈ అధికార బోధనకు నిబద్ధంగా ఉండాలి.

## 4. దేవుని వాక్యం - జీవమయమై ప్రభావవంతమై

దేవుని వాక్యం కేవలం ఒక చారిత్రక పుస్తకం కాదు, అది జీవమయమైనది, శక్తివంతమైనది (హెబ్రీయులకు 4:12). విశ్వాస బోధన ఈ వాక్యాన్ని విశ్వాసుల జీవితంలో ప్రాణం పోసే విధంగా వినిపించాలి. పవిత్ర గ్రంథ వచనం ఒక జ్ఞాపకం లేదా ఒక నైతిక బోధకమైన మాట కాకుండా, దేవుడు నేటికీ మాట్లాడుతున్న స్వరంగా చూపించాలి.

## 5. ప్రార్థన మరియు ఆరాధనలో వాక్యపు స్థానం

విశ్వాస బోధన కేవలం తరగతి గదిలో జరిగే బోధనే కాదు, అది దైవార్చనా క్రమముతో కూడా బలమైన సంబంధం కలిగి ఉంటుంది. దైవార్చనలో పవిత్ర గ్రంథం పఠించబడినప్పుడు, దాని అర్థం విశ్వాసుల మనసుల్లో లోతుగా నాటుకోవాలి. కాబట్టి విశ్వాస బోధన వాక్యాన్ని ప్రార్థన, ఆరాధన, దివ్య సంస్కారముల అనుభవంతో అనుసంధానించాలి.

## 6. నేటి కాలానికి అన్వయింపు

దేవుని వాక్యం శాశ్వతమైనదే అయినా, ప్రతి యుగానికి తగిన విధంగా దాని ప్రకటన జరగాలి. నేటి సమస్యలు పేదరికం, అన్యాయం, శాస్త్ర సాంకేతిక సవాళ్లు వాక్యపు వెలుగులో విశ్లేషించబడాలి. విశ్వాస బోధన ఈ వాక్యాన్ని సమకాలీన సందర్భంలో అర్థవంతంగా వివరిస్తే విశ్వాసులు దానిని జీవన దారి చూపువానిగా వెలుగులా దానిని స్వీకరిస్తారు.

విశ్వాస బోధన యొక్క మూలం దేవుని వాక్యమే. పవిత్ర గ్రంథం, సంప్రదాయం, శ్రీసభ అధికారిక బోధన' ఈ మూడు మూలాలనుండి వచ్చిన బోధనే విశ్వాసాన్ని సంపూర్ణంగా నిలబెడుతుంది. కాబట్టి నిజమైన విశ్వాస బోధన వాక్యాన్ని జీవముగా, ఆరాధనతో, అనుభవంతో, సమకాలీన సవాళ్లలో అన్వయించగలిగినప్పుడు మాత్రమే అది తన పరమ లక్ష్యాన్ని చేరుకుంటుంది అని ఐదవ అధ్యాయం మనకు చెబుతున్నది.

**ఆరవ అధ్యాయం: విశ్వాస బోధన మరియు సువార్తీకరణ**

ఈ అధ్యాయం విశ్వాస బోధన మరియు సువార్తీకరణ (Evangelization) మధ్య ఉన్న గాఢమైన సంబంధాన్ని వివరిస్తుంది. శ్రీసభ యొక్క ప్రధాన కర్తవ్యం సువార్తను ప్రకటించడం. ఈ ప్రక్రియలో విశ్వాస బోధన ఒక అంతర్భాగంగా ఉంటుంది. సువార్తీకరణ ద్వారా మనుషులు క్రీస్తును వింటారు, ఆయన పిలుపుకు స్పందిస్తారు. ఆ తరువాత వారిని విశ్వాసంలో లోతుగా బలపరచేది విశ్వాస బోధనే.

**1. సువార్తీకరణ మరియు విశ్వాస బోధన మధ్య బేధం**

సువార్తీకరణ అనేది సువార్తను ప్రథమంగా ప్రకటించడం. ఇది యేసు క్రీస్తు సువార్తను ఒక కొత్త మనిషికి, లేదా విశ్వాసం నుంచి దూరమైనవారికి పరిచయం చేస్తుంది. కానీ విశ్వాస బోధన అనేది ఆ మొదటి స్పందన తర్వాత వచ్చే దశ. అది విశ్వాసికి మరింత లోతుగా దారిచూపిస్తుంది, క్రీస్తుతో జీవన సంబంధాన్ని బలపరుస్తుంది.

**2. విశ్వాసంలో పెరుగుదల**

విశ్వాస బోధన యొక్క లక్ష్యం ఒక వ్యక్తిని "విశ్వాసం యొక్క పూర్ణత్వానికి" తీసుకెళ్లడం. సువార్తను విన్న తర్వాత మనిషి "నేను విశ్వసిస్తున్నాను" అని చెబుతాడు. కానీ విశ్వాస బోధన ద్వారా ఆయన "నేను ఎందుకు విశ్వసిస్తున్నాను, ఈ విశ్వాసం నాకు ఏమి చెబుతుంది, దాన్ని ఎలా జీవించాలి" అన్న అవగాహనకు వస్తాడు.

**3. సువార్తీకరణలో విశ్వాస బోధన ప్రాధాన్యం**

సువార్తీకరణ మరియు విశ్వాస బోధన వేర్వేరు దశలు అయినా, అవి

విడదీయరాని సంబంధం కలిగి ఉన్నాయి. ఒకటి లేకపోతే మరొకటి అసంపూర్ణం అవుతుంది. సువార్తీకరణ లేకపోతే, విశ్వాస బోధన ఖాళీగా ఉంటుంది. విశ్వాస బోధన లేకపోతే, సువార్తీకరణ వేర్లు లేని మొక్కలా ఉంటుంది అని పునీత రెండవ జాన్ పాలు పాపుగారు స్పష్టం చేస్తున్నారు.

### 4. మిషనరీ దృక్కోణం

విశ్వాస బోధన కేవలం లోపలి బోధక ప్రక్రియ కాదు, అది విశ్వాసిలో ప్రేషిత కార్యపు ఆసక్తిని పంచుతుంది. నిజమైన విశ్వాస బోధన పొందినవాడు తన విశ్వాసాన్ని ఇతరులకు సాక్ష్యంగా చూపుతాడు. ఈ విధంగా విశ్వాస బోధన సువార్తీకరణకు తిరిగి బలం ఇస్తుంది.

### 5. సమాజంలో సాక్ష్యం

సువార్తీకరణలో ప్రధానమైనది సాక్ష్యం. విశ్వాస బోధన ఈ సాక్ష్యాన్ని మరింత బలపరుస్తుంది. విశ్వాసి తన కుటుంబంలో, పనిలో, సమాజంలో యేసు సువార్తను తన జీవితం ద్వారా ప్రతిబింబించాలి. విశ్వాస బోధన ఈ దిశగా విశ్వాసిని సిద్ధం చేస్తుంది.

### 6. సమకాలీన సవాళ్లు

నేటి ప్రపంచంలో విశ్వాసం పట్ల నిరాశక్తి , శాస్త్రీయ సవాళ్లు, భౌతికవాదం ఇవి అన్నీ సువార్తీకరణకు అడ్డంకులు. కాబట్టి విశ్వాస బోధన ఈ సమస్యలను గుర్తించి, సువార్తను సజీవంగా, సమర్థవంతంగా అందించాలి.

విశ్వాస బోధన సువార్తీకరణలో విడదీయరాని భాగం. సువార్తీకరణ మనిషిని విశ్వాస ద్వారంలోకి తీసుకువస్తుంది. విశ్వాస బోధన ఆయనను ఆ ద్వారం దాటి లోతైన విశ్వాస జీవితంలోకి నడిపిస్తుంది. ఈ రెండూ కలిస్తేనే శ్రీసభ యొక్క పరిచర్య ఫలవంతంగా ఉంటుంది అని ఆరవ అధ్యాయం మనకు స్పష్టంగా చెబుతుంది.

## ఏడవ అధ్యాయం: విశ్వాస బోధన మరియు దివ్యసంస్కారాలు – విశ్వాస జీవితానికి మూలం

ఈ అధ్యాయం విశ్వాస బోధన మరియు శ్రీసభ లోని దివ్య సంస్కారముల మధ్య ఉన్న గాఢమైన సంబంధాన్ని వివరిస్తుంది. క్రైస్తవ విశ్వాసం కేవలం

సిద్ధాంతాలు మాత్రమే కాదు, అది ఒక జీవన అనుభవం. ఈ జీవన అనుభవం దివ్య సంస్కారముల ద్వారా వ్యక్తమవుతుంది. కాబట్టి నిజమైన విశ్వాస బోధన ఎప్పుడూ దివ్య సంస్కారముల వైపు దారిచూపాలి.

## 1. దివ్య సంస్కారములు – విశ్వాసపు మూలం

దివ్య సంస్కారములు అనేవి కేవలం శ్రీసభలోని ఆచారాలు మాత్రమే కాదు, అవి క్రీస్తుతో నిజమైన కలయికకు మార్గం. ప్రతి దివ్య సంస్కారం మనలను క్రీస్తుతో మమేకం చేస్తుంది, మన విశ్వాసం పెంచుతుంది. కాబట్టి విశ్వాస బోధన దివ్య సంస్కారముల యొక్క అర్థాన్ని బోధించి, వాటి ద్వారా విశ్వాసి జీవితాన్ని పరిపూర్ణం చేస్తుంది.

## 2. విశ్వాస బోధన దాని దైవార్చనా స్వభావం

విశ్వాస బోధన కేవలం తరగతి గది బోధ కాదు, అది దైవార్చనతో అనుసంధానమై ఉంటుంది. దైవార్చనలో జరుగుతున్న ఆరాధన, ప్రార్థనలు, దివ్య సంస్కారముల వేడుకలు ఇవి అన్నీ విశ్వాస బోధన యొక్క భాగాలుగా ఉంటాయి. ఒక పిల్లవాడు జ్ఞానస్నానం పొందే ముందు, లేదా ఒక యువకుడు భద్రమైన అభ్యంగనం పొందే ముందు, వారికి బోధించే విశ్వాస బోధన ఈ దివ్య సంస్కారముల అర్థాన్ని లోతుగా తెలియజేస్తుంది.

## 3. విశ్వాస బోధన యొక్క లక్ష్యం – దివ్య సంస్కారముల జీవనం

నిజమైన విశ్వాస బోధన పొందిన విశ్వాసి దివ్య సంస్కారములలో చురుకుగా పాల్గొనాలి. క్రీస్తు శరీరరక్తాలు, పాపసంకీర్తన, జ్ఞాన వివాహం, లాంటి దివ్యసంస్కారాలు విశ్వాసి జీవితానికి శక్తి నింపేవి. కాబట్టి విశ్వాస బోధన ఈ దివ్య సంస్కారముల లో సజీవమైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి.

## 4. విశ్వాస బోధన మరియు జ్ఞానస్నానము

ఈ అధ్యాయం ప్రత్యేకంగా జ్ఞానస్నానంను గుర్తుచేస్తుంది: విశ్వాస బోధన యొక్క మూలం జ్ఞానస్నానమే. జ్ఞానస్నానం ద్వారా విశ్వాసి క్రీస్తులో కొత్త జీవితాన్ని పొందుతాడు. కాబట్టి జ్ఞానస్నానానికి సిద్ధం చేసే విశ్వాస బోధన (కటెకుమినేట్) అత్యంత ప్రాధాన్యం కలిగినది.

## 5. దివ్యసత్ప్రసాదం – విశ్వాసపు మూలం, శిఖరము

దివ్యసత్ప్రసాదం శ్రీసభలోని దివ్య సంస్కారములలో ముఖ్యమైనది. నిజమైన విశ్వాస బోధన చివరికి విశ్వాసిని దివ్యసత్ప్రసాదం యొక్క గాఢమైన అనుభవానికి తీసుకువెళుతుంది. అక్కడ క్రీస్తు సన్నిధిని గుర్తించడం, ఆయనతో ఏకమవడం, సోదరభావాన్ని అనుభవించడం'ఇవి అన్నీ విశ్వాస బోధనలో ప్రధాన భాగం కావాలి.

## 6. దివ్య సంస్కారముల ద్వారా సాక్ష్యం

దివ్యసంస్కారాలు మన జీవితంలో కనిపించే బోధనలుగా ఉంటాయి. పాపసంకీర్తన ద్వారా క్షమను అనుభవించిన విశ్వాసి ఇతరులకు క్షమను చూపుతాడు. వివాహ దాంపత్యాన్ని అందుకున్న దంపతులు తమ ప్రేమను దేవుని ప్రేమ సాక్ష్యంగా చూపుతారు. కాబట్టి విశ్వాస బోధన విశ్వాసులను ఈ విధంగా దివ్య సంస్కారముల సాక్ష్యానికి సిద్ధం చేయాలి.

విశ్వాస బోధన మరియు దివ్యసంస్కారాలు విడదీయరాని సంబంధం కలిగినవి. దివ్యసంస్కారాలు విశ్వాసానికి ప్రాణం, విశ్వాస బోధన వాటి అర్థాన్ని లోతుగా బోధించే సాధనం. చివరికి, విశ్వాస బోధన లక్ష్యం విశ్వాసులను దివ్య సంస్కారముల లో చురుకుగా, సజీవంగా భాగస్వామ్యం చేయించడం.

## ఎనిమిదవ అధ్యాయం: విశ్వాస బోధన మరియు క్రైస్తవ జీవితం – సువార్తకు నిత్య సాక్ష్యం

ఈ అధ్యాయం విశ్వాస బోధన మరియు క్రైస్తవుని నిత్యజీవితం మధ్య సంబంధాన్ని వివరిస్తుంది. విశ్వాసం కేవలం మాటల్లో లేదా ఆచారాల్లో ఉండకూడదు, అది మనిషి మొత్తం జీవితంలో కనబడాలి. విశ్వాస బోధన యొక్క పరమ లక్ష్యం క్రైస్తవ విశ్వాసిని యేసు క్రీస్తు బోధన ప్రకారం జీవించేలా తీర్చిదిద్దడం.

## 1. విశ్వాసం జీవన మార్పు

విశ్వాస బోధన ద్వారా విశ్వాసి క్రీస్తును లోతుగా తెలిసుకుంటాడు. ఈ పరిజ్ఞానం కేవలం బుద్ధి జ్ఞానం కాదు, అది జీవితంలో మార్పుకు దారితీస్తుంది.

నిజమైన విశ్వాస బోధన పొందినవాడు తన ఆలోచనల్లో, నిర్ణయాల్లో, ప్రవర్తనలో సువార్తకు అనుగుణంగా జీవిస్తాడు.

## 2. నైతిక జీవితం మరియు విశ్వాస బోధన

క్రైస్తవ విశ్వాసం నైతికతను సూచిస్తుంది. ప్రేమ, న్యాయం, క్షమ, దయ' ఇవి అన్నీ క్రైస్తవుని నడవడికకు పునాది. కాబట్టి విశ్వాస బోధన ఈ నైతిక విలువలను బోధించడమే కాకుండా, వాటిని అనుభవంలో ఎలా ఆచరించాలో కూడా చూపిస్తుంది.

## 3. ప్రార్థన మరియు ఆధ్యాత్మిక జీవితం

క్రైస్తవ జీవితం ప్రార్థన లేకుండా అసంపూర్ణం. విశ్వాస బోధన విశ్వాసులను ప్రార్థనలో ఎదిగేలా చేయాలి. దేవునితో నిరంతర సంబంధం పెంపొందించడానికి వ్యక్తిగత ప్రార్థన, దైవార్చనా ప్రార్థన, మరియు దివ్య సంస్కారములలో భాగస్వామ్యం'ఇవి అన్నీ విశ్వాస బోధనలో ముఖ్యమైన భాగాలు.

## 4. సమాజంలో సువార్త సాక్ష్యం

క్రైస్తవ జీవితం కేవలం వ్యక్తిగతంగా మాత్రమే కాదు, అది సమాజంలో సాక్ష్యంగా ఉండాలి. కుటుంబంలో ప్రేమ, పనిలో నిజాయితీ, సమాజంలో సేవ'ఇవన్నీ సువార్తకు ప్రత్యక్ష సాక్ష్యాలు. విశ్వాస బోధన విశ్వాసులను ఈ సామాజిక బాధ్యతలో కూడా పెంచాలి.

## 5. పేదలకు, అణగారిన వారికి సేవ

సువార్త ప్రకారం జీవించడం అంటే పేదల పట్ల దయ చూపడం, అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడటం. విశ్వాస బోధన ఈ దృక్కోణంలో విశ్వాసులకు దారిచూపాలి. క్రీస్తు చూపిన సేవా జీవనాన్ని అనుకరించడం ద్వారానే నిజమైన క్రైస్తవ జీవితం సాధ్యం అని ఈ అధ్యాయం ప్రత్యేకంగా గుర్తుచేస్తుంది.

## 6. క్రైస్తవ జీవితం – ఒక పయనం

క్రైస్తవ జీవితం ఒకరోజులో పూర్తయ్యేది కాదు, అది ఒక నిరంతర పయనం.

విశ్వాస బోధన ఈ ప్రయాణంలో విశ్వాసికి మార్గదర్శకుడిగా ఉంటుంది. ప్రతి దశలో, ప్రతి పరిస్థితిలో, సువార్తకు నిబద్ధంగా జీవించడానికి విశ్వాస బోధన సహకరిస్తుంది.

విశ్వాస బోధన యొక్క పరమ ఫలితం క్రైస్తవ జీవితం. విశ్వాసులు మాటలలో కాదు, తమ జీవితం ద్వారా సువార్తను ప్రకటించాలి. నిజమైన విశ్వాస బోధన విశ్వాసిని ప్రేమ, ప్రార్థన, సేవ, న్యాయం, మరియు సాక్ష్యంతో నిండిన క్రైస్తవునిగా తీర్చిదిద్దుతుంది అనీ ఎనిమిదవ అధ్యాయం మనకు స్పష్టంగా చెబుతున్నది.

**తొమ్మిదవ అధ్యాయం: విశ్వాస బోధన మరియు సమాజ పరమైన బాధ్యత**

ఈ అధ్యాయం విశ్వాస బోధన మరియు విశ్వాసికి సమాజంలో ఉన్న పాత్ర మధ్య సంబంధాన్ని వివరించేది. విశ్వాస బోధన కేవలం వ్యక్తిగత జీవితం మరియు ఆధ్యాత్మిక పెరుగుదలకు మాత్రమే కాక, సమాజంలో సద్బోధన, సేవ, న్యాయం, ప్రేమను ప్రేరేపించే సాధనంగా కూడా పనిచేస్తుంది.

## 1. సమాజంలో క్రైస్తవ జీవితం

విశ్వాస బోధన విశ్వాసిని తన కుటుంబం, పని, సమాజంలో క్రీయాశీలం చేసేలా తీర్చిదిద్దాలి. నిజమైన క్రైస్తవుడు సువార్తను కేవలం చెప్పడం కాక, తన కార్యకలాపాల ద్వారా సాక్ష్యంగా చూపించాలి. సేవ, సహనం, ప్రేమ’ఇవి అన్నీ సమాజంలో విశ్వాసానికి ప్రతీకలు.

## 2. పేదలకు, వంచితులకు సేవ

విశ్వాస బోధన విశ్వాసిని పేద, అణగారిన వ్యక్తులకు సేవ చేయడానికి ప్రేరేపిస్తుంది. సువార్త ప్రకారం జీవించడం అంటే సత్యానికి, న్యాయానికి నిలబడడం, అక్కరలో ఉన్నవారికి సహకారం చేయడం. కాబట్టి సమాజంలో సానుకూల మార్పు సృష్టించడం విశ్వాస బోధన లక్ష్యం.

## 3. సామాజిక న్యాయం మరియు సదాచారం

విశ్వాస బోధన కేవలం వ్యక్తి కర్తవ్యం మాత్రమే కాక, సమాజంలో న్యాయాన్ని, సమానత్వాన్ని స్థాపించడానికి కూడా దారిచూపుతుంది. విశ్వాసి

తన దైనందిన కార్యకలాపాల ద్వారా సమాజంలో అణగారిన వారిని రక్షించడం, అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడడం' ఇవి సక్రమమైన విశ్వాస బోధన ఫలితాలు.

## 4. సమాజంలో సాక్ష్యం మరియు పరిచర్య

విశ్వాస బోధన విశ్వాసిని సమాజంలో సాక్ష్యమిచ్చే క్రైస్తవునిగా తయారు చేస్తుంది. ఇది సువార్తీకరణకు సరియైన మార్గం. విశ్వాసి తన వ్యక్తిగత జీవితమే కాక, సమాజంలో చూపే ప్రవర్తన ద్వారా కూడా యేసు క్రీస్తును ప్రకటించాలి.

## 5. విద్య, శిక్షణ, పునరుద్ధరణ

విశ్వాస బోధన సమాజానికి విద్య, శిక్షణ, పునరుద్ధరణ ద్వారా సేవ చేయగల మార్గాలను కూడా చూపిస్తుంది. మతపరమైన బోధన, సత్యాన్వేషణ, ఆచారాల అవగాహన ఇవి సమాజంలో సరికొత్త భావనలను నింపుతాయి.

## 6. సమకాలీన సమస్యలవైపు దృష్టి

నేటి సమాజంలో ఉన్న సమస్యలు పేదరికం, లింగ అసమానత, శాస్త్రీయ సవాళ్లు, సాంకేతిక ప్రభావాలు ఈ విషయాలను గుర్తించి, విశ్వాస బోధన వాటికి సువార్తాత్మక పరిష్కారాలను చూపుతుంది. కాబట్టి, విశ్వాసి సమాజంలో క్రీస్తుకు సాక్ష్యమిచ్చే, సజీవ క్రైస్తవునిగా నిలవాలి.

విశ్వాస బోధన కేవలం వ్యక్తిగత విశ్వాసానికి మాత్రమే కాక, సమాజంలో కూడా సువార్తను ప్రతిఫలించే సాధనంగా ఉండాలి. విశ్వాసి తన జీవితాన్ని, సేవా, న్యాయ, సదాచార ప్రవర్తన ద్వారా సమాజంలో యేసు సాక్ష్యంగా చూపించగలగాలి. నిజమైన విశ్వాస బోధన విశ్వాసిని సమాజంలో సజీవ, సాక్ష్యమిచ్చే క్రీయాశీల, క్రైస్తవునిగా తీర్చిదిద్దుతుంది.

## పదావ అధ్యాయం: విశ్వాస బోధన – భవిష్యత్తుకు దిశ మరియు శ్రీసభ బాధ్యత

ఈ అధ్యాయం విశ్వాస బోధన భవిష్యత్ లక్ష్యాలను మరియు శ్రీసభ బాధ్యతను స్పష్టంగా సూచిస్తుంది. శ్రీసభ సవాళ్లతో, సమకాలీన ప్రపంచ మార్పులతో, యువత మరియు నవీన సమాజ అవసరాలతో తగిన విధంగా విశ్వాస బోధన ద్వారా విశ్వాసాన్ని ఉత్పత్తి చేయాలి.

## 1. విశ్వాస బోధన యొక్క శాశ్వత లక్ష్యం

విశ్వాస బోధన ఒక తాత్కాలిక ప్రక్రియ కాదు, అది శాశ్వతమైన బాధ్యత. శ్రీసభ ప్రతి కాలంలో క్రీస్తు బోధనను సమగ్రంగా, సులభంగా, జీవన అనుభవంలో అన్వయించేలా అందించాలి. విశ్వాస బోధన ద్వారా మాత్రమే విశ్వాసికి క్రైస్తవ జీవితం లోతుగా అర్థమవుతుంది.

## 2. యువత మరియు నెటి తరం

నేటి యువత సాంకేతిక పరిణామాలు, అంతర్జాతీయ సవాళ్లు, వ్యక్తిగత భిన్నత వంటి పరిస్థితుల్లో ఉంది. కాబట్టి విశ్వాస బోధన ప్రత్యేకంగా యువతకు దారిచూపాలి. వారు సువార్తను అవగాహనతో, ప్రేమతో, అనుసరించగల విధంగా బోధన ఉండాలి.

## 3. కొత్త మార్గాలు మరియు సాంకేతికత

సమకాలీన ప్రపంచంలో సాంకేతికత, మీడియా, ఆన్‌లైన్ వనరులు విశ్వాస బోధనలో కీలక సాధనాలు కావచ్చు. శ్రీసభ ఈ మార్గాలను వినియోగించి విశ్వాసాన్ని వ్యాప్తి చేయాలి. ఇలాగే, ప్రతి వ్యక్తికి సులభంగా, అందుబాటులో, ఆహ్లాదకరంగా విశ్వాస బోధన అందించగలగాలి.

## 4. శ్రీసభ బాధ్యత

శ్రీసభ విశ్వాస బోధన ద్వారా విశ్వాసాన్ని కాపాడే బాధ్యతను కలిగి ఉంది. ప్రతి విశ్వాస బోధకుని బాధ్యత, విశ్వాసికి సమగ్ర, సుస్థిర బోధన అందించడం. ఇది కేవలం నైతిక బాధ్యత కాదు, స్వయాన తమను ఎన్నుకొన్న క్రీస్తు అందించిన బాధ్యత.

## 5. విశ్వాసి - చురుకైన భాగస్వామి

విశ్వాస బోధన కేవలం శ్రీసభ పనిని మాత్రమే కాకుండా, విశ్వాసిని చురుకైన భాగస్వామిగా తీర్చిదిద్దుతుంది. ఆయన స్వయంగా సవాళ్లను ఎదుర్కొని, దివ్య సంస్కారములలో, ప్రార్థనలో, సేవలో, సమాజంలో సాక్ష్యంగా మారాలి.

## 6. భవిష్యత్తు కోసం ఒక దీపం

విశ్వాస బోధన భవిష్యత్ శ్రీసభకు ఒక దీపం. ప్రతి కాలంలో కొత్త సమస్యలు, కొత్త అవకాశాలు వస్తాయి. శ్రీసభ విశ్వాస బోధన ద్వారా విశ్వాసి మరియు సమాజాన్ని సువార్త పరంగా మారుస్తూ, క్రీస్తు బోధనను కొనసాగించాలి.

విశ్వాస బోధన శ్రీసభ యొక్క శాశ్వత బాధ్యత. ఇది వ్యక్తిగత విశ్వాసాన్ని లోతుగా, సమాజంలో సాక్ష్యంగా రూపొందిస్తుంది. కాబట్టి విశ్వాస బోధన శ్రీసభ జీవితానికి కేంద్రముగా, శాశ్వత సాధనంగా నిలవాలి.

## ముగింపు

'మన కాలంలో విశ్వాస బోధన' అను ఈ అపోస్తలక లేఖ ద్వారా అనేక విశ్వాస సంబంధిత విషయాలను పాపుగారు తెలియజేశారు. విశ్వాసాన్ని మరింత లోతుగా, సుస్థిరంగా చేయుటకు మరియు విశ్వాసులకు కతోలిక విశ్వాసాన్ని అర్థవంతంగా అందించే దిశలో, ఈ లేఖ ఉద్దేశించబడింది. "నేనే మార్గం, సత్యం, జీవం" అని యేసే, ఈ విశ్వాస బోధనకు కేంద్రమని, అయనే విశ్వాస బోధనకు ఆదర్శమని పాపుగారు తెలియజేస్తూ, క్రీస్తు ప్రభుని అడుగుజాడల్లో, ప్రతి ఉపదేశి నడుస్తూ, విశ్వాసాన్ని ప్రతి ఒక్కరికి అందించాలని, శ్రీసభ అభ్యర్థనను పాపుగారు ఈ లేఖలో అందించారు.

❋ ❋ ❋ ❋

# 4. బాల బాలికలకు విశ్వాస బోధన

– బ్రదర్ పగుర్ల భాను ప్రసాద్

## ఉపోద్ఘాతం



మానవ జీవితంలో విశ్వాసం (Faith) అనేది ఎంతో ముఖ్యమైన ఆధ్యాత్మిక బహుమతి. విశ్వాసం లేకపోతే మన జీవితానికి దిశ ఉండదు. చిన్నతనంలోకి విశ్వాసపు పునాదులు బలంగా వేసుకొంటే, ఆ పిల్లవాడు / ఆ పిల్ల మంచి క్రైస్తవునిగా బాధ్యతగల పౌరుడిగా మంచి మనిషిగా ఎదుగుతాడు. బాల బాలికలకు విశ్వాస బోధనం ఒకే విధంగా అవసరం. ఎందుకంటే యేసుప్రభు అందరికి సమానంగా తన ప్రేమను పంచియున్నారు. విశ్వాస మార్గంలో ప్రయాణించడానికి యేసుక్రీస్తు ప్రభు మనకు మంచి ఉదాహరణ అందుకే (సామెతలు 22:6). "పిల్లవాడిని తన మార్గములో బోధించుము, వృద్ధుడైన తర్వాత కూడా అతడు దానిని విడువడు". ఈ వచనం విశ్వాస బోధన యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. విశ్వాస బోధన అనేది దేవుని గురించి, క్రీస్తు సువార్త గురించి, చర్చి బోధనల గురించి, మన జీవితాన్ని ఎలా పవిత్రంగా గడపాలో నేర్పే విధానం. ఇది ప్రార్ధనలు నేర్పించడం మాత్రమే కాదు, దేవునితో వ్యక్తిగత సంబంధాన్ని పెంచడం, యేసుక్రీస్తును జీవిత మార్గదర్శిగా స్వీకరించడం, పవిత్ర గ్రంథ వాక్యాలను నేర్చుకోవడం, సక్రమంగా దివ్యసంస్కారాలను పొందడం, మంచి జీవన శైలిని అలవరచుకోవడం. అదే విధంగా బాలురు మరియు బాలికలు విశ్వాస బోధనలో సమానంగా పాలపంచుకుంటే సమాజంలో అంతా సవినయంగా జరుగుతుంది. విశ్వాసం అనేది దేవుని మీద మనకువుండే నమ్మకం ఆయన వాక్యంపై మనకు కలిగే ఆమోదం చిన్న పిల్లలు తమ

తల్లిదండ్రుల మాటల్ని ఎటువంటి సందేహం లేకుండా నమ్మినట్లే క్రైస్తవ జీవితంలో కూడా మనం దేవుని మాటాలని నమ్మాలి. బాలబాలికలు వయసులో నేర్చుకునే విశ్వాస పాఠాలు వారి హృదయాంలో దేవుని ప్రేమను గాఢంగా నాటుతాయి. విశ్వాస అనే మాటకు చక్కటి అర్థాన్ని చూడవచ్చు (హెబ్రీ 11:1). “విశ్వాసం అనగా ఆశించిన వాటి నిశ్చయము కనబడనివాటికి సాక్ష్యం. అంటే, దేవుడు కనబడకపోయిన ఆయన మనతో ఉన్నరని, ఆయన వాక్యము నిజమని నమ్మడం విశ్వాసం.

## 1. బాల బాలికలను విశ్వాసం ఎందుకు అవసరం?

బాల బాలికల హృదయం చాలా స్వచ్ఛంగా వుంటుంది. వారు చెప్పింది నిజమని నమ్మే స్వభావం కలిగివుంటారు. కాబట్టి, ఆ వయసులోనే వారికి దేవుని మీద విశ్వాసాన్ని బోధించడం చాలా ముఖ్యం. ఎందుకంటే విశ్వాసం మన జీవితానికి దారి దీపం విశ్వాసం ద్వారా మనం దేవుని ప్రేమను అనుభవిస్తాం. విశ్వాసం లేకుండా దేవునికి ఇష్టం కలుగదు (హెబ్రీ 11:6).

i. **సత్యజీవితం కోసం :** విశ్వాసం పిల్లలకు అబద్దం, అన్యాయం, తప్పని మార్గాల నుండి దూరం చేస్తుంది.

ii. **ప్రార్థన అలవాటు కోసం :** విశ్వాసం కలిగిన బాల బాలికలు ప్రతి పని ప్రార్థనతో మొదలుపెడతారు.

iii. **భవిషత్తు కోసం బలమైన పునాది :** చిన్న వయసులో నేర్చుకున్న విశ్వాసం పెద్ద వాళ్ళయ్యే వరకు వారికి దారిదీపం అవుతుంది.

iv. **మంచి నిర్ణయాలు తీసుకోవడానికి :** విశ్వాసం ఉన్న పిల్లలు లోకంలో లభించే తాత్కాలిక లాభాలకంటే దేవుని చిత్తాన్ని ఎంచుకుంటారు.

బాల బాలికలకు విశ్వాసం అంటే జీవన బాట దీపంలాంటిది. విశ్వాసం పిల్లల్ని సత్యంలో నడిపిస్తుంది. భవిష్యత్తులో ఏవైనా పరీక్షలు వచ్చినా నిలబెడుతుంది, క్రీస్తువంటి గుణాలను పెంపొందిస్తుంది, సంఘానికి, సమాజానికి మంచి పౌరులుగా తయారవ్వడానికి సహాయపడుతుంది.

## 2. విశ్వాస బోధనలో తల్లిదండ్రుల పాత్ర

బాల బాలికలు విశ్వాస బోధనలో తల్లిదండ్రులు ప్రత్యేక పాత్ర పోషిస్తారు.

పిల్లలకు ప్రార్థన అలవాటు చేయటం, ఇంట్లోనే చిన్నగా బైబిల్ కథలు చెప్పడం, ప్రతి ఆదివారం పూజలో పాల్గొనెలా చేయడం, విశ్వాసం కేవలం మాటల్లో కాక, జీవితంలో చూపించడం. తల్లిదండ్రులు పిల్లలకు మొదటి గురువులు. వారు మాటలతోనే కాదు. తమ జీవన విధానంతో కూడా విశ్వాసాన్ని నేర్పిస్తాడు. అందుకే సామెతలు (22:6) లో "పిల్లవాడిని అతని మార్గములో బోధింపుము వాడు ముసలివాడైనను దానిని విడువడు". పిల్లలు దేవుని గురించి ప్రార్థన గురించి, బైబిల్ గురించి మొదటి తెలుసుకొనేది ఇంట్లోనే. అందుకే కుటుంబం చిన్న దేవాలయంగా పిలవబడుతుంది. తల్లిదండ్రులు ఈ చిన్న దేవాలయానికి గురువులు, మార్గదర్శకులు.

i. **తల్లిదండ్రులు మొదటి సాక్షులు :** పిల్లలు తల్లిదండ్రులు మాటలకంటే పనులను ఎక్కువగా గమనిస్తారు. వారు ప్రార్థన తల్లిదండ్రులను చూసి ప్రార్థన నేర్చుకుంటారు.

ii. **తల్లిదండ్రులు మూల్యాల బోధకులు :** పిల్లలు నిజాయితీ, దయ, క్షమ, సేవాభావం మొదటగా తల్లిదండ్రులు దగ్గరే నేర్చుకుంటారు.

iii. **తల్లిదండ్రుల ద్వారా విశ్వాస బోధన పద్దతులు :** పిల్లలు తమ జీవితాలలో విశ్వాస బోధన పద్ధతుల్ని అనేక విధాలుగా కలిగి జీవిస్తారు. ముందుగా ప్రార్థన అలవాటు చేయడం ఉదయం లేచిన వేంటనే, భోజనం ముందు, రాత్రి నిద్రపోయే ముందు పిల్లలతో కలిసి ప్రార్థించాలి.

తర్వాత బైబిల్ పఠనం. ప్రతి రోజు చిన్న బైబిల్ వచనాన్ని చదివి దాని అర్థాన్ని చెప్పడం. మరో పద్దతిగా మనం చూస్తే కథల ద్వారా భోదించడం నోవహు, యోసేపు, దావీదు, మరియమ్మ, యేసువంటి బైబిల్ కథల ద్వారా పిల్లలకు విశ్వాసాన్ని నేర్పడం మరియు అలాగే ఆచరణ ద్వారా చూపించడం. కష్టకాలంలో దేవుని మీద ఆధారపడటం, పేదలకు సహాయం చేయడం, సత్యం చెప్పడం వంటి పనులను పిల్లలముందు ఆచరించడం.

### 3. తల్లిదండ్రులు తమ పాత్ర నిర్వహిస్తే వచ్చే ఫలితాలు

i. పిల్లలు చిన్న వయసు నుండే దేవుని స్నేహితులుగా మారుతారు.

ii. మంచి, చెడు మద్య లేడాను సులభంగా గుర్తిస్తారు.

iii. జీవితంలో క్రమశిక్షణ, సత్యం, ప్రేమ, సేవాభావం పెరుగుతుంది.

iv. సమాజానికి ఆదర్శప్రాయమైన యువతగా ఎదుగుతారు.

## 4. పిల్లల విశ్వాస బోధనలో సంఘం భాద్యత

కుటుంబం అనేది పిల్లలు మొదటిగా దేవుని గురించి తెలుసుకునే చిన్న దేవాలయం మరియు సంఘం అనేది పిల్లల ఇతర క్రైస్తవులతో కలిసి దేవుని అనుభవాన్ని పంచుకునే పెద్ద దేవాలయం. ఈ రెండు వేదికలు కలిసి పని చేసినప్పుడు పిల్లల విశ్వాసం ఆ బలపడుతుంది. కుటుంబం మరియు సంఘం ఒకే లక్ష్యంతో పిల్లలను దేవుని దారిలో నడిపించాలి. పిల్లల విశ్వాస జీవితంలో సంఘం వహించే బాధ్యత అమోఘమైంది. (i) కతోలిక సంక్షేమ తరగతులను నిర్వహించడం, (ii) ఒకే లక్ష్యంవైపు దృష్టి సాధించడం, (iii) ప్రార్థనలో ఐక్యతను సాధింపచేయడం, (iv) పిల్లల శిక్షణలో భాగస్వామ్యం అవడం.

### 1. సమాజం – ఆదర్శ వాతావరణం

పిల్లలు విశ్వాస బోధన కేవలం కుటుంబ లేదా చర్చ్ బాధ్యత మాత్రమేకాదు. పిల్లలు చూసి నేర్చుకునే స్వభావం కలవారు. ఒక సమాజం సత్యం, న్యాయం, పరస్పర సహకారం, కరుణ, దైవభక్తితో నిండి ఉండే పిల్లలు కూడా ఆ విలువలు స్వీకరిస్తారు. సమాజంలో జరిగ ప్రార్థన సమావేశాలు, ఉత్సవాలు, జాతరలు పిల్లలకు కూడా ఆ విలువకు స్వీకరిస్తారు. అదే విధంగా అవి విశ్వాసపు ఆనందాన్ని చూపిస్తాయి. విశావసపు ఆచరాల సామూహికంగా పాటించబడి నప్పుడు, పిల్లల వాటి విలువను గాఢంగా గ్రహిస్తారు.

### 2. సమాజం – విశ్వాస సాక్ష్యదారులు

పిల్లలు ముందు సమాజంలోని పెద్దలు సాక్షదారులుగా ఉండాలి. వృద్ధులు ప్రార్థనలో నిబద్ధత చూపితే పిల్లల దానిని అనుకరిస్తారు. సామాజిక నాయకులు నిజాయితిలో న్యాయపూర్వకంగా వ్యవహరిస్తే అది పిల్లలలో దార్మిక విలువలకు పునాది వేస్తుంది. ప్రతి విశ్వాసి తన విశ్వాసాన్ని బహిరంగంగా, దైర్యంగా జీవించినపుడు పిల్లలకు అది ఒక జీవిత బోధన అవుతుంది.

### 3. సమాజం సేవా దృక్పదం

విశ్వాసం కేవలం మాటలతో కాక, కార్యాలలో కనిపించాలి. పిల్లలు

సమాజంలో జరిగే సేవా కార్యక్రమాల ద్వారా విశ్వాసాన్ని లోతుగా గ్రహిస్తారు. పేదలకు ఆహారం పెట్టడం, రోగులను పరామర్శించడం, పర్యావరం పరిరక్షణలో బాగస్వామ్యం కావడం ద్వారా పిల్లలు ప్రేమలో విశ్వాసం జీవిస్తారు. సమాజం మొత్తం ఒకే కుటుంబంలా పనిచేస్తే, పిల్లలకు చర్చ్ ఒక జీవితమైన క్రీస్తు శరీరంగా తెలుస్తుంది.

## 4. ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడం

కుటుంబం పిల్లలకు మొదటి గురువు, సంఘం రెండవ గురువు. ఇవి రెండు కలిసి పనిచేస్తే పిల్లల విశ్వాసం గట్టి పునాది మీద నిలుస్తుంది. కుటుంబం విత్తనం నాటుతుంది, సంఘం దానికి నీరు అందిస్తుంది. ఈ రెండింటి సహకారంతో పిల్లలు క్రీస్తు ప్రేమలో ఎదుగుతారు.

## పిల్లల విశ్వాస బోధనలో సమాజం బాద్యత

పిల్లల పెంపకంలో కుటుంబం, సంఘం మాత్రమే కాకుండా సమాజం కూడా చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఒక పిల్లవాడు ఏ వాతావరణంలో పెరగుతాడో ఆ వాతావరణం అతని/ఆమె ఆలోచనలు, నడవడి, విశ్వాస జీవనాన్ని ప్రభావితం చేస్తుంది. అలాగే సమాజం అనేది పెద్ద కుటుంబం లాంటిది. ఇందులో బంధువులు, పొరుగువారు, పాఠశాలలు, మీడియా, మిత్రులు ఇవన్నీ ఉంటాయి. వీరి ప్రభావం పిల్లలపై బలంగా ఉంటుంది. అందువల్ల సమాజం విశ్వాసాన్ని బలపరిచే వాతావరణాన్ని కల్పించాలి.

## 5. సమాజం పాత్ర ప్రాముఖ్యత

మనిషి జీవితం సామాజిక జీవితం. ఒక వ్యక్తి కుటుంబం విచారణ, పాఠశాల, స్నేహితులు మరియు విస్తృత సమాజంతో ముడిపడి వుంటుంది. ఈ సమాజం మన ఆలోచనలు, విలువలు, ప్రవర్తన, విశ్వాసంపై లోతైన ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా బాలుడు, బాలికల విశ్వాస బోధనలో సమాజం అత్యంత ప్రాముఖ్యత గల పాత్ర పోషిస్తుంది. కుటుంబం పునాది వేస్తే సమాజం ఆ విశ్వాసాన్ని నిలబెట్టి, పెంచి, ముందుకు నడిపించే శక్తిగా మారుతుంది.

విశ్వాసం కేవలం మతపరమైన ఆచారాలకు పరిమితం కాదు. అది

మానవీయ విలువలతో ముడిపడి వుంటుంది. సమాజ ఈ క్రింది విలువలను పిల్లలకు అందించాలి.

(i) సహాయ సహకారం, (ii) న్యాయం మరియు సత్యం, (iii) కరుణ, (iv) శాంతి.

**6. ఆధునిక సవాళ్ళను ఎదుర్కొవడంలో సహాయం**

నేటి కాలంలో పిల్లలు టెక్నాలజి, సోషల్ మీడియా వ్యసనాలవల్ల విశ్వాసంలో బలహీనతకు గురువుతున్నారు. ఆధునిక సవాళ్లు అనగా సోషల్ మీడియాలో దుష్ట భావం కలిగించే విషయాలను నిరోదించడం, పిల్లలకు సానుకూలమైన వినోద కార్యక్రమాలు ఇవ్వడం, మంచి పుస్తకాలు, ఆధ్యాత్మిక సాహిత్యం పరిచయం చేయడం, మానవ అక్రమ రవాణా మత్తు పదార్దాలు వినియోగం వంటి చెడు అలవాట్లు పై అవగాహన కల్పించడం.

**ముగింపు**

విశ్వాసం అనేది కేవలం మతపరమైన ఆచారాలు పద్దతులు మాత్రమేకాదు. అది మనిషి జీవితాన్ని మొత్తాన్ని తీర్చిదిద్దే ఆత్మీయ శక్తి. బాలుడు, బాలికలు చిన్న వయస్సులోనే విశ్వాసపు బీజం పొందితే వారు జీవితాంతం ఆ బీజాన్ని పెంచుకుని సమాజానికి ఆదర్శప్రాయులుగా నిలుస్తారు. అందుకే విశ్వాస బోధన అనేది భవిష్యత తరాలకు ఆధ్యాత్మిక బలమై, నైతిక దినాశిర్దేశమై నిలుస్తుంది. పిల్లలకు విశ్వాస బోధన అనేది తల్లిదండ్రుల నుండి మొదలవుతుంది. తల్లిదండ్రులు తమ మాటలతోనే కాదు, తమ ప్రవర్తనతోను విశ్వాసాన్ని చూపించాలి. తర్వాత పాఠశాలలు ముఖ్యంగా క్రైస్తవ విధ్యాసంస్థలు పిల్లలలో సద్గుణాలను, విశ్వాసాన్ని పెంపొందించడంలో ప్రత్యేకమైన పాత్ర పోషిస్తుంది. సమాజం పిల్లలకు అనుకులమైన వాతావరణం కల్పించక పోతే విశ్వాసం బోధన అసంపూర్ణంగా వుంటుంది (రోమీ 10:17). “అట్లయితే విశ్వాసము వినుట చేత కలుగును, వినుట క్రీస్తు వాక్యము చేత కలుగును”. అసలు మొట్ట మొదటి విశ్వాసం దేవుని నమ్ముటలోనే అనే వాక్యాన్ని జ్ఞాపకపరచుకుందాం పిల్లల విశ్వాసాన్ని పెంపొందిందాం.

దేవుడు మిమ్మును దీవించును గాక!

# 5. కౌమార దశ పిల్లలకు విశ్వాస బోధన

– బ్రదర్ కొమ్మెర పవన్

## ఉపోద్ఘాతం



విశ్వాసం అనేది ఒక గొప్పవరం. మరి విశ్వాసం అంటే ఏమిటి? పవిత్ర గ్రంథం ప్రకారం హెబ్రీ 11:1ని పరిశీలిస్తే ఇలా చెబుతుంది. "విశ్వసించుటయన, మనము నిరీక్షించు విషయముల యందు నిస్సందేహముగ ఉండుట, మనము చూడజాలని విషయములను గూర్చి నిశ్చయముగ ఉండుట". విశ్వాసము అనునది దశలుగ, వయస్సును బట్టి మారుతుంది. చిన్న పిల్లలకు ఉండే విశ్వాసం, పెద్దలకు వేరే రీతిలో ఉండవచ్చు, గురువులకు, మతపెద్దలకు ఉండే విశ్వాసం, యువతీ, యువకులకు వేరుగ ఉండవచ్చు. ఏదిఏమైన ప్రతి ఒక్కరికి విశ్వాస బోధన అత్యవసరం. క్రీస్తు ప్రభుని గూర్చి, శ్రీసభ గూర్చి, విశ్వాస సత్యాలను నేర్చుకోవడం, వాటి ప్రకారం జీవించడం చాలా అవసరం. అయితే కౌమరదళ పిల్లలకు విశ్వాస బోధన ఎలా చేయాలి? ఇదోక అంతు చిక్కని ప్రశ్న. ఎందుకంటే ఇటు యువతీ, యువకులు కారు, అటు చిన్న పిల్లలు కూడా కారు. 12 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు ఉన్న బాల, బాలికలు. జీవశాస్త్రం, మానసిక శాస్త్రం ప్రకారం ఈ వయస్సులో ఉన్న పిల్లలను చాల జాగ్రతగ వృద్ధి చెందే విధంగ వారిని కాపాడుకోవాలి అంటుంది. ఈ వయస్సులోనే వారి జీవితంలో అనేక మార్పులు చేసుకుంటాయి. వారి భౌతిక ఎదుగుదల, మానసిక ఎదుగుదల బావోద్వేగాలు, తెలివితేటలు, అధ్యాత్మికత మరియు వారి గుర్తింపును గూర్చి వారు ఎక్కువ అందోళన చెందుతుంటారు.

ఒకవైపు వారి స్నేహితులను, తోటివారిని, సామాజాన్ని అనుకరించలని, అనుసరించాలని తహతహలాడుతు ఉంటారు. వారు తమ జీవితాన్ని, విశ్వాసాన్ని, నైతికతను ప్రశిస్తు, సామాజిక మాద్యమాలకు, సంప్రదాయలకు, నూతన అవిష్కరనలకు అకర్షితులవుతుంటారు. ఇటువంటి సమయంలోని వారిని బాధ్యతయుతంగ విశ్వాసంలో, ప్రభుని అడుగుజాడల్లో నడిపించాలి. లేదంటే వారికి అర్థం అయ్యి కాని విశాయాలలో తమ జీవితాలను మీలితం చేసుకొని ప్రపంచిక జీవనశైలికి అలవాటు పడిపోతారు."కౌమార దశ అనునది" శ్రీసభకు మార్పుచెందే వయస్సే కాదు. ఇది బాల బాలికలు ఫలించు వయస్సు. వారికి ప్రత్యేకంగ, బాద్యతయుతంగా విశ్వాస బోధన, వారికి అనుసందనంగా అందించి నట్టైతే తప్పకుండ యువతి, యువకులుగ ఫలభరితులవుతారు. ఈ ఫలించే వయస్సులో క్రీస్తుతో వారికి ఎక్కువ ప్రేమ, విశ్వాస సంబంధం కలిగి ఉండాలి. ప్రతి ఒక్క బాల, బాలికను క్రీస్తు ప్రేమబంధంలో పెనవేసి పెంచాలి. ఒక్కసారి ప్రభుని ప్రేమను, ఆయనలోని సేవ గుణాన్ని, కారుణ్య హృదయాన్ని, సిలువ బలియాగాన్ని, ఉత్థాన కార్యన్ని, అర్థం చేసుకుంటే వారు పవిత్రతో ప్రబావితులు అవుతారు. "యేసుక్రీస్తు ప్రకటించటం వల్ల ఇతరులు ఆయనలో నమ్మకం కుదుర్చుకుంటారు. ఈ ప్రదానచర్య వల్ల క్రైస్తవ విశ్వాసం తరువాయి తరాలకు అందుతుంది. క్రైస్తవం ప్రారంభ దశ నుండి తోలినాటి శిష్యులు క్రీస్తును ప్రకటించాలన్నా తపనతో ఉన్నారు. "మేము చూసిన దాన్ని, విన్నదాన్ని ప్రజలకు చెప్పకుండా ఉండలేము". అంతేకాదు క్రీస్తుతో సన్నిహిత సంబంధం ఏర్పరుచుకొని, ఆందులో ఉన్న ఆనందాన్ని రుచి చూడవలసిందిగా ప్రతియుగానికి చెందిన ప్రజలను శిష్యులు అహ్వానించారు.

ఈ విధంగా విశ్వాస బోధనలో వారు బలపడితే తప్పకుండ విశ్వాసన్ని నలుమూలు చాటే సాదనాలుగ, శిష్యులుగ, మాద్యమాలగ, సైనికులుగ, సువార్తికులుగ మారగలరు. ఇక్కడే మనం ఇంకొక విషాయాన్ని మదిలో పదిలపరచుకోవాలి. అది ఏమిటంటే విశ్వాసాన్ని మాత్రమే కాకుండ, వారు కూడా విశ్వాసాన్ని అనుభవించే విధంగ వారిని తీర్చిదిద్దాలి. వారికి ఎదుగుతున్న వయస్సులో పరుగేడుతున్న ప్రపంచంలో, అంతరాయలు లేకుండ, అభివృద్ధి చెందుతున్న "ఇంటర్‌నెట్" ప్రపంచంలో వారికి నైతికత సైతం నెర్పించే బాధ్యత

శ్రీసభది. అలాగే మార్పుచెందుతున్న బాల బాలిక విషయాలను సైతం చర్చిస్తు వారికి కావాల్సిన తర్ఫిదును, విజ్ఞానాన్ని అందించాలి. కౌమర దశలో వారికి అనేక సందేహాలతో సతమతమౌతుంటారు, వారికి అధ్యాత్మికంగ తోడుగ ఉండు వారి ప్రశ్నలకు ఎంతో శాంతియుతంగ, ప్రేమపూర్వకంగ సమాదానమివ్వాలి. ఫలించు సమయంలో మనం వారికి అడ్డుగొడగ నిలవక ఎదుగుటుకు మన వంతు సహాయం చేయాలి. ఒక్కసారి విశ్వాసం వారిని కదిలించింది అంటే వారు దైవరాజ్య స్థాపనలో ముఖ్యపాత్ర పోషిస్తారు.

## పవిత్ర గ్రంథంలో దైవపిలుపు పొందిన బాల, బాలికలు

విశ్వాస పరమ రహస్యలను నేర్చుకొనుటకు, తెలుసుకొనుటకు, ప్రాథమిక గ్రంథం, బైబిలు గ్రంథము. పాత నిబంధన, నూతన నిబంధనను పరిశీలిస్తే ఎంతో మంది దైవపిలుపును, విశ్వాస రహస్యలను కౌమరదశలోనే పొందియున్నారు. వారి యొక్క జీవిత గాదలు, దైవ పిలుపు మనకు అదర్శం, వారి యొక్క జీవనశైలి, దైవం పట్ల భక్తిబావాలు, పరిపూర్ణమైన విశ్వాసము, నమ్మకము వారిని ప్రభునికి చేరువ చేసింది. రక్షణ సువార్త కార్యంలో యెదులుగ నిలబెట్టింది. దేవుడు వారిని పిలిచినప్పుడు వారిలో బలహీనతలు ఉన్నను, ప్రభునివైపు తమ జీవితాలను త్రిప్పారు, ప్రభుని పిలుపుకు అనుగుణంగా మలుచుకున్నారు, సంపూర్ణంగ సమర్పించుకున్నారు. వారిదైవ పిలుపుపొందుటకు, దైవకార్యన్ని సిద్దపడుటకు ముఖ్యకారణం, వారు విశ్వాసంలో పెరగడం, దేవునిపై దృష్టి నిలిపి జీవించడం. పాత, నూతన నిబంధనలో కౌమర దశలో దైవపిలుపు, అనుగ్రహం పొందిన కొందరి జీవితాలను పరిశీలిద్దాం.

1. యోసేపు : ఆది 37:2, తన సోదరులను, ఇశ్రాయేలును రక్షించుటకు ముందుగానే ఎన్నుకోబడ్డాడు. అప్పు ఆయన వయస్సు సుమారు 17 సంవత్సరాలు.
2. సమూవేలు : 1 సమూవేలు 3వ అధ్యాయము. స్వయన దేవునిచే పిలువబడ్డాడు. తన పిలుపును అర్థం చేసుకొనుటకు ఏలి ద్వారా నడిపింపబడ్డాడు. అప్పుడు ఆయన వయస్సు సుమారు 12 సంవత్సరాలు.

3. దావీదు: 1 సమూవేలు 16వ అధ్యాయము. దేవాది దేవుడు సమూవేలుకు దావీదును అభిషేకించమని అజ్ఞాపించారు. అప్పుడు ఆయన వయస్సు దాదాపుగ 15–17 సంవత్సరాలు.
4. యిర్మీయా: యిర్మీయా 1:4–10: దైవపిలుపును పొందినప్పుడు యిర్మీయా నేను బాలుడను అని తన బహినత వ్యక్తం చేశారు. ఆయనకు పిలుపు మాతృ గర్భముననే లభించినది. ప్రభువు ఆయనతో మాట్లాడినది ఆయన బాలుడిగ ఉన్నప్పుడు. సర్వశక్తిగల ప్రభువు తన చేయిచాచి యిర్మీయా నోటిని పవిత్ర పరిచారు. అప్పుడు ఆయన వయస్సు ఇంచుమించు 18 సంవత్సరాలు.
5. దానియేలు, హనన్యా, మిషాయేలు మరియు అజరియా: దానియేలు 1:3–6. వీరందరు దైవ ప్రణాళిక ప్రకారం, ముఖ్యముగా యూదామత ఆచారలను పాటించి, ఆన్యదైవలకు ప్రార్థించకుండ, ఇశ్రాయేలు నిజ దేవుని ఆరాధించారు. అప్పుడు వారి వయస్సు 15–18 సంవత్సరాలు.
6. మరియమాత: లూకా 1:26–38, దేవాది దేవుడు సర్వలోక సృష్టికర్త తన కుమారుని భువికి పంపటానికి, పరిశుద్ధ కన్య మరియమ్మను ఎన్నుకున్నారు. గాబ్రియేలు దేవదూత ద్వారా తన సమ్మతికి తెలియపరచి, ప్రభు దాసిరాలిగ నిలిచి, రక్షణ యాగంలో ముఖ్య పాత్ర పోసించారు. అప్పుడు వారి వయస్సు 15 సంవత్సరాలు.
7. అపోస్తులుడైన యోహాను: 12 మంది శిష్యులలో ఒకరు, అందరిలో చిన్నవారు. క్రీస్తు ప్రభు, తండ్రి రాజ్యస్థాపకై ఎనుకొనబడినప్పుడు ఆయన వయస్సు 17 నుండి 19 సంవత్సరాలు.
8. ఐదు రొట్టెలు, రెండు చేపల అద్భుతములో, తన ఆహరం ఇచ్చిన బాలుడు. యోహను 6:9: ప్రభువు ఆహారన్ని అద్భుతరీతిలో ఐదువల మందికి పంచుటకు తన దగ్గర ఉన్న ఆహారాన్ని త్యాగం చేశాడు బాలుడు. ప్రభుని అద్భుత చర్యలలో భాగం పొందాడు. అప్పుడు అ బాలుని వయస్సు 12–14 సంవత్సరాలు.

చాల వరకు మనం గమనించినట్లేతే దైవ పిలుపు పొందిన వారు బాల, బాలికలు. హిబ్రులో వారిని ప్రస్తవించినప్పుడు, అని అన్నారు. దానికి అర్థం బాలుడు, ఎవరైతే కౌమర దళలో ఉన్నారో వారిని ఈ విధంగ ప్రస్తావించారు. కొంతమందికి యువకులుగ, యువతులుగ పేర్కొన్నారు. దీనిని బట్టి మనం అర్థంచేసుకోగలం. పవిత్ర గ్రంథంలో ఈ విధంగ బాల, బాలికలుగ ఉన్నప్పుడు మత అచారలను అచారిస్తు, దైవ అజ్ఞాలు పాటిస్తు, తల్లిదండ్రులకు విధేయులుగ జీవించి మనకి సుమాతృకగా నిలిచారు. అందుకే ముందు చెప్పిన విధంగ బైబిలు గ్రంథము, ప్రాతమిక గ్రంథము మనము ఆధ్యాత్మికతను, పొందుటకు ముఖ్యమైన గ్రంథము. పైన పేర్కొన ప్రతి ఒక్క పాత్ర మన బాల, బాలికలకు ఉత్తేజాన్ని ఇస్తుంది.

## పరిశుద్ధులు, పునీతులు

బైబిలు గ్రంథంలో మనం ఎంతో మంది సాక్షి జీవితాన్ని చూశాము. ఇప్పుడు శ్రీసభలో పవిత్రంగ జీవించి, అతి చిన్న వయస్సులోనే దైవ పరమ రహస్యలను అర్థం చేసుకొని, తన కౌమర దశలో ప్రపంచికంగ జీవించకుండా పరలోకంలో ప్రభుని అరాదిస్తున్న కొంత మందిని పరిశీలిద్దాం.

1. **పునీత దొమినిక్ సావియె 1842–1857:** ఇయన పునీత డాన్ బొస్కొగారి విద్యార్థి తాను ఎంతో పవిత్రంగ, దివ్యసత్రప్రసాదం పట్ల భక్తి బావం కలిగి జీవించారు. పాపము చేయడం కన్న మరణించడం మేలు అని అనేవారు. 14 సంవత్సరాలు జీవించారు.
2. **పునీత మరియ గొరెట్టి 1890–1902:** తన యొక్క పరిశుద్ధ జీవితానికి, తనను హత్య చేసిన వారికి క్షమను ఒసగడం వారి యొక్క గుర్తింపుగ మారింది. ఎంతో మంది యువతీ, యువకులకు పరిశుద్ధ జీవితం యొక్క ఔనాత్యాన్ని తెలియపరిచింది. ఇవిడ 11 సంవత్సరాలే జీవించింది.
3. **పునీత జోష్ సాన్ చేజ్ దేమ్ రియో:** ఇయన యుద్దంలో క్రీస్తు ప్రభుని నిరకరించమంటే, నిరాకరించకుండ, ఆయన కోసమై ప్రాణాన్ని అర్పించారు. క్రీస్తు ప్రభు రారాజు, ఆయన ఎల్లప్పుడు జీవించువాడు అను నినాదం పలికి హతసాక్షిగ నిలచారు. వీరు 14 సంవత్సరాలే జీవించారు.

4. **పునీత అగ్నేసమ్మ:** కన్యకగ జీవించారు, పెళ్ళి చేసుకోవడం ఇష్టంలేకా, దానిని నిరాకరించి, తను క్రీస్తు ప్రభువు కొరకు తనను అర్పించుకొని, డైక్లెసెను హింసంలో మరణించింది. అగ్నేసమ్మ రోమునగరంలో, ప్రారంభ హింసలలో కన్యస్త్రీగ హతసాక్షిగ మరణించింది. వీరు 12-13 సంవత్సరాలు జీవించారు.

5. **దన్య కారా వికునా:** 1891-1904 చీకటిదేశం నుండి, తన తల్లి తప్పుడు జీవితం జీవిస్తుంటే తను మరుమనస్సు పొందలాని ఎంతో త్యాగం చేసి, పవిత్రమైన, భక్తిగల జీవితం జీవించి మరణించారు. అప్పుడు వారి వయస్సు 12 సంవత్సరాలు.

6. **పునీత కార్లో అకుటిస్:** 1991-2006 ఇటాలి దేశానికి చెందినివారు. మన కాలంలో, జన్మించి, పునితునిగ జీవించి, దివ్యసత్ర్పసాదం, మరియు అద్భుతాల పట్ల అమిత ప్రేమకలిగి, ఎంతో మందికి సామాజిక మాద్యామాల ద్వారా ప్రభుని ఎరుక పరిచారు. అతి చిన్న వయస్సులో, వెబ్‌సైట్ ద్వారా, దివ్యసత్ర్పసాద అద్భుతాలను పొందుపరిచి, అందరు చదివి భక్తిగ జీవించుటకు సహయపడ్డరు. విరిని సైబర్ అపోస్తల్ అఫ్ యూకరిస్ట్ అని బిరుదునిచ్చారు. వీరు జీవించినది 15 సంవత్సరాలు మాత్రమే.

## సత్యోపదేశం చేయుటకు వచ్చు అవరోదాలు

- బైబిలు నుండి మరియు శ్రీసభలోని ప్రముఖ్యమైన వ్యక్తులను అదర్శంగ తీసుకున్నాము. మరి, సత్యోపదేశం, నేటి కాలంలో బాల, బాలికలకు అందించుటకు వచ్చు కొన్ని అవరోదాలు తెలుసుకోవాలి.
- మొట్టమొదటగ సాంకేతికత, ఎప్పుడైతే మొదలైందో సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్, టి.వి మరియు ఇంటర్‌నెట్ ఆటలు, వీటిద్వారా చాలా వరకు తమ సమయన్ని దేవాలయనికి వచ్చుటకు వారు ఇష్టపడటం లేదు.
- మతము అనునది వారి చివరి ప్రాధన్యత అవ్వడం కూడా కారణము.
- వారి స్నేహితులకు, సినిమా హిరో, హిరోయిన్లను, అనుకరిస్తు, వారిని అదర్శంగ తీసుకుంటు, వారి ఏమిటి? వారి గుర్తింపు ఎమిటి? వారి

శారీరక మార్పులను, ఇతరులతో పోలుస్తు, మరిముఖ్యముగ వారి జీవితాన్ని నిర్దేరించుకొలేని కొన్ని పరిస్థతులు ఎదురౌతున్నాయి. నేటికాలంలో ఇదొక అంతు చిక్కని సమస్యగా మారింది.

- **కుటుంబాల విచ్ఛిన్నం:** ఎంతో మంది బాల, బాలికలకు కుటుంబసమస్యలు, వారికి మద్దతు లేక, వారి కుటుంబంలోని వారికే భక్తి, దైవభయం లేకుంటే ఏ విదంగ వారికి సత్యోపదేశం అర్థం అవుతుంది? వారు వినటానికి ఏ విధంగ ఇష్టపడతారు? విశ్వాసము అనునది కుటుంబం అందించునది, కటుంబం క్రీస్తును కేద్రంగ చేసుకొని జీవించాలి, లేనియెడల తరువాత తరము ప్రపంచ పోకడలకు బానిసలై, విశ్వాసాన్ని కోల్పోతారు.
- కొన్నిసార్లు శ్రీసభలో జరిగే కొన్ని అని వార్య కారణాలవల్ల కూడా బాల, బాలికలు సత్యోపదేశం నేర్చుకోటానికి అడ్డంకుగ మారుతుంది. ఉదా: గురువులు, కన్యా స్త్రీలు మంచి మాత్రుకగ జీవించనిచో, వారు ఎవరిని చూసినేర్చుకుంటారు?
- సత్రప్రసాదం అనునది క్రీస్తుని గూర్చి తెలియపరుస్తు వారి యొక్క ఆధ్యాత్మిక ఎదుగుదల గూర్చి ప్రస్తావిస్తు వారి ఎదుగుదలలో ప్రేమగ చూసుకోవాలి.
- సత్యోపదేశం వారి హృదయాలను మరియు భౌతిక దేహల ఎదుగుదలతో, నైతికతలో తోడ్పడినప్పుడు మాత్రమే ఎంతో గొప్పగ పనిచేస్తుంది. అలా కాకుండ వారికి ఇష్టం లేని వాటిని నేర్పిస్తు, కసురుకుంటే వారు తరగతులకు రాకుండ ఉంటారు.
- తప్పుత్రోవలో, అ సహజ సంభందాలతో నడుస్తుంటు, వారికి నిజమైన బందాలను గూర్చి వారికి అర్థం అయ్యే విధంగ నేర్పిస్తు, వారి ఎదుగుదలలో బాగంకావాలి. అలా కాకుండ కొట్టడం, తిట్టడం ద్వారా వారు మరింత మూర్ఖంగ ఉంటారు.
- నేటి కాలంలో కౌమారదశలో లింగ నిర్ధారణ గూర్చి తొందరపడటం, కొన్ని సమయల్లో లింగమార్పిడులకు పాల్పడటం, లింగ బేధం లేకుండ, ప్రేమించుకోవడం, ఇతర అసాంఘిక కార్యకలా పాలకు తోడ్పటంవలన, వారు శ్రీసభకు దూరమై విశ్వాస జీవితానికి స్వస్తి చెబుతున్నారు.

- పబ్లిక్ పాఠశాలలో చదివించడం వలన, కొన్నిసార్లు వారు చదువులకు పరిమితమై దేవాలయానికి రావాటానికి వెనకపడిపోతారు.
- పరుగుల ప్రపంచంలో, చదువులు, మార్కులు ముఖ్యమని దేవాలయంకన్నా, విశ్వాసం కన్నా ట్యూషనికి ప్రాధాన్యత ఇవ్వడం వలన బాలబాలికలుకు విశ్వాస బోధన అందదు.
- నేటి కాలంలో అందరు డబ్బులవైపు పరుగులు పెడుతు ప్రతిరోజు వారి పనులలో నిమగ్నమై పండుగలు, పబ్బాలు అన్ని ఆదివారం రోజే ఏర్పాటు చేసుకోవడం వలన తల్లిదండ్రులతో బాలబాలికలు వెళ్ళడం వలన వారికి ఎటువంటి సత్యోపదేశం అందదు.
- పాఠశాలలో ఒత్తిడి వలన, ఎక్కువ హోమ్‌వర్కు ఇవ్వడం వలన, ఆదివారం ఒక్కరోజే కదా, దైవభక్తికి దూరం కావడం కూడా కారణం.
- కొన్నిసార్లు విచారణ గురువులకు ఇష్టం లేక పోవడం, బాలబాలికలలో క్రమశిక్షణ లోపించండం వలన సత్యోపదేశం తీసివేయడం వలన వారి విశ్వాస వికాస పురోగతి ఆగిపోతుంది.
- దేవాలయంలో వారికి ప్రధాన్యత లేకపోవడం వలన, ఉత్సాసు చేయటానికి వచ్చినను, వారిని దూరం పెట్టడం, దివ్యగ్రంథ పఠనాలు చదవ నివ్వకపోవటం వలన వారు రావాటానికి అఇష్టపడతారు.
- శ్రీసభలో వారిని ప్రోత్సహించకపోవడం వలన, వారిని శ్రీసభ అర్థం చేసుకోవటం లేదని, ప్రాధాన్యత లేదని విశ్వాస బోధనకు మెగ్గుచూపడం లేదు.

## సత్యోపదేశం ఫలభరితం చేయు విషయాలు

- ముందుగ బాల బాలికలను ప్రేమతో ఆహ్వానించి వారికి కథల ద్వారా, పాటల ద్వారా, నృత్యాల ద్వారా పాఠలను ప్రారంబించాలి.
- వారు ప్రేమింపబడుతున్నారన్న విషయం వారికి అర్థం కావాలి, అలాగే వారికి ఎక్కువ ఆంక్షలు, నియమాలు పెట్టకూడదు.
- స్నేహపూర్వకమైన బందం కలిగి, వారికి తెలియని విషయాలు నేర్పిస్తు, తప్పు త్రోవలను సరిచేస్తు, ప్రేమగ మెలగాలి.

- విశ్వాస బోధన పాఠాలు, అందరు ఆనందంతో నేర్చుకునే విధంగ ఉండాలి.
- కాలం మారింది, బాల బాలికలు సైతం సాంకేతికతకు అలవాటు పడ్డారు. దానికి అనుగుణంగా గొప్పగ ఇంటర్నెట్ను, యూట్యూబును, ఇన్స్టాగ్రామ్ను, మరి ఇతర అనేక మాద్యమాల ద్వారా క్రీస్తును, విశ్వాసమును వారికి పరిచయం చేయాలి.
- విశ్వాస సిద్ధాంతాలు, బైబిల్ గ్రంథంలోని జీవిత గాదలు కేవలం వారి శ్రవనాలకే కాదు, వారు భౌతికంగా, ఆధ్యాత్మికంగా వారిలో లినం కావాలి, అనుభవించే విధంగ వారికి నేర్పించాలి.
- వారికి సిద్దాంతాలు, ప్రార్థనలు నేర్పించడమే కాదు, సేవనిరతితో జీవించే గురువులను, కన్యస్త్రీలను, గొప్ప విశ్వాస కుటుంబలను, ఉపదేశులను, ఉపదేశకురాలను, గూర్చి చెబుతు వారు కుడా మంచిగ జీవించి, ప్రభుని ప్రేమను, సేవను అందరికి అందించాలని నేర్పించాలి.
- తల్లిదండ్రులు ముఖ్యపాత్ర పోషిస్తు, వారిని చిన్న చిన్న ప్రార్థనలు, పాటలు, కీర్తనలు నేర్పిస్తు, వారు విశ్వాసంలో ఎదుగుటకు తోడ్పడుతు, వారి అభివృద్ధికి మంచిగ మెరుగు పడుటకు ఇష్టమైన బహుమతులు ప్రధానం చేయడం వలన వారు కూడా ఉత్సాహంగ నేర్చుకుంటారు.
- విశ్వాస బోధనలో తల్లిదండ్రులు మెట్టమెదటగ వారికి మంచి ఉదాహరణగా ఉండాలి. మిమ్మల్ని చూసి మీ పిల్లలు దేవునిపై ఆధారపడటం, నమ్మకం ఉంచటం నేర్చుకుంటారు.
- క్రైస్తవ పాఠశాలల్లో చేర్పించడం వలన కొంతమెరకు, విశ్వాసంలో ఎదుగుటకు దోహదపడుతుంది. పాఠశాలలోని గురువులు, కన్యస్త్రీలు వారికి సత్యోపదేశం చేయుటకు సమయాన్ని కేటయిస్తారు.
- విచారణ గురువులు ఉత్సాహంతో వారికి తరగతులు నిర్వహిస్తు, వారిని అన్ని కార్యక్రమాలలో ప్రోత్సహించాలి. వారికి ప్రార్థనలు, దివ్యసంస్కరాలు, విశ్వాస బోధన చేస్తు, వారిని ఐక్యతలో పెంచాలి. కుదిరినప్పుడు వారికి ఇష్టమైన సందర్శన స్థలలాకు తీసుకొనిపోవడం, వారి ఎదుగుదలకు ఉపయోగపడుతుంది.

- విచారణ తరుపున ఆటపాటలు, బైబిల్ క్విజ్, తదితర కార్యక్రమాల వల్ల వారు సామాజికంగ, తెలివితేటలలో ఎదుగుతు దేవాలయం పట్ల ప్రేమ, బాధ్యత కలిగి ఉంటారు.
- దేవాలయంలో వారికి ముఖ్య పాత్ర ఉందని, వారందరు కూడా దేవాలయంలో బాగమని వారికి అర్థం అయ్యేరితిలో వారిని చెరదియాలి.
- కేవలం విశ్వాస బోధనే ధ్యేయం కాకుండ బౌతిక ఎదుగుదలలో, బావాద్వేగాలలో వారికి సరైన నిర్ణయాలు ఇవ్వడం వలన, దైవసృష్టి కార్యం అర్థమయ్యే విధంగ చెప్పిన యెడల విశ్వాస బోధన ఫలభరితం అవుతుంది.

## సత్యోపదేశం అందించు పద్దతులు

- దివ్యగ్రంథ పఠణాలను, బైబిలును బోమ్మల ద్వారా, దృశ్యముల ద్వారా, కళల ద్వారా సజీవంగ, సుందరంగ అందించాలి.
- డిజిటల్ సాంకేతిక ద్వారా సువార్తను, విశ్వాసమును ప్రకటించాలి.
- నేర్చుకున్న, పొందిన విశ్వాస అనుభవాన్ని విద్యార్థి నుండి మరియెక విధ్యార్థికి అందించే విధాంగ తర్ఫిదు నివ్వాలి. సమవయస్కుల సంబాషణ చాలా త్వరగ అర్థం అవుతుంది. ఎక్కువగ, అసక్తికరంగ నేర్చుకుంటారు.
- వడకాలు, ప్రార్థన కూడికలు, సంఘ కార్యక్రమాలు, ప్రార్తన విహర యాత్రలు విటివలన విశ్వాస బోధన మెరుగుపడి, శ్రీసభ పట్ల కూడా అసక్తిగ, భక్తిగ మెలుగుటకు అస్కారాలున్నాయి.
- చిన్న బృందాలుగ, విశ్వాసం గూర్చి ప్రశ్నలు, జవాబులు వేసుకుంటు నేర్చుకుంటారు.
- విశ్వాస బోధన, సేవాకార్యక్రమాలు చేయిస్తు వాటి ద్వారా ఏమి నేర్చుకున్నారు. ఎటువంటి విలువలు అలవరచుకున్నారు అని నేర్పించగలము.
- దివ్యబలిపూజలో, దైవార్చన సంగీతంలో, ఉత్తాసు సేవలలో వారిని ముందుండి నడిపించాలి.
- దివ్యసంస్కారాలను లోతుగ చేబుతు, వాటి అంతర్ధాలను ఉదాహరణలతో బోధించాలి.

- ఆటలు నేర్పుతు మంచి, చెడు, బోదించాలి.

## బోధన పరమైన సూత్రాలు

- క్రీస్తు ప్రభువును, విశ్వాసమును, పవిత్ర గ్రంథమును వారి ప్రపంచంలోనికి తీసుకొని వెళ్ళాలి.

  ఉదా: సాంప్రదాయాలు, సంగీతం, సాంకేతికత, స్నేహలు, కలిమిలేములు.
- ఒకేరోజు అన్ని నేర్పించుటకు తోందరపడకండి. విశ్వాసము అంచలు అంచలుగా వారిలో అభివృద్ధి చేందాలి.
- వారి ఎదుగుదలను బట్టి వారికి నైతికత, బావోద్వేగాలు, తెలివితేటలు, నైపున్యాలు నేర్పించాలి.
- వారి మెదడులో సిద్దాంతాలు ఎక్కించకుండ, క్రీస్తులో ఎదిగే అవకాశాలు కల్పించాలి.
- కౌమార దశలోని బాలబాలికలు ఎక్కువగ వినటం కన్న, పనిరూపకంగ నేర్పించటం వలన నేర్చుకుంటారు.
- వారికి విశ్వాసంగూర్చి సమాచారం కాదు, పరిణితి మార్పు చేందే విధంగ మలచాలి.
- ఆరాధనలు, ప్రార్ధనలు, వాక్యమును, స్వతహగ చేయుటకు అవకాశాలు కల్పించాలి.
- శ్రీసభను వారు తమ "ఇల్లులా" బావించాలి. వారికి ప్రాధ్యానత మరియు వారు బాగము అనే విదముగా మెలగాలి.
- వారి ప్రశ్నలను, హవా బావాలను, సృజనాత్మకతను అభినందించండి.
- వారి స్వేచ్ఛను గౌరవిస్తు, వారి సందేహలకు సమాధానాలు ఇవ్వాలి.
- విశ్వాసము మరియు క్రియలను గూర్చి నేర్పించాలి.

## కుటుంబాల ప్రార్థన

బిడ్డలకు విద్యా బుద్దుల శిక్షణలో తల్లిదండ్రుల పాత్ర ఎంత ముఖ్యమైనదంటే దానికి సమానమైన ప్రత్యామ్నాయం మరోకటి లేదు. తమ బిడ్డలకు విద్యాబుద్ధులు

నేర్పడం తల్లిదండ్రులకున్న ముఖ్యమైన మౌళిక హక్కు, బాద్యత ఈ రెంటిని మరోకరికి బదలీ చేయడం. ఎంతమాత్రం వీలుపడదు (CCC 2221) మరియు (CCC 2222–2223).

- బాలబాలికలు ముందుగ తమ తల్లిదండ్రులను అనుసరిస్తారు, వారి ప్రార్థనలు, క్షమగుణాలు, సేవ తత్వం, క్రైస్తవ విలువలు. వారి తల్లిదండ్రులు మౌన కదలికలు, వారి విశ్వాస బోధనకు పునాదులు వేస్తాయి. వారి నడవడిక వారి మాటలకన్న ఎక్కువగా బాలబాలికలను ప్రభావితం చేస్తాయి.
- కుటుంబ ప్రార్థన మరియు దివ్యసంస్కారాలు బాలిబాలికలను అనుదినం దివ్యబలిపూజలో, కుటుంబ జపమాల ప్రార్థనలు, దివ్యగ్రంథ పారాయణం, తరచు పాపసంకీర్తనలకు తీసుకొని వెళ్ళడం, ప్రభుని కనుగొనే మార్గలు నేర్పడం వలన వారు ఎంతో అధ్యాత్మికముగ ప్రభునిలో ఫలించేదరు.
- కౌమార దశలో వారి సమస్యలను సున్నితమైన మనస్సుతో ఆలకిస్తు, వారి ప్రశ్నలకు సమాధానలు ఇస్తు విశ్వాసంలో ఎదగనివ్వాలి.
- నైతికమైన విలువలను, స్వతహాగ ఎంపిక చేసుకోవడం నేర్పించాలి, స్వేచ్ఛను దేవుని ప్రేమలో ఎదిగే విధంగ బాద్యతయుతంగ ఉపయోగించడం నేర్పించాలి.

ఈ విధంగ అనేక విధాలుగ సతమతమౌతున్న వారిని ఆప్యాయంగ చేరదీసి వారి ఆలోచనలను సరిచేస్తు, ప్రభుని మార్గంలో నడిపించడం తల్లిదండ్రుల బాధ్యత. తల్లిదండ్రుల పాత్ర బాధ్యతతో కూడుకున్నది. చదువులలో వారిని ప్రోత్సహిస్తు, విశ్వాసంలో వెనకబడితే వారు దేవుని యొక్క స్పర్శను కోల్పోతారు. వారికి ప్రాపంచిక ఎదుగుదల ఎంత అవసరమో ఆధ్యాత్మిక ఎదుగుదల అంతకన్న అవసరం. శ్రీసభకు భవిష్యత్తు బాలబాలికలు. వారికి పరిపూర్ణంగ తర్ఫీదు నిచ్చె బాధ్యత తల్లిదండ్రులది. మరి దీనిని దృష్టిలో పెట్టుకొని, మీ బిడ్డలకు ప్రభునిలో ఎదిగే అవకాశాలు ఇస్తారని అశిస్తున్నాను.

**విచారణ పాత్ర**

- సంఘముగ, విచారణలోని బాలబాలికలను ముందుకు నడిపే బాధ్యత విచారణ మరియు కాపరిది.

- విశ్వాసంలో వారి బుడి బుడి అడుగులను, ఎదుగుదలను సంతోషంగ చూస్తు, వారు ఇంకా ఎక్కువగ పరిణతి చేందే సదుపాయాలు కల్పించాలి.
- విశ్వాస బోధన కార్యక్రమలు ఆదివారం విశ్వాస బోధన పాఠాలను నిర్వహిస్తు, బాల బాలికలను సంఘాలుగా చేసి, పద్దతిగ శ్రీసభ సత్యాలను, సుత్రాలను నేర్చుకునే విదంగ వారిని నడిపించాలి.
- వారి ఆధ్యాత్మిక ఎదుగుదలకై దివ్యబలిపూజలు, అధ్యాత్మిక వడకాలు, ఆరాదనలు, సేవకార్యక్రమాలు, నడిపిస్తు లోతుగ ప్రభుని ప్రేమను ఎరిగేలా తీర్చిదిద్దాలి.
- వారికి పాఠలు నేర్చుకునే వారి యొక్క ప్రత్యేక పిలుపును తెలుసుకొనే మార్గదర్శకంగ నిలబడాలి.
- వారికి సేవచేయడం నేర్పించాలి. ముఖ్యముగ, పూజలో పాటలు పాడటం, విచారణలో శ్రమదానం చేయడం, ఉత్తాసు వేయడం, ప్రపంచానికి విశ్వాసాన్ని చాటిచెప్పువారిగ వారిని తిర్చిదిద్దాలి.

**ముగింపు**

చిన్నబిడ్డలను నా యెద్దకు రానిండు, వారిని అటంక పరపకుడు, ఏలయన అట్టివారిది దేవుని రాజ్యము (మార్కు 10:14). "నన్ను విశ్వసించు ఈ చిన్నవారిలో ఏ ఒక్కడైన పాపి అగుటకు కారకుడగుటకంటే, అట్టివాడు తన మెడకు పెద్దతిరుగటిరాయి కట్టబడి సముద్రములో పడద్రోయబడుట వానికి మేలు (మార్కు 9:42).

కనుక బాల బాలికల విశ్వాస ప్రయాణం, అభివృద్ధి, ఎదుగుదల మనకు ఎంతో అవసరం కాలాలు మారాయి, తరాలు మరాయి అని గారాభంచేస్తు వారి విశ్వాస జీవితానికి అడ్డుగ నిలవకండి. కొన్ని సార్లు ప్రేమ పనిచేయకుంటే రెండు మందలింపు దెబ్బలు వారికి ఎంతో మేలు చేస్తుంది. వారి భవిష్యత్తులో క్రీస్తు అనబడు అందమైన భవనం, ఉండలంటే విశ్వాస బోధన అనే పునాది చాలా అవసరం. అది ఎంత బలంగ ఉంటుందో. అంత బలంగ సాతాను పోకడలను, శోధనలను తట్టుకొనగలరు. కనుక వారిని ఆనందంతో ప్రోత్సహిద్దాం, అద్భుతంగ తీర్చిదిద్దాదాం.

# 6. యువతీ యువకులకు విశ్వాస బోధన

– బ్రదర్ గుత్తుల ప్రేమ్ కుమార్

## ఉపోద్ఘాతము



యువతీ యువకుల విశ్వాస బోధన అంటే యువతి యువకులకు క్రైస్తవ విశ్వాసాన్ని పరిచయం చేసి, దాన్ని లోతుగా అర్థం చేసుకునేలా మార్గదర్శనం చేయడం. దీన్ని సాధారణంగా కేటెకిసిస్ (Catechesis) అని కూడా అంటారు.

యువతీ యువకుల విశ్వాస బోధన అనేది వారి జీవితానికి బలమైన పునాది. ఎందుకంటే యువత అనేది జీవితంలో అత్యంత ముఖ్యమైన దశ. ఈ దశలో తీసుకునే నిర్ణయాలు, అలవాట్లు, మార్గదర్శనం వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి.

నేటి యువత లోకాసులకు దగ్గరగా, దైవ మార్గానికి దూరంగా పాపపూరితమైన కార్యాలతో విచ్చలవిడిగా జీవితాన్ని జీవిస్తూ తమ జీవితాన్ని పాడు చేసుకుంటున్నారు. ఎంతో విలువైన తమ జీవితాలను అర్థరహితంగా మార్చుకుంటున్నారు. అసత్య మార్గంలో నడుస్తున్నారు. వారి వారి క్రియల ఫలితంగా దుఃఖములో వేదనతో కన్నీరుతో వారి జీవితాలను వారి చేతులారా పాడు చేసుకుంటున్నారు. తద్వారా ఆత్మహత్యలకు లోను అవుతున్నారు.

## యువతీ యువకుల విశ్వాసం బోధన

ఏది మంచి, ఏది చెడు, ఏది ప్రేమ, ఏది నిజమైన స్నేహం, ఏది సరైన ధ్రువ, ఏది సత్యం, ఏది గమ్యం అనేది తెలియజెప్పాలి. ఎందుకంటే చెడునే మంచిగా, ద్వేషాన్ని ప్రేమగా, శత్రుత్వాన్ని మనో స్నేహంగా, అసత్యమును

సత్యముగ, గమ్యం లేని జీవితానికి, తప్పుడు అడుగులు వేస్తుంది నేటి యువత. కొంత కష్టం వచ్చినా తట్టుకోలేరు నష్టం వచ్చినా సహించలేరు. జీవిత సత్యాన్ని గుర్తించలేరు దైవ ప్రణాళికను అర్థం చేసుకోలేరు దేవుని మార్గంలో నడిపే బోధనే ఈ యువతీ యువకుల విశ్వాస బోధన.

## యువత ఎదుర్కొంటున్న సమస్యలు

### 1. సోషల్ మీడియా ప్రభావం

సోషల్ మీడియా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటివి) యువత జీవితంలో భారీ పాత్ర పోషిస్తున్నాయి.

సెల్ఫీలు, లైక్స్, ఫాలోవర్స్ కోసం నేటి యువత తహతహలాడుతుంది. నిజమైన మానవ సంబంధాలు, నైతిక విలువలు, సత్యబోధనలు మర్చిపోవడం జరుగుతుంది. వీడియో గేమ్స్, బెట్టింగ్ గేమ్స్ మరియు సమయం దుర్వినియోగం చేస్తూ చదువును తన పనులను కుటుంబ బాధ్యతలను పక్కనపెట్టి సెల్ఫోన్లోకంలో మునిగిపోతున్న నేటి యువత.

### 2. మద్యం, డ్రగ్స్

త్రాగుడుకు మరియు న్ డ్రగ్స్‌కు లోనై కుటుంబ జీవితానికి దూరంగా జీవిస్తున్నారు. మద్యం తాగిన తర్వాత వారు ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. మద్యం మత్తులో, సొంత తల్లితండ్రులను కూడా తిట్టి కొట్టి డబ్బులు కై వారిని హింసిస్తున్నారు. డ్రగ్స్ మైకంలో అతి పవిత్రమైన తమ శరీరాలను కూడా అమ్ముకునే దౌర్భాగ్య స్థితిలో నేటి యువత ఉంది.

మద్యం డ్రగ్స్ వల్ల, ఒంటరితనముతో ఒత్తిడి పెరుగుతుంది. తమ అలవాటును మానుకోలేక, సాధారణ స్థితికి రావాలని ప్రయత్నించుకున్నప్పటికీ బయటకు రాలేక కృంగిపోయి ఆత్మహత్యలకు లోనవుతున్నారు.

### 3. కుటుంబ సమస్యలు

కుటుంబ సమస్యలు యువత జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తల్లిదండ్రుల మధ్య గొడవలు, విడాకులు, ప్రేమలో లోపం యువతలో అస్థిరతను పెంచుతున్నాయి. ఇలాంటి వాతావరణంలో పెరిగిన వారు, ఒంటరితనంతో బాధపడుతూ బయట స్నేహితులలో లేదా సోషల్ మీడియాలో ఆనందం

వెతుకుతున్నారు. ఆర్థిక సమస్యలు, పేదరికం, అప్పులు వారి విద్యను అడ్డుకుంటున్నాయి. తల్లిదండ్రులు సమయం కేటాయించకపోవడం వల్ల యువతలో నిరాశ, కోపం పెరుగుతోంది. కొందరు తల్లిదండ్రులు చెడు అలవాట్లలో ఉండడం పిల్లలకూ దారి తప్పిస్తుంది. అందువల్ల కుటుంబ వాతావరణం ఆరోగ్యకరంగా, ప్రేమతో నిండి ఉండడం యువతకు అత్యంత అవసరం.

**4. ఆధ్యాత్మిక నిర్లక్ష్యం**

దేవుని మార్గం పట్ల ఆసక్తి తగ్గిపోతోంది. సుఖాల కోసం పరుగులు తీస్తూ, సత్య విశ్వాసం నుండి దూరమవుతున్నారు.

అడ్డంకులు ఉన్నప్పటికీ యువతను ఎలా సరైన మార్గంలో నడిపించాలి?

నేటి యువత అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు 'సోషల్ మీడియా ప్రభావం, చెడు అలవాట్లు, మద్యం, డ్రగ్స్, ఒత్తిడి, కుటుంబ సంబంధాల్లో లోపాలు మొదలైనవి. అయినప్పటికీ, యువతను విశ్వాస మార్గంలో నడిపించడం మన బాధ్యత.

**1) తల్లిదండ్రుల పాత్ర**

తల్లిదండ్రులే మొదటి గురువులు కాబట్టి వారు తమ కుమారులు, కుమార్తెలకు ఏది మంచో, ఏది చెడో తెలియజేసే విచక్షణ జ్ఞానాన్ని బోధించాలి. వారు నిరంతరం తోడునీడగా నిలిచి, అన్ని విషయాలలో సహాయం చేస్తూ సరైన మార్గంలో నడిపించాలి. పిల్లలు తప్పులు చేసినప్పుడు వాటిని ప్రేమతో సరిదిద్దాలి, ఓటములను ఎదుర్కొన్నప్పుడు ప్రోత్సహించాలి. ఇలా ఎల్లప్పుడూ పిల్లలకు తోడుగా ఉండటం, మంచి బోధన ఇవ్వడం తల్లిదండ్రుల గొప్ప బాధ్యత.

**2) సాంకేతిక మరియు సోషల్ మీడియా సద్వినియోగం చేసుకోవడం**

నేటి యువతకు అతి ముఖ్యంగా నేర్పించవలసినటువంటి సాంకేతికతను మరియు సోషల్ మీడియాను మంచి పనులకు వినియోగించడానికి వారికి మంచి అవగాహన కల్పించాలి.

సోషల్ మీడియా ఆధారంగా చేసుకొని దాని ద్వారా దేవుని సువార్తను ఇంకా నలుగురికి చాటేలా అందరికీ అర్థమయ్యే విధంగా కథల ద్వారా పాటల ద్వారా, రిలీజ్ ద్వారా, అర్థమయ్యే విధంగా సరైన మార్గంలో సోషల్ మీడియాను వినియోగించుకుంటూ ప్రేరేపించవచ్చును.

## 3) పునీతుల స్ఫూర్తి

మన నేటి యువతరానికి ఒక గొప్ప స్ఫూర్తి పునీత కార్లో ఆక్యూటిస్ గారు. ఆయన సోషల్ మీడియాను దుర్వినియోగం చేయకుండా, సద్వినియోగం చేసుకుంటూ దేవుని సువార్తను ప్రపంచానికి తెలియజేశారు. చిన్న వయసులోనే పరిశుద్ధ జీవితాన్ని గడిపి, యేసుతో మమకార సంబంధాన్ని కలిగి జీవించారు. ఇదే మనం నేటి యువతరానికి నేర్పించవలసిన స్ఫూర్తి 'టెక్నాలజీని మంచి పనులకు ఉపయోగించి, విశ్వాసంలో ఎదగడం.

పునీత అసిస్సిపుర ఫ్రాన్సిస్ గారు, యువతకు ఒక గొప్ప ఆదర్శం. ఆయన తన యౌవనంలోనే దేవుని పిలుపును ఆలకించి ధనం, ఆస్తి, సుఖసౌకర్యాలను వదిలి, భౌతిక సంపద కంటే ఆత్మీయ సంపద గొప్పదని చూపించాడు. ఆయన శాంతి, ప్రేమ, వినయం గల మనిషిగా సమాజానికి మార్గదర్శకుడయ్యాడు. పేదలు, రోగులు, బలహీనులను సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందుండేవాడు. ప్రకృతిని దేవుని సృష్టిగా గౌరవించి ప్రతి జీవిని ప్రేమించాడు. ఆయన జీవితం నేటి యువతకు ఒక మార్గదర్శకమూ, ప్రేరణగానూ నిలుస్తుంది.

## 4) యువతి యువకులను ప్రార్థనలో బలపరచడం

దేవునితో వ్యక్తిగత సంబంధం ఏర్పరుచుకోవడం, ఆయన కృపపై ఆధారపడడం. ప్రార్థన జీవితం ఎటువంటి బాధనేనా శోధన నైనా జయించవచ్చు. మన విశ్వాసంలో దృఢంగా ఉండాలి అంటే అది కేవలం ప్రార్ధన తోనే మనకు సాధ్యమవుతుంది. ప్రార్ధన మనకు దేవునికి మధ్య ఒక వారధిగా పని చేస్తుంది. ప్రార్థన ద్వారా మనము దైవసహాయాన్ని కోరుతున్నాం అంటే నేను వేసే ప్రతి ఒక్క అడుగులో, ప్రతి పనిలో, దేవుని యొక్క తోడ్పాటును, సహాయమును నా జీవితంలో దేవుని యొక్క ప్రణాళికను చేయడానికి వినయంగా ప్రార్థించడం.

మోషేను ఇశ్రాయేలు ప్రజలు ఐగుప్తు దేశము నుండి మా మేల తోడుకుని వచ్చేది మమ్మల్ని చంపుటకా అని నిందించినప్పుడు మోషే ఆ బాధను ప్రభువునకు సమర్పించుకుంటూ ప్రార్థన (నిర్గమ 32:11-14) ద్వారా ఇంకా ఎన్నో సమస్యలను ఎదుర్కొని ఒక మంచి గొప్ప నాయకుడుగా ఇశ్రాయేలు ముందుకు నడిపించగలిగాడు.

అన్నా తనకు సంతానం లేదని మిక్కిలి చింతించు వేదనతో ప్రభువుని సన్నిధిలో మోకరించి కన్నీటి ప్రార్థన చేయగా ఆమె వేడుకోలును ప్రభువు ఆలకించి తనకు సంతాన భాగ్యాన్ని కలిగించాడు.

సుంకరి అల్లంత దూరంలో నేను పాపిని నా పాపాలు క్షమించు ప్రభువా నీ ఆలయంలో ప్రవేశించడానికి నేను యోగ్యును కాను అని తన పాపాలకు ప్రాయశ్చిత్తం కోసం ప్రార్థించగ (లూకా 18:13-14). ప్రభువు ఆ సుంకర యొక్క ప్రార్ధనను ఆలకించడ ఇదే మనం నేటి యువతరానికి మనం నేర్పించవలసిన సత్యం ప్రార్ధన ఒక్క ఆయుధం అది ఒక శక్తి ప్రార్ధనతో మనం దేనినన్నా సాధించగలం దేనినన్నా చేయగల ఎందుకంటే ప్రభువు మనకు తోడుగా నీడగా కొండంత అండగా నిలబడతాడు కాబట్టి యువతరానికి ఇదే మనం అందించవలసినటువంటి ఒక గొప్ప సత్యం అదే ప్రార్థనలో ఉన్న శక్తి.

**5) విశ్వాసంలో దృఢత**

ఒక చిన్న బాలుడికి లేక బాలికకు తన తల్లిదండ్రులపై అచంచలమైన విశ్వాసం తనకు ఎంత కష్టమొచ్చినా బాధ వచ్చినా మా అమ్మానాన్న నాకు తోడు నీడగా ఉండి నాకు సహాయం చేస్తారు అని దృఢవిశ్వాసం చిన్నపిల్లల్లో మనం చూడవచ్చు. దేవుని పట్ల మన విశ్వాసం కూడా ఇలానే ఉండాలి. నాకు ఏ కష్టం కలిగినా ఎంత పెద్ద సమస్య ఎదురైనా ఎలాంటి పరిస్థితులు ఎదురైనా దేవుని యందు విశ్వాసం కలిగి జీవించడం.

పేతురు ప్రభువుని మీద విశ్వాసముతో ముందుకి నడిచినప్పుడు సముద్రముపై నడవగలిగాడు. కానీ ఎప్పుడైతే తన విశ్వాసాన్ని కోల్పోయాడో అప్పుడు మునగడం మొదలు పెట్టాడు (మత్తయి 14:28-31).

18 సంవత్సరాల రక్తస్రావంతో బాధపడుతున్న స్త్రీ ప్రభువుని అంగిని

తాకిన నేను స్వస్థత పొందగలను అని ప్రభు పై విశ్వాసం ఆమెను స్వస్థత పరిచెను (మార్కు 5:25-34).

యోబు ఒకసారిగా తన జీవితం మొత్తం చల్లా చెదిరిపోయిన, తన ఐశ్వర్యము, పేరు, సర్వస్వం కోల్పోయి అనారోగ్యంతో దీనస్థితిలో ఉన్న, దేవుని యందు యోబు విశ్వాసము కోల్పోలేదు. యోబు తన జీవితంలో కోల్పోయినవి మళ్లీ రెట్టింపు పొందాడు (యోబు 1:21-22; యోబు 42:10).

నిజమే కష్టాలు వేదనలు వస్తాయి. నిజంగా దేవుడు ఉంటే ఎందుకు ఇన్ని బాధలు ఎందుకు ఇన్ని ఇబ్బందులు ఎందుకు అవమానాలు ఎంత మీరు మంచి చేసిన చెడు సంభవిస్తుంది అన్న ప్రశ్నలకు ఒకే ఒక్క సమాధానం దేవుని ప్రణాళిక ఆయన ప్రణాళికకు మనం విశ్వాసంతో ఆయన నా కష్టాల్లో నా బాధలు తోడునీడగా ఉంటాడని దృడ అచంచలమైన విశ్వాసం మనలను ముందుకు నడిపిస్తుంది. అదే నేటి యువతకు తెలియజేయవలసిన విశ్వాసం. తద్వారా వారి జీవితాలు విశ్వాస బాటలో దేవుని యొక్క అడుగుజాడల్లో నమ్మకం ఆయనే సర్వస్వం ఆయనే మార్గ చూపరి ఆయనే నిజమైన రక్షణ ఉంది అని తెలుసుకోవాలి నేటి యువత.

## 6) సేవలో సాక్ష్యం

మానవసేవయే మాధవసేవ అన్నారు మదర్ తెరేసా గారు. సేవా గుణం లేకుండా మనకు ఎంత విశ్వాసం ఉన్నా నిరంతరం ప్రార్థిస్తున్నా సేవాగుణము, ప్రేమా గుణము మనలో లేనప్పుడు ఆ విశ్వాసము ఆ ప్రార్ధన వ్యర్ధమే అందుకే పరిశుద్ధ గ్రంథము చాలా చక్కగా ఇలా సెలవిస్తుంది మనకు క్రియల లేని విశ్వాసము వ్యర్థము అని (యాకోబు 2:17).

ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని చక్కగా పలికారు మదర్ తెరేసా గారు, నిజమైన విశ్వాసము నిజమైన ప్రార్థన అనేది మనకి ఎక్కడ నిరూపించబడుతుంది అంటే మనము చేసేటటువంటి ప్రతి ఒక్క పనిలో మనలో ఉన్న అంకితభావము లేదా మనలో ఉన్న విశ్వాసము మనలో ఉన్న ప్రార్థన శక్తి అనేది మనము ఇతరులపై చూపించేటువంటి సేవా గుణములోనే ఇమిడి ఉన్నవి మనలో సేవా గుణము లేకపోయినట్లయితే మన సేవ వ్యర్థము.

## ముగింపు

కాబట్టి, యువతీ యువకుల విశ్వాస బోధన అనేది కేవలం జ్ఞానం కాదు, ప్రార్థన - సాక్ష్యం - సేవ అనే మూడు ఆధారాలపై నిలబడిన ఆధ్యాత్మిక శిక్షణ. దీని ద్వారా వారు తమ జీవితాన్ని క్రీస్తులో బలపరచుకుని, సంఘానికి సజీవ సాక్షులుగా మారతారు.

ప్రలోభాలు, పాపానికి దారి తీసే పరిస్థితులు ఎదురైనప్పుడు దేవుని వాక్యము వారికి శక్తినిస్తుంది. యువతీ యువకుల విశ్వాస బోధన అంటే కేవలం మతపాఠం మాత్రమే కాకుండా, ప్రార్థనలో, జీవనంలో, సేవలో దేవుని సాక్షులుగా మారేలా వారిని తీర్చిదిద్దే ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం.

# 7. సువార్త విస్తరణలో పెద్దవారికి ముఖ్యమైన అంశాలు

**– బ్రదర్ అరికోట్ల భరత్ కుమార్**

## 1. సాంస్కృతిక నేపథ్యం



తెలుగు క్రైస్తవ మిషనర్ల కృషిలో, తమ బోధనలను స్థానిక భాష, సాంస్కృతిక నేపథ్యంలోకి అన్వయించి అందించడంలో కీలక పాత్రను పోషించారు. 1500ల నుండి పోర్చుగీస్, యేసుసభ మిషనరీలు తెలుగు భాషలో క్రైస్తవ గ్రంథాల రచనతో ఈ దిశగా కృషి చేశారు. మంగళగిరి ఆనంద వేదాంత రసాయనం వంటి గ్రంథాలు స్థానికుల హృదయాలకు చేరే విధంగా ఉన్నాయి.

## 2. సంబంధాల నిర్మాణం మరియు గౌరవం

పెద్దవారి నుండి జీవిత అనుభవాలను తెలుసుకొని, వారిని గౌరవించి, వారి ప్రశ్నలకు ఓపికతో సమాధానం చెప్పడం ద్వారా జ్ఞానము పెరుగుతుంది. ఇది సువార్తను హృదయపూర్వకంగా అందించడానికి సహాయపడుతుంది.

## 3. వ్యక్తిగత బోధన

సొంత ఇంట్లో లేదా చిన్న సమూహాలలో సువార్త గురించి మాట్లాడటం ద్వారా పెద్దవారికి మరింత దగ్గర అవ్వగలం. అక్కడ ప్రార్థనలు, బైబిల్ పఠనం, అనుభవాలను పంచుకోవడం ద్వారా ఆత్మీయ అనుసంధానం పెరుగుతుంది.

## 4. వాస్తవ జీవిత ఉదాహరణలతో బోధన

సువార్త వల్ల తమ జీవితంలో వచ్చిన మార్పులు, నెలకొన్న శాంతి వంటి అనుభవాలను పెద్దలతో పంచుకుంటే ప్రభావం ఎక్కువవుతుంది.

## 5. సమాజ, కుటుంబం సహకారం

పెద్దవారి పరిచయాల ద్వారా కుటుంబ సభ్యులు, స్నేహితులు సువార్తను మరింతగా వ్యాప్తి చేయవచ్చు. పెద్దవారి సహకారంతో విశ్వాస అనుభవాలను పెంపొందించుకొనవచ్చు.

## కతోలిక సత్యోపదేశం ప్రకారం పెద్దవారికి సువార్త విస్తరణ

- సువార్తను ప్రకటించడం కతోలిక శ్రీసభ ప్రధాన కర్తవ్యం అని కతోలిక సత్యోపదేశం స్పష్టం చేస్తుంది.
- పెద్దవారిని గౌరవించి వారి అనుభవాలను గుర్తించి, శ్రద్ధగా సువార్త అందించడం మన కర్తవ్యం.
- ధైర్యంతో, సహనంతో, ప్రేమతో పెద్దవారి ఆధ్యాత్మిక స్థాయికి సరిపోయే విధంగా సువార్త అందించాలి.
- వారి సాహిత్యం, భాషా స్వభావాన్ని బట్టి బహుముఖ విధానాలతో సువార్తను ప్రకటించాలి.
- చర్చిలో ఉన్న మార్గదర్శకాలు (ద్వితీయ వాటికన్ పత్రాల నుండి మరి ముఖ్యంగా స్వీకరించాలి).
- సువార్త వినిపించటం సంఘం యొక్క ప్రథమ కర్తవ్యం.
- వారి సాంఘిక, ఆధ్యాత్మిక పరిస్థితులు, ఆలోచనలు గమనించి అందించాలి.
- పెద్దవారికి ప్రత్యేక గౌరవంతో పాటు సహాయం, ఆత్మీయ పరిపాలన ఇవ్వాలని సూచనలు ఇస్తుంది.
- బోధన, మార్గదర్శకాలతో విజయం సాధించేలా చేయాలి.

## పునీతుల జీవితాల నుండి పాఠాలు

- పునీత అసిస్సిపుర ఫ్రాన్సిస్ వారు: ప్రేమతో, కృషితో సువార్తను విస్తరించి, పెద్దవారిని మానవత్వంతో గౌరవించాలి అనే ప్రేరణ ఇచ్చారు.
- పునీత జెరోమ్: బైబిల్ అనువాదం ద్వారా పెద్దవారికి సులభమైన అర్థమయ్యే విధంగ పవిత్ర గ్రంథాన్ని అందించారు.

- పునీత ఆగస్టీన్: తన జీవిత అనుభవాలతో సువార్త ప్రకటన చేసి ఒక మార్గదర్శిగా నిలిచారు.
- పునీత చిన్న తెరేసమ్మ: ప్రార్థనల్లో పెద్దవారి సహకారం, ప్రార్థనలు సువార్త విస్తరణకి అవసరమని చెబుతూ అద్భుత సేవలను అందించారు.
- పునీత మదర్ థెరీసా: పెద్దవారికి గౌరవం, సహాయం చూపుతూ సువార్త పరిచర్యను మరో దారి చూపించారు.

## అర్థమయ్యే విధంగా లేదా తేలికగా చెప్పాలంటే

పెద్దవారిని గౌరవిస్తూ, వారి అనుభవాలు, జీవన శైలి చూసుకుని, ప్రేమతో మాటలాడాలి. వాటిని వారి భాషలో, సాంస్కృతిక నేపథ్యంతో చెప్పి హృదయానికి చేరువయ్యేలా చెప్పాలి. వారి మనసుకు చేరిన సువార్తే నిజమైన విజయము అని గ్రహించాలి.

దూర దృష్టితో, సంగీతం, ప్రార్థన, సామూహిక సమావేశాలు, జీవన కథలు పంచుకోవడం ద్వారా పెద్దవారి భాగస్వామ్యాన్ని పెంచగలము. పునీతుల జీవితాలు కూడ దీనికి గొప్ప ప్రేరణగా నిలుస్తాయి.

ఈ విధానంలోనే సువార్త నిజంగా పెద్దవారికి చేరువ కాగలదు.

# 8. దివ్యాంగులకు విశ్వాస బోధన

– బ్రదర్ ఆళ్ళ గుణసూర్య



## ఉపోద్ఘాతము

శ్రీసభ దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధను వహిస్తుంది సత్యోపదేశ సంక్షేమము ఏమని బోధిస్తుందంటే, దేవుని చేత సృష్టింపబడిన ప్రతి జీవి (మానవుడు మరియు అన్ని జీవరాసులు) పవిత్రత కలిగి ఉండాలి. ప్రత్యేకించి దివ్యాంగుల పట్ల దేవుని యొక్క ప్రేమ కరుణ అధికముగా ఉంటాయి ప్రతి వ్యక్తి కూడా దేవుని యొక్క రూపమని పవిత్రతను పొందియున్నారు ప్రతి ఒక్కరిని కూడా సోదర భావంతో ప్రేమించి ఒకరినొకరు గౌరవించుకోవాలి అయితే కతోలిక శ్రీసభ సత్యోపదేశము (872-873)లో ఏమని నేర్పిస్తుంది అంటే క్రీస్తులో జీవించాలి అనుకున్న ప్రతి ఒక్కరూ వారి ఆధ్యాత్మిక సరికొత్త సేవ పుట్టుకకు కృషి చేయాలి. అనగా మన చుట్టూ ఉన్న దివ్యాంగుల పట్ల సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలి. ఏ విధంగా అయితే పునీత కలకత్తాపురితెరేసమ్మ గారు అన్నిటినీ త్యజించి నిస్సహాయులై ఉన్న వారిలో క్రీస్తును చూస్తూ సేవకు రూపాన్నికి నాంది పలికారు అదే విధంగా మన చుట్టూ ఉన్న నిస్సహాయకులకు అనగా దివ్యాంగులకు నిస్వార్థమైన సేవ చేస్తూ కొత్త రకమైన సేవకు మనము నాంది పలకాలి కాబట్టి మనమందరం కూడా ఈ దివ్యాంగుల పట్ల ప్రేమ కలిగి మనం జీవించాలి.

## దివ్యాంగులు అంటే ఎవరు?

“దివ్యాంగులు” అంటే శారీరక లేదా మానసిక వైకల్యం ఉన్న వారిని గౌరవప్రదంగా వ్యవహరించే మాట. గతంలో వీరిని “వికలాంగులు” అని పిలిచేవారు, కాని ఇప్పుడు దివ్యాంగులు అనే పదాన్ని ఉపయోగించడం ద్వారా

వారి ప్రతిభను, సామర్థ్యాన్ని గుర్తించి సమాజంలో సమాన హక్కులు కల్పిస్తున్నారు. అయితే వీళ్ళని ఎలా పరిగణించవచ్చు అంటే శారీరక మరియు మానసిక ఎదుగుదల లేకపోయిన ఈ కోణమునకు చెందినవారు అయితే కొంతమంది వీరులో పుట్టుకతోనే దివ్యాంగులు మరికొందరు ప్రమాదవ శాత్తు దివ్యాంగులు మారిన వారు. ఒకప్పుడు వీరిని పనికిరాని వారిగా భావించేవారు. కానీ వారిలో ఎంతోమంది వారి ప్రతిభలను ప్రదర్శిస్తూ మేము కూడా అన్నిటిలో సరి సమానము అని వాడు నిరూపించుకున్నారు కాలక్రమాన ప్రభుత్వాలు కూడా వారికి సహాయపడుతూ 2016లో పార్లమెంటులో దివ్యాంగుల హక్కుల చట్టాన్ని (Rights of Persons with Disability Act) అమల్లోకి తెచ్చింది, అయితే ఈ చట్టం ద్వారా వారికి సామాజిక, రాజ్యాంగ హక్కులు ఇవ్వాలి అని ప్రభుత్వాలు అంగీకరించాయి.

## దివ్యాంగుల పట్ల క్రీస్తు ప్రేమ

యేసు దృష్టిలో, వికలాంగుల పట్ల ఆయనకు దయ మరియు సమాజంలో వారి భాగస్వామ్యంపై దృష్టి ఉంది, ముఖ్యంగా లూకా 14:12-14 లో ఆయన పేదల భోజనాలలో వికలాంగులను ఆహ్వానించాలని బోధించాడు. అలాగే, యోహాను 9:1-7 లో గుడ్డివాడిని బాగుచేయడం ద్వారా, ఆయన నా పనులు దేవుని కార్యములు కావచ్చు అని చూపించాడు, వికలాంగులపట్ల ఆయనకున్న ఆప్యాయతను తెలియజేశాడు.

## దయాగుణం మరియు కరుణ

యేసు వికలాంగుల పట్ల దయతో వ్యవహరించాడు. ఆయన వారిని స్వస్థపరచడమే కాకుండా, వారిని సమాజంలో కలుపుకొనిపోవడానికి కూడా ప్రాధాన్యత ఇచ్చాడు.

## సామాజిక భాగస్వామ్యం

లూకా 14:12-14లో యేసు బోధించినట్లుగా, విందులు ఏర్పాటు చేసేటప్పుడు, పేదలనే కాకుండా వికలాంగులను, కుంటివారిని, లను కూడా ఆహ్వానించాలని చెప్పాడు. ఇది వికలాంగులను సమాజంలో చేర్చుకోవాలని సూచిస్తుంది.

## ఆధ్యాత్మిక ప్రాముఖ్యత

యోహాను 9:1–7లో, యేసు గుడ్డివాడిని బాగుచేసినప్పుడు, అతని అనారోగ్యానికి కారణం పాపం కాదని చెప్పాడు. ఇది వికలాంగులను పాపంతో ముడిపెట్టే అపోహలను తిరస్కరించింది, వారిపట్ల ఆయనకున్న కరుణను చూపించింది.

## బైబిల్ సూచనలు

**లూకా 14:12–14**

విందులు ఏర్పాటు చేసేటప్పుడు, పేదలను, అంగహీనులను, కుంటివారిని, అంధులను ఆహ్వానించాలని యేసు బోధించాడు.

**యోహాను 9:1–7:**

యేసు గుడ్డివాడిని స్వస్థపరచి, అతని అనారోగ్యానికి కారణం పాపం కాదని స్పష్టం చేశాడు, వికలాంగులపట్ల ఆయనకున్న ఉద్దేశ్యాన్ని తెలియజేశాడు.

**దివ్యాంగుల పట్ల జగద్గురువులు యొక్క సూచనలు (శ్రీసభ అధికార పత్రాలు)**

*Gaudium et spes* 1965లో పరిశుద్ధ ఆరవ భక్తి నాద పాపుగారు తన యొక్క విశ్వలేఖ ద్వారా ఏమని వివరిస్తున్నారు అంటే : శ్రీసభ ప్రతి వ్యక్తి యొక్క గౌరవాన్ని మరియు ముఖ్యముగా నిరాశలై ఉన్న దివ్యాంగులకు వారి యొక్క హక్కులను గౌరవిస్తూ శ్రీసభలో వారిని కూడా కలుపుకోవడానికి ఆహ్వానిస్తుంది.

*Christifideles laici :* 1988లో no.54 పునీత రెండవ జాన్ పాల్ పాపుగారు ఈ విధంగా చెప్తున్నారు దివ్యాంగులకు కూడా ఒక ప్రత్యేక పాత్రను పోషిస్తున్నారు వారిని కూడా స్థానం ఉంది. అని మరియు పునీత రెండవ జాన్ పాల్ పాపుగారు తమ యొక్క ప్రసంగములలో మరియు వారి యొక్క రచనలలో ప్రత్యేకంగా దివ్యాంగుల గురించి ఏమన్నారంటే అంగవైకల్యం అనేది కేవలం లోపం మాత్రమే కాదు క్రీస్తు ప్రభువు శరీరాన్ని మహిమ పరచడానికి అనుగ్రహింపబడిన ఒక వరము అని.

2007వ సంవత్సరము దివ్యాంగుల గురించి జరిగిన సభలో పదహారవ బెనడిక్ట్ పాపుగారు ఏమన్నారంటే మానవతా విలువలతో కూడిన జీవనది అయి ఉంటారు తప్ప ఎటువంటి భారము కారు అని చెప్పారు.

*Evengili Guadium no* 209 లో ఫ్రాన్సిస్ పాపుగారు సమాజం గురించి మాట్లాడుతు ఏమన్నారంటే పేదవారు మరియు దివ్యాంగులు సువార్త యొక్క విలువలను పొందటానికి అర్హత కలిగిన వారు అని తన యొక్క విశ్వ లేఖలో తెలిపారు.

## బోధించే పద్ధతులు

### 1) చూసి నేర్చుకునే పద్ధతి:

చిత్రపటాలు, గుర్తులు, దైవార్చన గుర్తులు (సిలువ, అప్పము, ద్రాక్షారసం). అదే విధంగా చిన్న చిన్న వీడియో ప్రదర్శన, వీటి ద్వారా సులువుగా మనం సత్యోపదేశాన్ని నేర్చుకోవచ్చు.

### 2) కథలు:

చిన్న చిన్న కథల ద్వారా, విద్యార్థులను పాత్రలలో నటింపచేయడం ద్వారా, సులభముగా వారికి సత్యోపదేశాన్ని బోధించవచ్చు.

### 3) పాటలు మరియు యాక్షన్ సాంగ్స్:

విద్యార్థులలో ఉత్సాహాన్ని ఆసక్తిని పెంపొందిస్తాయి కాబట్టి వారికి అర్థమయ్యే విధంగా పాటల ద్వారా మరియు యాక్షన్ సాంగ్స్ ద్వారా చాలా సులభంగా వారికి ఈ సత్యోపదేశాన్ని మనము నేర్పించవచ్చు.

### 4) బ్రెయిల్ లిపి:

ఈ పద్ధతి అనేది దృష్టిలోపం ఉన్న వారికి ఈ బ్రెయిల్ లిపి అనే పద్ధతి చాలా ఉత్తమమైనది ద్వారా వారు సులభముగా సత్యోపదేశాన్ని నేర్చుకోవచ్చు మరియు ఈ విధానం ద్వారా వారి యొక్క విశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చు.

## ముగింపు

దేవుడు తన పోలికలో మానవుని సృజించాడు తన శ్వాసను ఊది ప్రాణమును పోస్తారు ఆరోగ్యంగా ఉన్న మరియు శారీరక మానసిక లోపాలు

ఉన్న వ్యక్తులు దివ్యాంగులు ప్రతి ఒక్కరు కూడా దేవుని ప్రతిబింబాలు అనే విషయము మనం ఎప్పుడు మర్చిపోకూడదు. దేవుని ప్రేమ అందరి మీద సమానంగా ఉంటుంది దేవుడు అంతటివానికే భేదాభిప్రాయాలు లేనప్పుడు మనము ఏ పాటి వారము. క్రీస్తుతో జీవించాలనుకున్న మనమందరము శారీరిక మానసిక లోపాలతో ఉన్న ప్రతి వ్యక్తి పట్ల సోదరభావమును ప్రేమను కలిగి ఉండాలి జూబిలీ సంవత్సరంలో ఉన్న మనమందరము ఐక్యంగా ఒక్కటై ఇలా బాధపడుతున్న వారందరికీ ఉపశమనమును ధైర్యాన్ని ప్రసాదించాలి అందుకనే ఒక గొప్ప వేద పండితుడు ఈ విధంగా అంటున్నారు. "ప్రతి వ్యక్తి కూడా అందరి కోసం నడవాలి, అందరి కోసం ఆలోచించాలి, మరియు అందరికీ సహాయం చేసే గుణం కలిగి ఉండాలి", కనుక మనము కూడా ఆ క్రీస్తు చూపించిన ప్రేమ బాటలో కలిసి ఎదుటివారి లోపాలను ఎత్తిచూపకుండ వారిని ప్రేమించే గొప్ప భాగ్యాన్ని మనము అలవర్చుకోవాలి.

❁ ❁ ❁ ❁

# 9. కుటుంబాలలో క్రైస్తవ విశ్వాస బోధన

**– బ్రదర్ కొట్టే అరవింద్**

**"కలిసి ప్రార్థించే కుటుంబం కలకాలం సఖ్యంగా జీవిస్తుంది"**



**ఉపోద్ఘాతం**

కతోలిక విశ్వాసంలో త్రియేక దేవుడు పిత, పుత్ర, పవిత్రాత్మల మధ్య గల అన్యోన్య సంబంధం ప్రస్తుతం మనకు కనిపిస్తుంది వారు ఒకే దేవుడు ముగ్గురు వ్యక్తులు. దీనినే మనం త్రియేక దేవుని అన్యోన్య సంబంధం అంటాం. ఈ సంబంధాన్ని మాతృకగా తీసుకొని భార్యాభర్తల వారి సంతానము అన్యోన్య సంబంధంగా ఎదగాలి ఈ విధంగా వీరు తమ జీవితం ద్వారా దేవుని విశ్వాస పాత్ర శాశ్వతమైన జీవనాధాయక ప్రేమను వారి కుటుంబంలో కలిగి ఉంటారు. ఈ సుగుణాలను త్రియేక దేవుని అన్యోన్య సంబంధం నుండి నేర్చుకుంటాము. ఈపవిత్ర వివాహము మరియు కుటుంబ జీవము పవిత్రమైనవి, ఎందుకంటే వాటిని దేవుడే స్థాపించాడు. తాను సృజించిన స్త్రీ పురుషుల మధ్య అత్యంత సన్నిహితమైన ప్రగాఢమైన అనురాగ వైవాహికబంధాన్ని సృష్టికర్త అయిన దేవుడే ఏర్పరచాడు. ఈ కుటుంబ జీవనానికి వైవాహిక జీవితం మొదటి పునాది. అందుకే శ్రీసభ ఏడు దివ్యసంస్కారాల్లో వివాహం అనే సంస్కారంను సేవా సంస్కారంగా గుర్తించింది. ప్రతి కుటుంబ బంధం సంపూర్ణ క్రైస్తవ మనో వికాసానికి దోహదం చేసే పాఠశాల వంటివి, ఈ కుటుంబ పాఠశాల సక్రమంగా పనిచేయాలన్న ఫలితాలు సాధించాలన్న అందుకు భార్య భర్తల సంపూర్ణ సహకారం అవసరం. ఎందుకంటే వివాహ సంస్కారం ద్వారా వారు దాంపత్య ధర్మాలను, గృహస్థ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడానికి ప్రయాసపడతారు. కుటుంబంలోని

తల్లిదండ్రులు పిల్లలకు ఇతర కుటుంబాలకు ఆదర్శవంతులై జీవించాలి. తల్లిదండ్రుల నడవడిని బట్టి కుటుంబ ప్రార్థన ద్వారా వారి పిల్లలు ఇతర కుటుంబ సభ్యులు మార్గంలో నడవగలుగుతారు.

## 1. గృహస్థ శ్రీసభ

గృహస్థ శ్రీసభ (డొమెస్టిక్ చర్చ్) క్రైస్తవ విశ్వాసుల మధ్య ఏర్పడే దాంపత్య బంధం వలన క్రైస్తవ కుటుంబం ఏర్పడుతుంది. కుటుంబ వ్యవస్థ మానవ సమాజానికి నూతన పౌరపద్ధతిని ప్రసాదిస్తుంది. యేసు, మరియ యేసేపుల, కుటుంబ ఒక వసుదైక కుటుంబంగా మనం పిలుస్తూ ఉంటున్నాం. వీరి ద్వారానే ఈ గృహస్థ శ్రీసభ మొదలుకొనింది. ఎందుకంటే మన కుటుంబంలోని తల్లిదండ్రులు మనకు తొలి ఆధ్యాత్మిక గురువులు. కుటుంబం అనేది కూడా దేవుని ప్రణాళికలో అత్యంత విలువైన బహుమతి. "మనిషి ఒంటరిగా ఉండటం మంచిది కాదు" (ఆది 2:18) అని దేవుడు చెప్పినప్పుడు. ఆయన కుటుంబాన్ని అనుగ్రహించారు. భార్యాభర్త, పిల్లలు జీవించే సమూహాన్ని గృహస్థ శ్రీసభ అని అంటారు. ప్రతి తల్లిదండ్రులు క్రైస్తవ బోధన, తమ మాటల ద్వారా చేతుల ద్వారా క్రీస్తుపై విశ్వాసం పెంపొందించాలి. తల్లిదండ్రులే తమ పిల్లలకు విశ్వాస సత్యాలను బోధించగలుగుతారు ఉగ్గుపాలతోనే వారికి దేవుని పట్ల భక్తి విశ్వాసాలను రంగరించి పోయగలుగుతారు. ఈ కుటుంబ జీవితం ఒక సుందరమైన వనం ఈ సుందరమైన వనం పైనే మన ప్రపంచం మరియు శ్రీసభ భవిష్యత్తు ఆధారపడి ఉంది.

యేసేపు మరియతల్లి పవిత్ర కుటుంబపు ఒడిలో పుట్టి పెరగడానికి క్రీస్తు ఇష్టపడినాడు. శ్రీసభ అంటే మరేమిటో కాదు దేవుని కుటుంబమే ప్రారంభం నుంచి తరచుగా కుటుంబీకులతో కలిసి విశ్వాసులయ్యేవారు. ఇదియే శ్రీసభకు మూలమైంది.

విశ్వాసం లేని వారు, విశ్వాసాన్ని ద్వేషించే వారికి, ప్రపంచంలో విశ్వసించే కుటుంబాల ప్రాముఖ్యత ఎంతో ఉంది. అందుకే దీనినే గృహస్య శ్రీసభ అంటారు. తల్లిదండ్రులు విశ్వాసంతో జీవిస్తూ తమ పిల్లలను కూడా క్రీస్తు అనే సత్యం వైపు దేవుని పై నమ్మకం, ప్రేమను బోధించడానికి సాహసించాలి, ఎందుకంటే

తల్లిదండ్రులే తమ పిల్లలకు మొదటి గురువులు వారి అడుగుజాడల్లోనే వారి యొక్క పిల్లలు నడవగలుగుతారు, అందుకే వాటికన్ రెండో మహాసభలో గృహస్థ శ్రీసభకు ఎంతో ప్రత్యేకమైన ప్రాధాన్య ఇచ్చి ఉంది. మన కుటుంబంలో మన విశ్వాసంగా బలపడితే సమాజంలోనూ శ్రీసభలోను విశ్వాసం బలపడుతుంది.

ఈ ప్రపంచంలో ఎవరూ కుటుంబం లేకుండా ఉండరు. శ్రీసభ- లోకంలోని అందరికీ చెందిన విశాలమైన ఒక గృహం...విశ్వజనని కుటుంబం. ముఖ్యంగా భారంతో కృంగియున్న సమస్త జనులను ఆదరించి అక్కున చేర్చుకునే ప్రేమ గల కుటుంబం శ్రీసభ (పునీత రెండవ జాన్‌పాల్ పాపుగారు).

నేడు నేను ఉపదేశించిన ఈ ఆజ్ఞలను ఏనాడును విస్మరింపకుడు. వీనిని మీ పిల్లలకు బోధింపుడు. మీరు ఇంటి నుండి బయటవున్నను విశ్రాంతి తీసుకొనుచున్నను లేచినప్పుడు వీటిని గూర్చి ముచ్చటింపుడు (ద్వితీయోపదేశ కాండము 6:6-7).

## 2. కుటుంబ ప్రార్థన

కుటుంబ ప్రార్థనకు, యేసు, మరియ, యోసేపుగారు మంచి ఉదాహరణ వారు ఒక కుటుంబంగా దేవాలయమునకు వెళ్లి ఉన్నారు. వారి కుటుంబం ఎంతో మందికి ఆదర్శం కుటుంబం.

యేసు, మరియ, యేసేపు, ఒక వర్ణాన్విత కుటుంబం ఒక సువర్ణ విలువల కుటుంబ. దాని లక్ష్యం- విశ్వాసం, దాని లక్ష్యం - ఆత్మీయం. ఈ నజరేతు ఆత్మీయ కుటుంబం మానవాళికి నిరంతర సజీవ ఆలయం.

క్రైస్తవత్వంలో క్రీస్తు బోధనలో విశ్వాసంలొ ఎదగటానికి కుటుంబ ప్రార్థన శ్రీసభలో మూల కారణమవుతోంది. ప్రతిదినం దివ్యబలిపూజలో, కుటుంబ ప్రార్థనలు చేయటం వలన తమ పిల్లలను క్రీస్తు బోధనలో విశ్వాస సత్యంలో నడిపించగలుగుతారు. ప్రతి కుటుంబం తమ తమ ఇంటిలో ప్రార్థనా జీవితం జీవిస్తారో అక్కడ ఆ కుటుంబం సఖ్యంగ కలహాలకు చోటు ఇవ్వకుండా ఉంటుంది. కారణం ఆ కుటుంబం క్రీస్తు అనే సత్యంలో విశ్వాసంలో జీవిస్తూ ఉన్నారు.

మొట్టమొదటిగా విశ్వాస ప్రకటన అందుకునే స్థలం క్రైస్తవ గృహం ఈ

కారణం చేతనే కుటుంబ గృహాన్ని గృహస్థ శ్రీసభ అనే వాస్తవంగా పిలిచారు ఇల్లు కృపావరం నిలయం ప్రార్ధన సంఘం మానవతా విలువలకు క్రైస్తవ ప్రేమకు పాఠశాల" (సత్యోపదేశం 1666).

అందుకే ప్రతి కతోలిక కుటుంబం కుటుంబ ప్రార్ధనలో జీవించడానికి ప్రయత్నం చేయాలి. జపమాల, సిలువ మార్గం, భోజన సమయాల్లో ప్రార్ధన చేయడానికి ప్రతి కుటుంబం శ్రమించాలి. దీనివలన తల్లిదండ్రులే కాక తమ పిల్లలకు కూడా ఇలాంటి ప్రార్ధన సుగుణాన్ని అలవర్చుకుంటారు ప్రతి కుటుంబం పిత, పుత్ర, పవిత్రాత్మకు మధ్యనున్న సమైక్యతకు రూపం సంకేతం. క్రీస్తు బలిలో ప్రార్ధనలో పాల్గొనేందుకు కుటుంబం పిలుపును అందుకోవాలి. ప్రార్ధన కుటుంబ ప్రేమను బలపరుస్తుంది. ప్రతి క్రైస్తవ కుటుంబం తమ పిల్లల ద్వారా తమ ద్వారా క్రీస్తు అనే సత్యాన్ని తెలుసుకొని ఆ సత్యమనే దానిలో జీవిస్తూ దానిని ఇతరులకు బోధిస్తూ మన విశ్వాసాన్ని ధృడపరచుకొని దానికి అనుగుణంగా మనం జీవించాలి. అందుకే ప్రతి కుటుంబం ప్రార్ధన చేయడానికి తమ గృహాలలో ప్రయత్నించాలి ఎందుకంటే మనకు మన గృహము ఒక దేవాలయం వంటిది. క్రీస్తు అనే సత్యాన్ని, దాని బోధనలను బోధించడానికి అభిషేకం పొందిన గురువులే కాక, దానిని విస్తరించడానికి ప్రకటించడానికి క్రైస్తవ కుటుంబం ఒక కర్తవ్యంగా స్వీకరించాలి దీని ద్వారా మనం క్రైస్తవత్వంలోనూ దేవుని యొక్క సత్యంలోనూ ఎదగగలుగుతం.

కుటుంబ ప్రార్ధన అనేది కేవలం ఒక బాధ్యతగా ఒక మొక్కుబడిగా గాక ప్రేమ స్వరూపమైన దేవుడు కుటుంబ సభ్యులను ప్రేమిస్తున్నాడు, వారి పట్ల శ్రద్ధ వహిస్తున్నాడు, ఆ కుటుంబంలోని ప్రతి వ్యక్తి పట్ల ప్రత్యేక అనుబంధం కలిగి ఉన్నారు అని. కనుక కుటుంబ సభ్యులందరూ ప్రేమతో, మనస్ఫూర్తిగా, ఆరాధన, కృతజ్ఞతలు, స్తుతులు విన్నపాలతో, కూడిన ప్రార్ధనలను వ్యక్తిగతంగాను కుటుంబం మొత్తం దేవునికి సమర్పించాలి. ప్రార్ధన అనేది దేవునితో పరస్పరం అన్యోన్యంగా కలిగి ఒక సంభాషణ అని గ్రహించాలి. దైవాక్కు ద్వారా దేవుడు మాట్లాడినప్పుడు మన వినాలని మనం మాట్లాడినప్పుడు దేవుడు వింటాడని భావనను చిన్ననాటి నుండే పిల్లలు అర్ధం చేసుకుంటారు. పరిశుద్ధ గ్రంథంలో మనం చూసినట్లయితే ఎంతోమంది కుటుంబ సమేతంగా ప్రార్ధనలు చేసి ఉన్నారు.

## పరిశుద్ధ గ్రంథంలో కుటుంబ ప్రార్థనలు

1. రిబ్కా గొడ్రాలగుటచే ఆమె కొరకు ఈసాకు దేవుని వేడుకొనెను దేవుడు అతని మనవిని వినెను రిబ్కా గర్భవతి అయ్యెను (ఆది 5:21).
2. యాకోబు ఇంటి వారితో తనతో ఉన్నవారితో మీ దగ్గర ఉన్న అన్ని దేవత విగ్రహములను పారవేయుడు మిమ్మల్ని మీరు శుద్ధి చేసుకుని మైలబట్టలు మార్చుకొనుడు మనము బేతేలునకు వెళ్లెదము ఇక్కట్లు చుట్టుముట్టినాయి, నా మొర ఆలకించిన దేవునకు నేను వెళ్ళిన త్రోవ పొడుగునా నన్ను వేయి కనులతో కాపాడిన దేవునకు ఒక బలిపీఠమును నిర్మింతును (అది 35:2-3).
3. హన్నాప్రార్థన: నేను ఈ బిడ్డ కొరకు ప్రార్థించితిని ప్రభువు నా మనవిని ఆలకించి నా కోరిక తీర్చేను (1 సమూ 1:27).
4. సారా తల్లిదండ్రులు గది తలుపులు మూయగా తోబియా పడక మీద నుండి లేచి సారాతో నీవు లేచి నిలుచుండుము ప్రభువు మన మీద కరుణబూని మనలను కాపాడుటకు ఇరువురము ప్రార్ధన చేయుదము అని చెప్పెను (తోబితు 8:4).
5. కొర్నేలీ అతని కుటుంబంలోని వారందరును దేవుని యందు భక్తి శ్రద్ధలు కలిగి అతడు పేదసాధలకు దాన ధర్మములు చేయుచు సదా దేవుని ప్రార్థించుచుండెను (అ.కా. 10:2).
6. క్రీస్తు శిష్యులు మరియమ్మయు ఆయన సోదరులు ఒకచోట చేరి ఒక కుటుంబముగా ప్రార్థన చేయుచుండిరి (అ.కా. 2:14).

## కుటుంబ ప్రార్థన ద్వారా పొందే ఆశీర్వాదములు

- ప్రార్థన కుటుంబ సభ్యుల మధ్య ప్రేమను, బంధాన్ని బలపరుస్తుంది. “ఇద్దరు ముగ్గురు నా నామములో కూడిన చోట నేను వారియొద్దనున్నాను” (మత్తయి 18:20). దాంతో కుటుంబంలో పరస్పర సహనం, ప్రేమ పెరుగుతుంది.

- ప్రార్థనతో కుటుంబం దేవుని రక్షణ పొందుతుంది. ప్రత్యేకంగా జపమాల ప్రార్థన చెడును దూరం చేసే ఆత్మీయ ఆయుధం. పిల్లలు తల్లిదండ్రులను చూస్తూ ప్రార్థన నేర్చుకుంటారు కుటుంబ ప్రార్థన క్షమ, కృతజ్ఞత, దేవునిపై నమ్మకం పెంచుతుంది. ఇది ఒక "పరిశుద్ధత పాఠశాల" లాంటిది.
- అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు, బాధలు వచ్చినప్పుడు కుటుంబం కలసి ప్రార్థిస్తే ధైర్యం వస్తుంది. ప్రార్థన మనకు భయానికి బదులు విశ్వాసాన్ని ఇస్తుంది.
- ప్రార్థించే కుటుంబం సమాజానికి ఒక వెలుగువంటి సాక్ష్యం అవుతుంది. నజరేతు పరిశుద్ధ కుటుంబం (యేసు, మరియ, యోసేపు) లాగా మారుతుంది.

## 3. క్రైస్తవ బోధనలలో– తల్లిదండ్రుల ప్రాధాన్యత

ప్రతి తల్లిదండ్రులు వారిబిడ్డలను దేవుని బాటలో నడిపించుట వారి బాధ్యత, మరియు క్రీస్తు బోధనలో వారిని ఫలప్రదం చేయుట వారి కర్తవ్యం. ఎందుకంటే తల్లిదండ్రులు తమ పిల్లలను దేవుని బిడ్డలుగా, దేవుడు ఇచ్చిన వరంగా భావించాలి. వారిని క్రమశిక్షణలో నడిపించడానికి ప్రయాసపడాలి, బిడ్డలకు దేవుని చిత్తాన్ని నెరవేర్చుట నేర్పాలి.

సమాజంలో వారి పిల్లలలను విశ్వాస మార్గంలో వారిని ఆధ్యాత్మికంగా నడిపించే శక్తి ఒక తల్లిదండ్రులకు మాత్రమే ఉంటుంది. కారణం తమపిల్లలకు క్రీస్తు ప్రభువునీ బోధనలు, విశ్వాస సత్యాంలో పెంచుటకు అనువైనస్థలం కుటుంబం. మరియు విశ్వాసనిగూడ సత్యాలములను నేర్పే మొదటి సువార్తీకులు తల్లిదండ్రులు.

(సత్యోపదేశం 2226) "బిడ్డ పసితనంలోనే తల్లిదండ్రులు విశ్వాస విద్యను ప్రారంభించాలి. సువార్తకు అనుగుణంగా క్రైస్తవ జీవిత సాక్ష్యం ద్వారా కుటుంబ సభ్యులు విశ్వాసంలో పెరుగుటకు పరస్పరం సహాయం చేసుకున్నప్పుడే విశ్వాస విద్య ప్రారంభం అవుతుంది. కుటుంబ సత్యోపదేశం దానికి ముందుగా సాగుతుంది. అది వారితో పాటు సాగుతూ ఇతర విధానాలను సుసంపన్నం చేస్తుంది".

కావున తల్లిదండ్రులు తమ పిల్లలను క్రైస్తవ విలువలతో నడిపించుటకు ఒక బాధ్యతగా స్వీకరించాలి. ఎందుకంటే చిన్నతనంనుంచి పిల్లలకు శ్రీసభను గూర్చి, సువార్త విలువలను, పరిశుద్ధ జీవితము గురించి తెలియజేసిన యెడల వారు తమ తల్లిదండ్రులకు సుమాతృకంగా ఉండగలరు. అందుకే కతోలిక శ్రీసభలో కుటుంబాన్ని ఒక ప్రత్యేకంగా చూస్తుంది. ఇది ఒక పవిత్రతకు, బాధ్యతకు గుర్తు.

సువార్త పఠనంలో కూడా క్రీస్తు ప్రభువు తల్లిదండ్రుల బాధ్యత గూర్చి ఇలా అన్నారు. మీరెంత చెడ్డవారైనను మీ పిల్లలకు మంచి బహుమానాలు ఇచ్చుట మీకు తెలియునుగదా! పరలోక మందున్న మీ తండ్రి అడిగినవారికి ఇంకెట్టి మంచి వస్తువులనిచ్చునో ఊహింపుడు (మత్తయి 7:11).

## 4. సాంకేతిక పరిజ్ఞానంలో క్రైస్తవ బోధన – కుటుంబ విశ్వాసం

విలువలను కుటుంబం కోరుకుంటుంది. విలువలతో కూడిన ఈ కుటుంబం బంధాలే నివాసయోగ్యం కానీ సమాజంలోనైనా, అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనైన, కుటుంబ సంబంధాలపై నమ్మకం కలిగి మనిషి జీవించేందుకు ప్రోత్సహిస్తాయి (ఫ్రాన్సిస్ పాపుగారు).

నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతిదీ మార్పు చెందుతూ వస్తూ ఉంది అన్నీ కూడా డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానంతో నిండిపోయింది. అలానే ప్రతి కుటుంబం బిజీ జీవితానికి అలవాటుపడి ఉంది, ఉద్యోగం, చదువు, పనులు, వేగవంతమైనా ప్రపంచం వలన కుటుంబ సభ్యులు కలిసి సమయం గడపడం తగ్గుతుంది. ఈ పరిస్థితుల్లో కుటుంబలకు విశ్వాసాన్ని ప్రకటించడ పిల్లలో క్రైస్తవ విలువలను నాటడం ఒక సవాలుగా మారింది. ఇలాంటి సమయంలో సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మీడియా (Phone, T.V, YouTube, Social media, Radio) వంటివి దేవుని వాక్కును కుటుంబాలకు చేరవేయడానికి ఒక గొప్ప సాధనం అవుతుంది. ఈ సమయంలో శ్రీసభ, క్రైస్తవ బోధనలు ప్రతి ఇల్లు చేరుకునే శక్తి మీడియాకి ఉంది.

### సోషల్ మీడియా ద్వారా బోధన

ప్రతి దినం పరిశుద్ధ గ్రంథంలోనీ వచనాలను ఇతరుల తోపంచుకోవాలి

అప్పుడు ఆ వాక్కు మన హృదయాలలో నాటుకుని పోతుంది. అదే విధంగా పరిశుద్ధ గ్రంథంలోనీ సందేశాల త్రీకరించాడుము. విశ్వాస సందేశాలను ఒక సంఘంగా (గ్రూపు) మారీ ప్రార్థనలను సల్పడానికి ప్రయత్నించాలి. తల్లిదండ్రులు పిల్లలకు అర్థం అయ్యే విధంగా బైబిల్లోని విషయాలను కథల రూపంలో చెప్పడం చేయాలి. ప్రతిరోజూ ఏదో ఒక సమయాన జపమాల కుటుంబ ప్రార్థనలు చేయాలి. దీనిపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. కాని ఈ బోధన మన దేవాలయాలలో జరిగే క్రైస్తవ విశ్వాస బోధనలను, ప్రార్థనలను వేరు చేసేలా ఉండకుండా ఉండేలా చూసుకోవాలి. ఇది కేవలం మనల్ని విశ్వాస పదంలో నడవడిని కుటుంబ విశ్వాసాన్ని పెంపొందించు కోవడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. ఇందులో సవాళ్లు, అవకాశాలు కూడా ఎక్కువ ఉన్నాయి. ఇది కేవలం ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులను ఒక సంఘంగా ఒక కుటుంబంగా కలిపి ఉంచడానికి తోడ్పడుతుంది.

మీడియా దేవుని వాక్కు వ్యాప్తి చేయడానికి ఒకగొప్పవరంగా ఉంది. కుటుంబాలు మీడియా ద్వారా ప్రార్థనలు, విశ్వాసాన్ని పంచుకోవడం వలన వారు బలపడతారు. తల్లిదండ్రులు, క్రైస్తవబోధన చేసే గురువులు మీడియా మంచిగా వినియోగించుకుంటే ప్రతికుటుంబం ఒక నిజమైన దేవాలయంగా మారుతుంది.

క్రైస్తవులుగా కతోలికలుగా మన కుటుంబ జీవితాల ద్వారా ఇతరులకు చూపించవలసినది ప్రభువుని కరుణాను కృపావరంలకు అనుగ్రహాంలకు మనలను మనం సమర్పించుకొనుట వలన మనకు కలుగు మేలులను వరములను గురించి అందరికీ తెలియజేయడం మరియు జీవితల ద్వారా ఇతరులకు సుమాతృక నిలపడం కేవలం క్రైస్తవ బోధనలో వాటి విలువలతో జీవించడం వలన అది సాధ్యమవుతూ ఉంటూ ఉంది. కావున ప్రతి కుటుంబాలలో ఈ విలువలను కలిగి ఈ బోధనలు కలిగి జీవించాలి.

❋ ❋ ❋ ❋

# 10. విచారణలో విశ్వాస బోధన

- బ్రదర్ గాయం రాజశేఖర్



విశ్వాసంలో ఎదుగుతున్న దైవ ప్రజలు అంటే ప్రతి మానవుడు తన జన్మ ద్వారా ఈ లోకంలోకి ఎలా అడుగిడుతాడో అదే మానవుడు జ్ఞానస్నానం ద్వారా శ్రీసభలో చేరి, క్రీస్తు భగవానుడు తన శిష్యులకి అప్పగించిన ధర్మ, వేద భోదనల యందు భాగస్తులవుతారు. ప్రభు సువార్తను సమష్టిగా కలిసి కట్టుగా ప్రభోదం చేయాలి. ఇలా ప్రతి విచారణలో గురువులు, మఠవాసులు, విశ్వాసులు అందరు కలసి కట్టుగా ఏకంగా పనిచేయలి. మరి ఈ పనిని సులభతరం చేయాలి. మనకు విచారణ సలహా మండలి (Parish pastoral council) అనేది మార్గంగా ఏర్పడుతుంది. ఈ విచారణ సలహా మండలి ద్వారా క్రీస్తు ప్రభువు అందించెటువంటి జ్ఞానమును, విలువలను పంచడంలో ఆయన మనకు శిరస్సుగా, మనము ఆయన ఆవయవములుగా ఎదుగుతాము. ఈ విచారణ సలహ మండలి కేవలం విచారణ గురువుకు సలహలలిస్తూ పరిచర్య చేయడం తప్ప విచారణ పాలన వ్యవహారాలలో భాగం కారు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి విచారణ సలహా మండలి సభ్యుల ఎన్నిక విధి, విధానాలు

ప్రతి మనిషి దేవుడిచ్చిన వరమే కురగాయాల దుకాణంలో వేరిపారేసినట్టుగా సభ్యులను ఎన్నుకొబడరు. ప్రతి వ్యక్తిని బట్టి ఆత్మ వరాలు శక్తి, సామార్థ్యాలు, జీవన స్థితి ఆధారంగానే వారిని సభ్యులుగా ఎన్నుకోవాలి.

ప్రతి విచారంలో ప్రజలకు అన్ని రంగాలో సహయం అందేలా అన్ని ప్రాంతాల వారికి, అన్ని సామాజిక వ్యవస్థలకు తగిన ప్రాతినిధ్యం ఉండేటట్లు సభ్యులను ఎన్నుకోవాలి.

విచారణలో భక్తి కార్యాలు వంటి మరియదళం, విన్సెంట్ డిపాల్ సొసైటి వంటి అసోసియేషన్లను శ్రీసభ చట్ట ప్రకారం స్థాపించబడినవై ఉండాలి, క్రమబద్ధంగా కొనసాగతున్న సంఘాలై ఉండాలి.

విచారణలో ఉన్న బాల, బాలికలకు, యువకులకు, మహిళలను తగిన నిష్పత్తిలో అవకాశాలను కల్పించాలి.

విచారణ సలహా మండలి సభ్యుల ఎన్నిక రహస్యంగా జరగాలి. ఈ ఎన్నికలో పాల్గొనే అభ్యర్థులు ఎటువంటి ప్రచారం, వేయమని అడగడం వంటివి చేయకుడదు. అని రకాల ప్రచార ఆర్భాటాలను శ్రీసభ చట్టం నిషేధిస్తుంది.

స్థానిక పితాధిపతులు నియమించిన ఎన్నికల సంఘం. ఈ విచారణ సలహ మండలి సభ్యులను ఎన్నుకునే కార్యాన్ని చట్టప్రకారం, క్రమబద్ధంగా నిర్వహిస్తుంది.

## ఓటర్లకు ఉండవలసిన అర్హతలు

- విచారణ సలహ మండలి సభ్యులను ఎన్నుకునే కతోలికులు అదే విచారణకు చెందినవారై సభ్యత్వం పొందుకొని ఉండాలి.
- 18 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. కనీసం 1 సంవత్సరం ఓటర్లు అదే విచారంలో నివాసం ఉండాలి. విచారణకు విశ్వాసులు చెల్లించవలసిన నెలసరి విరాళం మొదలైనవి బాధ్యతయుతంగా చెల్లించే వారికే ఓటు హక్కు ఉంటుంది.
- వివాహితులైన ఓటర్లు వారి వివాహం చట్ట ప్రకారం జరిగి ఉండాలి.
- కతోలిక శ్రీసభ మేత్రాసనం ఇంక ఎమైన అర్హతలు నిర్దెశిస్తే అవి కూడ వర్తించును.

## ఎంపిక చేయబడ్డ సభ్యులు

ఇది స్థానిక విచారణ గురువులు భాధ్యత స్థానిక విచారం గురువు స్వతంత్రులుగా యోగ్యులైన వ్యక్తులను ఎంపిక చేసి విచారణ సలహా మండలి సభ్యులుగా నియమిస్తారు ఎంపిక చేసిన సభ్యుల సంఖ్య – ఎన్నుకోబడిన సభ్యుల సంఖ్యన చేయబడే మించి ఉండకుడదు.

'విచారణ, సలహా మండలి" లో క్రియాశీల పాత్ర వహించగల వారినే నామినేటెడ్ సభ్యులు సభ్యుల ఎంపిక నియమించాలి.

'విచారణ సలహా మండలి' సభ్యలను ఏ విధంగా ఎంపిక చేయాలో (ఎన్నుకొవాలా? లేక ఎంపిక చేయాలా?) నిర్ణయించే అధికారం కేవలం పీఠాధిపతులకు మాత్రమే ఉంటుంది.

విచారణ సలహా మండలి సభ్యుల నియమాకానికి అనుసరించే ఎన్నిక విధానంలోను, లేదా ఎంపిక విధానంలోను కొన్ని ప్రయోజ ప్రమాదాలు ఉన్నాయి.

కొత్తగా 'విచారణ సలహా మండలి' ని ఏర్పాటు చేసేటప్పుడు అందులోని సభ్యులందరినీ ఎంపిక సిద్ధతిలోనే నియమిస్తారు. వీరితో పాటు సభ్యులుగా సంవత్సరాల నిర్వహిస్తారు.

ఈ లోపుగా - స్థానిక క్రైస్తవ సంఘాన్ని ఇందుకు గాను ఎన్నిక అనే పద్ధతిని తమ బాధ్యలను ఎన్నికలకు సిద్ధం చేస్తారు, పాటిస్తారు.

## పదవి కాలం

విచారణ సలహ మండలి సభ్యుల పదవీకాలం 3 సంవత్సరా అయిపోయిన తరువాత కేవలం ఒకసారి మాత్రమే దానిని పొడిగిస్తారు. స్థానిక సంప్రాదాయాల ప్రకారం సాధారణంగా గ్రామ పెద్దలే / సంఘ పెద్దలే ఏళ్ళ తరబడి సభ్యులుగా కొనసానతూ వస్తున్నారు. ఈ అవకాశం ప్రతి క్రైస్తవునికి కల్పించే కావున మార్పున్ తెచ్చాయి. ఉదాహరణకు ఒక విచారంలోటుంబానికి చెందిన వ్యక్తి తన జీవిత కాలంలో రెండు పర్యాయాలు [3+3=6] మాలీవు సభ్యులుగా కొనసాగాల.

## విచారణ సలహా మండలి ప్రధాన విధులు

విచారణ సలహా మండలి నిర్వర్తించవలసిన అత్యంత ప్రధాన బాధ్యత విచారణ గురువులకు సహాయపడుట.

## త్రివిధ ధర్మాలు శ్రీసభ చట్టం 239

1. బోధించటం
2. పవిత్రీకరించటం
3. పాలనా బాధ్యతలు వహించటం

## 1. బోధించటం

ప్రతి విచారణ సలహా మండలి బోధన ధర్మంలో రెండు ముఖ్యమైనవిగా ఉన్నాయి.

**ఎ) దైవవాక్కును ప్రకటించడం.**

**బి) సత్యోపదేశం.**

**ఎ) దైవవాక్కును ప్రకటించటం.** నా నామమున యేసుప్రభువు ఆయన శిష్యులకు అందజేసిన సువార్త సందేశాన్ని మేరకు మీరు వెళ్ళి సకల జాతి జనులకు సువార్తను బోధించుడు అన్న సత్యాన్ని తన విశ్వాసులందరికీ దీక్షతో ప్రకటించాలి.

క్రీస్తు ప్రభుని మాటలు, చేతలు, చూపిన సంకేతాలు చేసిన అద్భుత క్రియలు, ఆయన ఇచ్చిన ఆజ్ఞలు మొదలైన అన్నింటి అర్ధాలను పరమార్ధాలను విశ్వాసులకు వివరించాలి.

విశ్వాసులందరికి దైవవాక్కును ప్రభోదిస్తు ప్రభు స్థాపించిన శ్రీసభ నిర్మాణానికి తోడ్పడాలి. నిండు మనస్సుతో కృషి చేయాలి.

## బి) సత్యోపదేశం

సత్యోపదేశం ద్వారా విచారణ సలహామండలి దైవ వాక్కులో దాగి ఉన్న సత్యలను విశ్వాసులందరికి స్పష్టంగా ఆ సత్యాన్ని వివరించి బోధించాలి. తదుపరి విశ్వాసులందరు అన్వేషించడంలో తోడ్పడాలి. దేవుని కృపావరములతో నూతన సృష్టిగా పరివర్తనం చెందిన వ్యక్తులు క్రీస్తు ప్రభునకు విశ్వాస పాత్రులుగా మార్చబడుతాం.

ప్రతి విచారంలోను సత్యోపదేశం – విశ్వాస వికాస కార్యక్రమం క్రమబద్ధంగా కొనసాగాలి. కేవలం యువతి యువకులకు కాదు విచారణలోని క్రైస్తవులందరికి సత్యోపదేశం చేయాలి.

## 2. పవిత్రీకరణం

పవిత్రీక రణం అనే బాధ్యతలో విచారణ గురువు ప్రధాన పాత్రను పోషిస్తాడు. వీరు చేసే పరిచర్యలో గృహస్థ క్రైస్తవులు, మఠవాసులు, విచారణ

మండలి సభ్యులు తమ సంపూర్ణ సహకారాన్ని అందజేయాలి. క్రైస్తవ సంఘ పవిత్రీకరణకు, భక్తి వికాసానికి ఊపిరి వంటిది – దివ్య పూజ, దివ్యసంస్కారాలు. మరి ముఖ్యంగా ఆదివారం నాడు సంఘమంత కలిసి సమష్టిగా సమర్పించే దివ్యపూజకు అగ్రతీర ప్రాధాన్యం ఉంటుంది.

క్రైస్తవ పవిత్రి కరణకు, భక్తిజీవన వికాసానికి మూలాధారమైన దివ్యపూజ, దివ్యసంస్కారాలు విశ్వాసులకు అందబాటులో ఉంచేవారు. దివ్యసంస్కారాల ఆచరణకు విశ్వాసులను సిద్ధపరచేవారు, దివ్యసంస్కారం ఆ ఆచరణను పర్యవేక్షించేవారు, సంఘ ఆధ్యాత్మిక పరిచర్యకు నాయకత్వం వహించేవారు విచారణ గురువులు ఈ పరిచర్యలో విచారణ గురువులకు 'విచారణ సలహా మండలి సభ్యులు' గృహస్త క్రైస్తవులు మఠవాసులు తమ సలహ సహకారాలను అందజేస్తాయి.

## 3. పాలన బాధ్యతల నిర్వహణ

విచారణ సలహ మండలి సభ్యులు విచారణ పాలనా బాధ్యతలు నిర్వహించడంలోను, పరిచర్యలు చేయడంలోను విచారణ గురువుకు పలు విధాలుగా సహకరిస్తారు.

విచారంలో ప్రజల సంక్షోభం కోసం, అభివృద్ధి కోసం అవసరమైన సేవా కార్యక్రమాలను చెప్పటి నిర్వహించడం.

విచారణలోవున్న వ్యాదిగ్రస్తులకు, పేదలకు అండగా నిలవడం – క్రైస్తవ కుటుంబ జీవనాన్ని పటిష్టపరచడానికి అవసరమైన సంక్షేమ కార్యక్రమలను నిర్వహించ గలుగుతారు.

క్రైస్తవ గృహాలన్నింటిని సందర్శిస్తారు, ముఖ్యంగా సామజికంగా ఆర్థికంగా వెనుకబడినవారితో కలసి మెలసి గమనం చేస్తు ఉంటారు.

విచారణ సలహా మండలి సభ్యులు – విచారణలో ఉన్న మరియ దళం, విన్సెంట్ డి పాల్ సొసైటి వంటి భక్త దళాలలో, పవిత్రాత్మ నూల్నికరణ ఉద్యమాలలో, మౌలిక క్రైస్తవ సంఘలతో కుడ చురుకైన పాత్ర వహిస్తారు, అలాగే జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో కొనసాగే శ్రీసభ పరిచర్యలన్నింటిలోను క్రియ పాత్ర పోషిస్తారు.

ఇలా విచారణ సలహా మండలి వారు. శ్రీసభ పాలనా భాధ్యతల నిర్వహణంలో భాగస్వాములు కాగలుగుతారు.

**ముగింపు**

ఈ విచారణ సలహ మండలాలు – ద్వితీయ వాటికన్ మహాసభ ఆదర్శం ప్రకారం, శ్రీసభ చట్ట ప్రకారమే ఏర్పడతున్న–ప్పటికి–వాటిల్లో ప్రశంసనీయంగా పనిచేస్తున్న సలహ మండలా చాల తక్కువ. మన విచారణల్లో ఉన్నవారందరు పునీతులు కారు. మన విచారణలో ఇలాంటి కార్యాలు నిర్వహించిన్నపటికి ఇంకా ఎంతో మంచి వినాశనం కోరుకునే వారు ఉంటారు. ఆటంకాలు కల్పిస్తుంటారు. అయితే ఇలాంటి సమస్యలు సవాళ్ళు ఎన్ని ఉన్నప్పటికీ ఉత్సాహవంతులైన విచారణ గురువు ఉంటే సమర్ధులైన 'సలహా మండలి సభ్యులు' తోడుగ అన్ని సమస్కలు పరిష్కారమవుతాయి.

క్రైస్తవ సంఘంలో పది మందికి జరిగే మేలు ప్రత ఒక్కరికి చెందుతుంది. ఒకరికి వ్యక్తిగతంగా అందరికీ చెందుతుంది. అందరం కలసి కట్టుగా పవిత్రాత్మ శక్తి పై ఆధారపడతూ ప్రభువు విలువలతో కృషి చెద్దాం.

❋ ❋ ❋ ❋

# 11. పాఠశాలల్లో పిల్లలకు విశ్వాస బోధన సమగ్రంగా నిర్వహించే మార్గదర్శిని

– బ్రదర్ తురకా మహేష్

## పరిచయం



పిల్లలకు చిన్న వయస్సులోనే విశ్వాస బోధనను అందించడం వారి జీవితానికి స్థిరమైన మౌలిక దిక్సూచి కావడమే కాక, నైతిక విలువలు కలిగిన బాధ్యతాయుత వ్యక్తులుగా ఎదిగే విధంగా వారి మనసుల్లో స్ఫూర్తిని నాటుతుంది. ప్రతి ఉపాధ్యాయుడు తమ వ్యక్తిగత ప్రయోజనాని కన్నా విశ్వాస మార్గదర్శిగా మానసికంగా తానూ సిద్ధం కావడం అవసరం. ఎందుకు అంటే ప్రస్తుత సమాజములో ప్రజలు దైవ భక్తి మరచి, నైతికి విలువలు మరిచి సొంత ప్రయోజనాలకోసం ఎంత దూరం అయినా వెళ్తున్నారు, ఏపనైనా చేస్తున్నారు. వారికి కేవలం వారి ప్రయోజనం అభివృద్ధి తప్ప సాటి సహోదరునిపట్ల ఉండవలసిన బాధ్యత మరియు సోదర ప్రేమ అంతరించిపోతున్నాయి. ఈ సమయంలో మనం ఈ పరిస్థితులను మార్చాలి అంటే ఆ మంచి లక్షణాలను చిన్నప్పటినుండే పిల్లలో నింపాలి. అది కేవలం పాఠశాలలో మాత్రమే సాధ్యం. ఎందుకు అంటే ఒక వ్యక్తి పరిణితి చెందే సమయం పాఠశాల జీవితం ఆ సమయాన్ని సరిగ్గా ఉపయోగించుకొని నేర్చుకొనే విషయాలే మన జీవితంలో కూడా చేస్తాం అందుకే పెద్దవాళ్ళు అన్నట్టు మొక్కై వంగనిది మ్రానై వంగునా అన్న నానుడి ఈ విషయాన్ని మనకు సరిగ్గా వివరిస్తుంది.

### 1. వయస్సుకు తగ్గ విశ్వాస బోధన 5–7 సంవత్సరాల పిల్లలు

చిన్న పిల్లలకు దేవుని ప్రేమ, దేవుడు మనతో ఉన్నాడు అనే నమ్మకాన్ని

చిన్న చిన్న కథలు, చిత్రాలు, పాటలు, అందంగా చెప్పిన ప్రార్థనల ద్వారా వివరించాలి.

ఉదాహరణలు: దేవుడు నన్ను ఎప్పుడూ ప్రేమిస్తారు. ప్రతి రోజు ప్రార్థన చేయాలి.

## 8-12 సంవత్సరాల పిల్లలు

ఈ వయస్సులో శాస్త్ర సంబంధిత అంశాలను, క్రీస్తు జీవిత విశేషాలను, విశ్వాస పఠనాలు, సామాజిక విలువలు, క్రీస్తు వ్యక్తిత్వాన్ని కథల ద్వారా వివరించాలి.

ఉదాహరణలు: యేసు మనపై ఉన్న ప్రేమ చేత మరణించారు మనలను పాపము నుండి విముక్తులను చేసారు. కాబట్టి మనకు తెలిసిన వారిని మనం క్షమించాలి.

## 2. తరగతి వాతావరణం శాంతంగా ఉండేలా చేయండి

తరగతి ప్రారంభంలో ప్రార్థన, బైబిల్, జపమాల, యేసు స్వరూపం/చిత్రం ఉంచడం వల్ల వారు దేవుని ఉనికిని గుర్తిస్తారు. పిల్లలు లోపలికి రాగానే హాయిగా స్వరూపమును చూస్తూ ఆధ్యాత్మిక గీతాలు వినిపించండి.

తరగతి గది పవిత్రతను గౌరవించేలా పిల్లలకు సూచించండి. ప్రతి పండుగ, కాలానుసారంగా తరగతి గదిని అలంకరించండి.

## 3. బోధనా విధానాలు, ప్రార్థనలు మరియు గ్రంథాల పఠనం

ముఖ్యమైన ప్రార్థనలను పిల్లలతో ప్రతిరోజూ చెప్పించండి. పరలోక ప్రార్థన, మంగళవార్త ప్రార్థన మరియు విశ్వాస సంగ్రహం వంటి ప్రార్థనలు బాగా నేర్పించాలి. పెద్ద పిల్లలచేత చిన్న చిన్న బైబిల్ కథలను చదివించండి. పునరావృతం, జ్ఞాపకశక్తి: దేవుడు ఎవరు? దేవుడు మన సృష్టికర్త. వంటి రెండు పదాల ప్రశ్నలు, సమాధానాలు పునరావృతం చేయించండి. పిల్లలకు చిన్న చిన్న గీతాలు, పద్యాలు ఆలపించించండి.

**కథనాలు, డ్రామాలు, దృశ్యాలు:** పూర్వ నిబంధన-నూతన నిబంధన కథలు బోధించడంలో వివిధ చిత్ర పుస్తకాలు, చిన్న నాటకాలు వాడడం వారిని ఆసక్తితో వినేలా చేస్తుంది. చిన్న, చిన్న సంఘటనలను పిల్లలతో చర్చించండి.

చర్చలు, ప్రశ్నలు-సమాధానాలు: మీరు ఎప్పుడైనా సహాయం చేసిన సందర్భాలు చెప్పండి? ఇటువంటి రోజువారీ అంశాలపై చర్చించండి. చిన్న గ్రూపులు చేసి వారి దృష్టికోణాన్ని తెలుసుకోండి.

**4. ఆచారాలు**

పిల్లలకు చిన్నప్పటినుండి సంస్కృతి సంప్రదాయాలను పరిచయం చేస్తూ వాటి యొక్క అర్థాలను వారికి పరిచయం చేస్తూ ప్రాంతపు ఆచారాలలో జ్ఞానవంతులను చేయగలగాలి. మరి ముఖ్యంగా శ్రీసభ దివ్యసంస్కారాలు గురించి మరింత జ్ఞానాన్ని పిల్లల్లో పెంపొందించాలి. దేవాలయంలోని వస్తువుల ప్రాముఖ్యతను చూపిస్తూ వారు ప్రార్థనలో ఎదిగేలా తోడ్పడాలి.

**5. నైతిక విలువల బోధన**

పిల్లలకు మంచి, చెడు మధ్య తేడా, సన్మార్గంలో నడవడం, సహాయపడటం, మానవ సంబంధాలలో నిజాయితీ, శ్రమ గౌరవం, శాంతి వంటి విలువలు పెంపొందించేలా పరిశుద్ధ గ్రంథాన్ని ఆధారంగా చేసుకుని, పరిశుద్ధ గ్రంథంలో చూపబడిన వ్యక్తుల ఆదర్శాన్ని చూపిస్తూ, సంక్షోభంలో కూడా నిజాయితీ అనుసరించడం ఎలా? వంటి ప్రశ్నలకు సమాధానం తెలియజేయాలి.

**6. తల్లిదండ్రుల బాధ్యత**

తల్లిదండ్రులు బాధ్యతగా వారానికి ఒక్కసారైనా దయచేసి ఇంట్లో చేసే చిన్న ప్రార్థనలో పిల్లలను అనుసంధానిస్తూ ప్రార్థన యొక్క విలువను వారికి తెలియజేస్తూ ఉండాలి. ఇంట్లో కూడా పిల్లల విశ్వాసయాత్ర కొనసాగేలా చేయడం సమగ్ర మార్గదర్శక ఫలితమవుతుంది.

**7. శ్రీసభ ఉత్సవాలు మరియు మహోత్సవాలలో**

పిల్లల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ పరిశుద్ధ గ్రంథజ్ఞానాన్ని పిల్లలకు అందించే లాగున బైబిల్ కథల పోటీలు, గీతరచన, డ్రాయింగ్ పోటీలు, డిబేట్లు నిర్వహించండి. పబ్లిక్ స్పీకింగ్, నాయకత్వ లక్షణాలు, వ్యాకరణ పరిజ్ఞానం పెరిగేలా కార్యక్రమాలు చేయండి, వారిచే నిర్వహించండి.

**8. అనుభవ పూర్వకంగా సృజనాత్మకత**

సృజనాత్మకతతో కూడుకున్న విషయాలను పిల్లలకు బోధిస్తూ పరిశుద్ధ

గ్రంథాన్నిగా ఆధారంగా చేసుకుంటూ పిల్లలలో సృజనాత్మకత వైపు ఆసక్తిని పెంపొందించాలి. సంఘటనలపై చూసినది, నేర్చుకున్నది తమ తల్లిదండ్రులకు వివరణగా చెప్పేలా ప్రోత్సహించండి.

**9. వాక్యాన్ని అమలు చేసే ఉపాధ్యాయ ధోరణి**

పిల్లల్లో ఆసక్తి లేకపోతే పట్టించుకోకుండా, నూతన, సృజనాత్మక పద్ధతులతో బోధించండి. ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం ద్వారా వారి ఆలోచన-విస్తృతిని పెంచండి. మంచి సమాధానాలను ఇచ్చే పిల్లలను అభినందించండి.

**10. విలువలు**

విద్యార్థినీ విద్యార్థులలో సామూహిక స్పృహ, సత్య నిష్ఠ, సేవా భావన, బాధ్యత, ధైర్య స్వభావం వంటి విలువలను బోధించండి. "ధనము కంటే ధర్మమే గొప్పది" అనే భావనను నాటండి. పిల్లలు వ్యక్తిగతంగా ఎదగడానికి సరైన మార్గాన్ని నిర్దేశించండి.

**11. బాల్య విశ్వాసాన్ని నూతన దిక్కు సాధించేందుకు మార్గదర్శకం**

బాల్యంలో పొందే విశ్వాస బోధన, పిల్లల జీవితంలో అసాధారణమైన ప్రభావాన్ని చూపుతుంది. పాఠశాలలో విశ్వాస బోధన ద్వారా పిల్లలు అనుదిన జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనడానికి అవసరమైన ఆధ్యాత్మికలో వారిని వారు బలపరచుకుంటారు. ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయి నుంచి విశదీకరణ స్థాయివరకు పిల్లలు విశ్వాస విషయాలను వివరంగా అర్థం చేసుకునేలా చేయాలి. పిల్లలు ప్రతి విషయాన్ని ప్రశ్నించే స్వభావాన్ని కలిగి ఉంటారు. వారి ప్రశ్నలకు ఓర్పుతో, సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వాలి. పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దేలా ప్రేమ, ఆదరణ, సహనం, క్షమ, దయతో ఆరోపణలు నిత్యం సవరిస్తూ ఉండాలి.

**12. క్రియాశీలక విద్యా**

క్రియాశీలక విద్యా పద్ధతులు వాస్తవిక అనుభూతి కలిగించే ఉత్సాహపూర్వక కార్యక్రమాలు పిల్లల్లో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయి. క్రైస్తవ విలువలు ప్రతిరోజూ ప్రజ్ఞాపూర్వకంగా అలవర్చటానికి నీతి కథలు, ఆటలు, శిల్పకళ, లోతైన కథనాలపై చిన్న డిబేట్లు, శ్లోక విన్యాసాలు వంటివి వినియోగించాలి. పిల్లలకు ప్రతి రోజూ ఒక మంచి పనిని చేయడం అలవాటు చేసేట్లు

ప్రోత్సహించాలి. పిల్లలదైన క్రియాత్మక విద్యా పద్ధతులు (హ్యాండ్-ఆన్ లెర్నింగ్) ఉపయోగించాలి. ఉదాహరణకు: బైబిల్ ప్రకరణాన్ని చిన్నపాటి మోడల్స్ ద్వారా చేయించటం, నాటకాలు వేయించడం. వారాంతాల్లో పిల్లలకు తమ ఇంట్లో జరిగిన చిన్న చిన్న కథ/పాఠాన్ని తరగతిలో పంచుకోవాలని సూచించాలి. బైబిల్ అధ్యయన చిట్కాలు ఇవ్వడం ద్వారా పిల్లల్లో స్వతంత్రంగా పరిశీలన, ఆత్మపరిశీలన మెలకువ పెరుగుతుంది.

## 13. విశ్వాస బోధన తోపాటు సమకాలీన సామాజిక విలువల అవగాహన

పాఠశాలలో విద్య దానికే పరిమితం కాకుండా, సమకాలీన సమాజంలో పిల్లలు తమ పాత్రను తెలుసుకునేలా చేయాలి. విశ్వాస బోధనలో పిల్లలకు సమానత్వం, సహనం, విధేయత, క్రమశిక్షణ వంటి సామాజిక నైతిక విలువలను వివరించాలి. సహాధ్యాయులతో మూడింటిలో ముఖ్యమైన రంజనాన్ని, సహజవాదాన్ని, బాధ్యతను పెంచాలి. సహోదర భావన, విశ్వాసంలో సమానత్వం, దీపావళి, క్రిస్మస్, రంజాన్ వంటి పండుగల సాంప్రదాయలతో మానవ విలువలు వంటి అంశాలను కలిసి తెలుసుకునేలా పిల్లలను ప్రోత్సహించాలి. పిల్లల్లో మతసామరస్యాన్ని, ఇతరులను గౌరవించడాన్ని ప్రాధాన్యతతో బోధించాలి.

## 14. ఆధ్యాత్మిక సంప్రదాయాలు

ఆధ్యాత్మిక సంప్రదాయాలు చర్చింపవలసిన ఆధునిక మజిలీలు పాఠశాలల్లో వార్షికంగా ప్రతి మత ఉత్సవాన్ని, క్రీస్తు పరిచర్య పనుల ప్రాముఖ్యతను వివరించాలి. పిల్లలతో పాటు ఊహ, అభ్యాస, పరిశీలనలపై పోటీలు నిర్వహించాలి. ఉదాహరణకు: నా జీవితం - నా విలువ అనే అంశంపై సంక్షిప్త వచన రచన. పిల్లలకి ఆసక్తికరమైన ప్రయోగ పాఠాలు (యాక్షన్ - లెర్నింగ్) ఇవ్వాలి. పాఠ్యానికి సంబంధించి చిన్న ప్రయత్నాలను తరగతి గదిలో ప్రదర్శించించాలి.

## 15. నాయకత్వ నైపుణ్యాలు

సామాజిక అభివృద్ధి పాఠశాలల్లో పిల్లల నాయకత్వ లక్షణాలను బలోపేతం చేసేందుకు, తరగతిలో సిపిఎల్ (క్లాస్ ప్రెఫెక్ట్ లీడర్), గ్రూపు లీడర్ వ్యవస్థలు ప్రవేశపెట్టాలి. ప్రతి పిల్లను సమానమైన అవకాశాలతో ప్రోత్సహించాలి, వారి

అభిప్రాయాలను గౌరవించాలి. విశ్వాస బోధన కొనసాగే తరగతిలో విద్యార్థిని–విద్యార్థి సమన్వయాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యకలాపాలు, సమూహ చర్చలు నిర్వహించాలి. హెూలీ వన్, బోధనా డైరీ, వీక్లీ టీచింగ్ రిఫ్లెక్షన్ వంటి ఆసక్తికరమైన పద్ధతులను ఉపయోగించాలి.

## 16. ఉపాధ్యాయుల పాత్ర

ఉపాధ్యాయుల పాత్ర ఉపాధ్యాయుడు సుదీర్ఘంగా అధ్యయనం చేసుకొని, బాలభావనలకు మించిన ఆలోచనలతో, మూల్యాంకనాల ద్వారా విద్యార్థి అభివృద్ధిని సులభంగా గుర్తించగలడు. ప్రతి పిల్లలలోని ప్రత్యేకతను గుర్తించి, వారికి తగినదానికి ప్రోత్సాహాన్నివ్వాలి. తరచుగా అభినందనలు, చక్కటి ప్రోత్సాహవాక్యాలు ఇవ్వడం ద్వారా పిల్లలకు ధైర్యాన్ని అలవాటు చేయాలి. పిల్లలోని ప్రతిభను గుర్తించేందుకు వారిని వేదికలపై ప్రోత్సహించాలి. అవసరమైతే తల్లిదండ్రులను అభినందించాలి.

## 17. మౌళిక విశ్వాస బోధన

ఈ విధంగా, మౌలిక విశ్వాస బోధనతోపాటు వాస్తవిక జీవన నైపుణ్యాల అభివృద్ధికి పాఠశాలల్లో సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా విశ్వాస బోధన ను అమలు చేయాలి. ప్రతి విద్యార్థి జీవితం విశ్వాసం, నైతికత బలం, సేవభావం, నాయకత్వ నైపుణ్యాలు, క్రమశిక్షణ, సమాజాన్ని ప్రభావితం చేసే లక్షణాలతో తీర్చిదిద్దబడాలి. ఈ మార్గదర్శిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ కలసి అనుసరించినపుడు – బాల్య విశ్వాసం, ఆదర్శ నైతికత, సమాజంలో ప్రభావవంతమైన వ్యక్తిత్వం అనేది అలవడుతుంది.

## ముగింపు

పాఠశాలల్లో పిల్లలకు విశ్వాస బోధన ఒక ప్రక్రియ కాదు – ఇది జీవన వైద్యం. ప్రార్థన, అన్వయశీలత, అనుభవం, ప్రేమ, విశ్వాసం, నమ్మకాన్ని నాటి మరియు పిల్లల్లో ఇనుమడింప చేయుటకు విశ్వాస బోధన నాంది పలుకుతుంది. ప్రతి ఉపాధ్యాయుడు – ప్రార్థనాత్మకంగా సిద్ధమై, పిల్లలను ఆధ్యాత్మికంగా నడిపించుకునే విధంగా వాటిని ఏర్పాటు చేసిన పద్ధతులను రూపొందించాలి. ప్రతి పిల్లవానిలో విశ్వాసం కొలువై, జీవితం వెలుగులు విరజిమ్మేలా చేయడమే ప్రధాన లక్ష్యమై ఉండాలి.

# 12. మరియదళం ద్వారా విశ్వాస బోధన

– బ్రదర్ ఎక్కిరాల శౌరి రాజు

## చరిత్ర



మరియ దళాన్ని 1921 సెప్టెంబర్ 7న ఐర్లాండ్ దేశంలోని డబ్లిన్ నగరంలో ఫ్రాంక్ డఫ్ స్థాపించారు. ఆయన ఆలోచన ఏమిటంటే, కాథలిక్ లైకులు (సాధారణ విశ్వాసులు) తమ బాప్తిస్మ వాగ్దానాలను నెరవేర్చుతూ, సంఘానికి తమ అంకితభావాన్ని ప్రార్ధనతో మరియు సోదరత్వంతో కూడిన ఒక సంఘటిత నిర్మాణంలో జీవించగలిగేలా సహాయం చేయడం. ప్రారంభంలో ఇది కేవలం మహిళలకు మాత్రమే అందుబాటులో ఉండేది. 1929లో స్త్రీలే కాకుండా ఇతర పురుషులు ఇందులో చేరారు. తొలి దశలో దళ సభ్యులు ఆసుపత్రులను సందర్శించేవారు, కానీ త్వరలోనే వారు పేదలకు, ముఖ్యంగా డబ్లిన్‌లోని వ్యభిచారిణుల మధ్య సేవలు అందించసాగారు.

ఫ్రాంక్ డఫ్ 1928లో మరియ దళ హ్యాండ్‌బుక్ ద్వారా దళ విధానాన్ని ఏర్పాటు చేశారు. మరియ దళం ఐర్లాండ్ నుండి త్వరగా ఇతర దేశాలకు, ఖండాలకు వ్యాప్తి చెందింది. ఆ కాలంలో అనేకులు (పూజారి కాని విశ్వాసులు) ప్రత్యక్షంగా అపోస్టలేట్ చేయడం కొత్త ఆలోచన కాబట్టి కొంతమంది అనుమానంతో చూశారు. కానీ 1931లో రెండవ పయస్ పాపుగారు మరియ దళాన్ని ప్రశంసించాక ఆ అనుమానాలు తొలగిపోయాయి.

## దళ నిర్మాణం

మరియ దళం యొక్క వ్యవస్థ రోమా సైన్యం నిర్మాణాన్ని ఆదర్శంగా తీసుకుంది.

**ప్రెసిడియం:** దళంలోని అతి చిన్న యూనిట్, సాధారణంగా 4–20 మంది సభ్యులతో కూడి, ప్రతి వారం తమ పరిష్కిలో సమావేశమవుతుంది.

**క్యూరియా:** అనేక ప్రెసిడియాలను పర్యవేక్షిస్తుంది.

**కమిటీయం:** అనేక క్యూరియాలను పర్యవేక్షిస్తుంది (పెద్ద నగరం లేదా జిల్లా పరిధి).

**రేజియా:** పెద్ద ప్రాంతాలు (ఒక రాష్ట్రం లేదా ప్రావిన్స్) పర్యవేక్షిస్తుంది.

**సెనాటస్:** దేశం లేదా విస్తారమైన ప్రాంతం మొత్తాన్ని పర్యవేక్షిస్తుంది.

**కాన్సిలియం:** డబ్లిన్‌లోని కేంద్రమైన ఉన్నత స్థాయి, ఇది ప్రపంచవ్యాప్తంగా మరియ దళాన్ని పర్యవేక్షిస్తుంది.

ప్రతి స్థాయిలోనూ అధికారులు ఒకే విధంగా ఉంటారు: అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, ఖజాంచి మరియు ఆధ్యాత్మిక దర్శకుడు (పూజారి లేదా ధార్మికుడు తప్పనిసరి). మిగతా అన్ని పదవులునూ అనేకులు (పురుషులు/మహిళలు) చేపడతారు.

## సభ్యత్వం

దళంలో ప్రవేశం మరియు విరమణ బాప్తిస్మం పొందిన ప్రతి కాథలిక్‌కి సభ్యత్వం అందుబాటులో ఉంది. మొదట ప్రెసిడియాన్ని కొన్ని సార్లు సందర్శించిన తరువాత, ప్రొబేషనరీ మెంబర్‌గా చేరవచ్చు. ఇది మూడు నెలలు కొనసాగుతుంది. ఈ కాలంలో వారు హ్యాండ్‌బుక్ చదివి, ఇతర సభ్యులు చేసిన సేవలను విని, దళ విధానాన్ని నేర్చుకుంటారు. ముగిసిన తరువాత వారు చిలెజియన్ ప్రమిస్" అనే ప్రతిజ్ఞ చేసి, శాశ్వత క్రియాశీల సభ్యులవుతారు.

సభ్యత్వం క్రమశిక్షణ, అంకితభావంపై ఆధారపడి ఉంటుంది. సభ్యులు తమ సమయం, ప్రార్థనను దేవమాత మరియ ఉద్దేశ్యాలకు అంకితం చేస్తారు. విరమించాలనుకుంటే, వారు తమ ప్రెసిడియం అధ్యక్షుడికి తెలియజేస్తే సరిపోతుంది.

## సభ్యత్వ రకాలు

### క్రియాశీల సభ్యులు

ప్రతి వారం సమావేశాలకు హాజరవుతూ, ప్రతిరోజూ కత్తిరీన లెజియోనిస్ అనే ప్రార్థన (ప్రధానంగా మాగ్నిఫికాట్) చేస్తారు. వీరు చర్చి కోసం ప్రత్యక్ష సేవలు చేస్తారు. 18 ఏళ్ల లోపు ఉన్నవారు "లీజియన్ ప్రామిస్" చేయలేరు. అయితే వారు జూనియర్స్‌గా పరిగణించబడతారు.

### ఆక్సిలరీ సభ్యులు

ప్రతిరోజూ టెస్సెరా అనే పుస్తకంలోని ప్రార్థనలన్నింటినీ (పవిత్రాత్మ ప్రార్థనలు, జపమాల మొదలైనవి) చేస్తూ దళానికి ఆధ్యాత్మిక మద్దతు ఇస్తారు.

### అడ్జుటోరియన్లు

ఇవి ఉన్నత స్థాయి ఆక్సిలరీ సభ్యులు. వీరు ప్రతిరోజూ దివ్య కార్యాలయం (Divine Office) చదవాలి, మాస్‌లో పాల్గొనాలి.

### మరియదళం బలి పీఠం

- ప్రతి సమావేశంలో ఒక ప్రత్యేక అల్టర్ ఏర్పాటు చేస్తారు.
- మధ్యలో మరియ మాత విగ్రహం (సాదాసీదాగా ధరించిన, వినమ్రమైన, పవిత్రమైన రూపంలో, పామును కాళ్ల కింద నలిపి, చేతులు విప్పి నిలబడి ఉంటుంది).
- ఇరువైపులా పువ్వులతో రెండు వాసులు (సాధారణంగా రోజాలు).
- ముందు రెండు దీపస్తంభాలు వెలిగించి ఉంచుతారు.
- మరియ తల్లి కుడి వైపు వెక్సిల్లియం లెజియోనిస్ (దళ పతాకం) ఉంచుతారు. దీనిపై పవిత్రాత్మ పావురం రూపంలో, అలాగే మిరాక్యులస్ మెడల్ ఉంటాయి.
- ప్రార్థనలు, జపమాల ఆధ్యాత్మిక పఠనం, నివేదికలు, హ్యాండ్‌బుక్ నుండి పాఠాలు, కత్తిరీన లెజియోనిస్ మరియు చివర్లో ఆధ్యాత్మిక దర్శకుని బోధన (allocutio) ఉంటాయి. చివరగా ఫ్రాంక్ డఫ్ పవిత్రీకరణ కోసం ప్రత్యేక ప్రార్థన చేస్తారు.

## ఆధ్యాత్మికత

మరియ దళ ఆధ్యాత్మికత ప్రధానంగా సెయింట్ లూయిస్-మేరీ గ్రినియన్ డి మాంట్‌ఫోర్ట్ రాసిన ట్రూ డివోషన్ టు మేరీ పుస్తకంపై ఆధారపడి ఉంది. ఆయన బోధన ప్రకారం క్రీస్తుకు సంపూర్ణ అంకితభావం మరియ తల్లి ద్వారా సాధ్యమని చెప్పారు. ఈ ఆలోచన పునీత రెండవ జాన్ పాల్ పాపుగారు సహా అనేక పాపులపై ప్రభావం చూపింది.

ఫ్రాంక్ డఫ్ పవిత్రాత్మపై గాఢమైన భక్తి కలిగినవారు. ఆయన దృష్టిలో మరియ మాత పవిత్రాత్మకు కనబడే ప్రతిరూపం. అందుకే అన్ని ప్రార్థనలు, లీజియన్ ప్రమిస్ పవిత్రాత్మకు అంకితం చేయబడ్డాయి.

## మరియ దళం యొక్క ప్రధాన లక్ష్యం

- సభ్యుల పవిత్రత (ప్రార్థన, దివ్యసంస్కారాలు మరియు త్రిత్వానికి భక్తి ద్వారా).
- ప్రపంచ పవిత్రత (అపోస్టలేట్ మరియు సేవల ద్వారా).
- ఆ కాలంలో అనేకులు తమ పవిత్రత, ప్రపంచ పరివర్తన కోసం ఇలాగే సంఘటితంగా పనిచేయడం విప్లవాత్మక ఆలోచన. రెండవ వాటికన్ కౌన్సిల్ (1962-65) పత్రాలలో ఇటువంటి భావనను సమర్థించింది.

❋ ❋ ❋ ❋

# 13. పునీత విన్సెంట్ డి పాల్ సంఘం ద్వారా విశ్వాస బోధన

- బ్రదర్ ఓలిగింటి జోసెఫ్ డాల్ఫిన్

## ఉపోద్ఘాతం



సేవ ద్వారా విశ్వాసం గురించి చాటి చెప్పడం అనేది ఏసుప్రభువు తాను జీవించిన జీవన విధానమే మనకు ఒక ఉదాహరణ. నిజమైన విశ్వాసం కేవలం మాటల ద్వారా కాకుండా ప్రేమ పూర్వకమైన చర్యలు మరియు పనులు ద్వారా ప్రదర్శింపబడుతుంది. క్రీస్తు ప్రభువు తన శిష్యుల పాదాలను కడగటం ద్వారా, శిష్యులలో మరింత విశ్వాసం అధికమైనదని చెప్పుటలో ఎటువంటి అతిశయోక్తి లేదు. రూపం లేని దేవుడు రూపాన్ని ధరించి, మానవుడిగా జన్మించి, మానవులతో కలిసి పెరిగి, నిజమైన సేవ చేసి ప్రజల హృదయమునందు విశ్వాస బీజాలను నాటి వేశారు. దేవునియందు బలమైన విశ్వాసులుగా జీవించడానికి ప్రభువు తన శిష్యులను ఒకరికొకరు వినయంగా మరియు ఉదారంగా సేవ చేసుకోవడానికి ఒక నమూనాను ఉంచాడు. ఇతరులకు సేవ చేయడం ద్వారా, విశ్వాసం మరింత బలపడి క్రీస్తు ప్రేమను వ్యక్తం చేయవచ్చును. విశ్వాసం అనేది దేవుని మహిమార్థమై ఉండుటకు మన రోజు వారి క్రియలలో చిన్న చిన్న మంచి కార్యాలు చేయడం ద్వారా మన యొక్క విశ్వాసాన్ని మన తోటి వారు చూసి వారిని కూడా విశ్వాస బాటలో నడపగలిగే గొప్ప వాళ్ళం అవుతాము. మత్తయి 5:16లో ప్రజలు మీ సత్కార్యములను చూచి పరలోకమందున్న మీ తండ్రిని సన్నుతించుటకు మీ వెలుగును వారి ఎదుట ప్రకాశింపనిండు అనే

వాక్యానుసారముగా, సేవ ద్వారా మన విశ్వాసం చాటి చెప్పగలమని పునీత మత్తయి గారు చాలా చక్కగా వివరించారు.

## పునీత విన్సెంట్ డి పాల్ గారి జీవితం

పునీత విన్సెంట్ డి పాల్ గారు 1581లో 24 ఏప్రిల్ గాస్కొని అను పట్టణమునందు ఫ్రాన్స్ దేశంలో ఒక రైతు కుటుంబంలో జన్మించారు. ఆయన తన జీవనశైలిలో వినయపూర్వకమైన ప్రారంభాలను అధిగమించి తత్వశాస్త్రము, వేదాంత శాస్త్రమును చదివి ఒక కతోలిక గురువుగా అభిషేకం పొందారు. నిరుపేదల యందు తనకున్న సానుభూతిని వ్యక్తపరచి క్రీస్తు ప్రేమలో తనకున్న విశ్వాసాన్ని చాటి చెప్పారు. సంస్థాగత నైపుణ్యాలు మరియు క్రమబద్ధమైన దాతృత్వ సంస్థలు ఆసుపత్రులు మరియు మతాధికారుల శిక్షణ కార్యక్రమాలను స్థాపించడానికి ఈయన చేసిన కృషి ఎంతో వర్ణింప సాగనిది. పేదలకు సేవ చేయడం మరియు మతాధికారులను సంస్కరించడానికి తన జీవితాన్ని అంకితం చేశారు. మిషన్ సమాజం (విన్సేషియన్స్) ను మరియు సెయింట్ లూయిస్ డి మారిలాక్ గారితో కలిసి, డాక్టర్స్ ఆఫ్ చారిటీ అనే మఠకన్యల సంఘాన్ని కూడా స్థాపించారు. ఈయన 27 సెప్టెంబర్ 1660న తన 79వ యేట మరణించారు. ఈయన జీవిత విలువలను అనేక కతోలికేతరులు చదివి, రక్షణ పొంది, భక్తి మార్గంలో క్రీస్తు అనుచరులుగా పయనింప సాగారు. పన్నెండవ క్లీమెంట్ పోపుగారు 16 జూన్ 1737న ఈయనను పునీతులుగా ప్రకటించారు.

## విన్సెంట్ డి పాల్ సంఘస్థాపన మరియు దాని ఉద్దేశములు (సొసైటీ ఆఫ్ సెయింట్ విన్సెంట్ డి పాల్)

1833వ సంవత్సరంలో పారిస్ నగరంలో ధన్య ఫ్రెడ్రిక్ ఓజానమ్ చేత స్థాపింపబడిన ఒక అంతర్జాతీయ కతోలిక భక్తి సంస్థ. ఇది పేదలు మరియు అనగారిన వర్గాలకు వారి నేపథ్యంలో సంబంధం లేకుండా వ్యక్తి నుండి వ్యక్తికి ఆచరణాత్మక సహాయం మరియు సమాజం మద్దతు ద్వారా సేవ చేయడానికి అంకితం చేయబడింది. విన్సెంట్షియన్స్ అని పిలవబడే సభ్యులు, దాతృత్వ చర్యలు ద్వారా ఆధ్యాత్మిక వృద్ధిని కోరుతూ, క్రీస్తు విశ్వాసాన్ని ప్రకటిస్తారు

అవసరమైన వారికి కరుణ, ప్రేమ, ఉదార స్వభావం చూపుతూ వనరులను అందించడం ద్వారా క్రైస్తవ విలువలను నమూనా చేస్తారు. ఈ సంఘం ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తుంది. స్థానిక పారిస్ ఆధారిత సమూహాలు ఆకలి గున్న వారిని సంతృప్తి పరచడానికి నిస్సహాయములో ఉన్న వారికి సహాయం అందించడానికి మరియు పేదరికానికి గల కారణాలను తగ్గించడానికి వ్యవస్థాగత మార్పు కోసం కృషి చేయడానికి ప్రయత్నాలను సమన్వయం చేస్తూ క్రైస్తవ విశ్వాసం ప్రపంచ నలుమూలలా నేడు బోధింపబడుతుంది.

## విన్సెంట్ డి పాల్ సమాజం యొక్క ముఖ్య అంశాలు

**స్థాపన:** 1833లో ఫ్రాన్స్ దేశంలో పారిస్ నగరంలో ధన్య ఫ్రిడ్రిక్ ఓజానమ్ గారు స్థాపించారు. ఆ సమయంలో యువ విద్యార్థులు తమ క్రైస్తవ విశ్వాసాలయందు జీవించడానికి ఆచరణాత్మక మార్గాలను అన్వేషించారు.

**మిషన్ సేవ:** ఒక వ్యక్తి నుండి మరో వ్యక్తికి సేవ అందించడం మరియు సభ్యులలో ఆధ్యాత్మిక వృద్ధిని పెంపొందించడం ద్వారా అవసర ములో ఉన్న ప్రజలకు సహాయం చేయడం.

**విలువలు:** సభ్యులు సువార్త విలువలలో పాతుకుపోయిన పేదరికం, వినయం మరియు పంచుకునే స్ఫూర్తితో పార్గనిద్దేశం చేయబడతారు.

## కార్యకలాపాలు

సభ్యులు ఆకలిగొన్న వారికి ఆకలి తీర్చడంలో దోహద పడటం, అనారోగ్యంతో ఉన్న వారిని దర్శించి వారికి వైద్యం అందింప చేయడం, పేద విద్యార్థులను చదివించడం, వసతి లేకుండా మురికివాడలో నివసించే వారికి ప్రభుత్వ సేవలు అందించడంలో తమ వంతు ప్రయత్నం చేయడం, కరువు కాలంలో ఉండే వారికి నిత్యవసర సరుకులు అందించి వారికి ఊరట కలిగేలా చేయడం మొదలైనవి చేపడతారు.

## పోషకుడు

పేదలకు సేవ చేయడంలో ప్రసిద్ధి చెందిన ఫ్రాన్స్ దేశ గురువు పునీత విన్సెంట్ డి పాల్ గారి పేరు మీద ఈ సొసైటీ పేరు పెట్టారు.

## ప్రపంచ వ్యాప్తి ఉనికి

పునీత విన్సెంట్ డి పాల్ సంఘం నేడు భారతదేశంతో పాటు అనేక దేశాలలో ఉనికి కలిగి ఉన్న ఒక అంతర్జాతీయ సేవా సంఘం.

## సేవ ద్వారా విశ్వాస బోధన

మనయొక్క క్రియల ద్వారా మన క్రైస్తవ విశ్వాసాన్ని వ్యాప్తి చేయడం అంటే మన క్రీస్తు బోధనలను ప్రతిబింబించే దయ, కరుణ మరియు నైతిక చర్యల ద్వారా మన విశ్వాసాన్ని ప్రదర్శించడం. తద్వారా ఇతరులను మన విశ్వాసం మార్గం వైపు ఆకర్షించడం. పునీత యాకోబు రాసిన లేఖ 2:26లో ఆత్మ లేని శరీరము నిర్జీవమైనట్లే చేతలు లేని విశ్వాసము నిర్జీవమేవ అని పునీత యాకోబు గారు ఎంతో గొప్పగా విశ్వాసం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. మనం రోజువారి పనులను చిత్తశుద్ధితో వ్యవహరించడం, క్రీస్తు మాదిరి జీవించడం, మంచి సంబంధాలను పెంచుకోవడం, సేవా కార్యక్రమాలు చేపట్టడం, క్రీస్తు అనుచరులుగా ఒక ఉదాహరణగా ఉండడం. పునీత మాక్సిమస్ ది కన్ఫెసర్ గారు, పునీత సియాన్నపురి కత్తిరీనమ్మ గారు, పునీత మదర్ తెరెసమ్మ గారు, పునీత విన్సెంట్ డిపాల్ గారు, పునీత అసిస్సి ఫ్రాన్సిస్ గారు, ఇంకనూ ఎందరో మహానుభావులు తమ జీవితాల ద్వారా మరియు వారి యొక్క సేవ కార్యక్రమాల ద్వారా ప్రజలను విశ్వాస మార్గం వైపు తరలించారు. మత్తయి 25:40లో ఈ నా సోదరులలో అత్యల్పుడైన ఏ ఒక్కనికి మీరు ఇవి చేసినప్పుడు అవి నాకు చేసితిరి అని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను అని మన క్రీస్తు ప్రభువు పరలోక రాజ్యమునకై గొర్రెలను మేకలను వేరుపరిచే ఉపమానం ద్వారా మనకు తెలియజేసి ఉన్నారు.

## ధ్యానం

సేవ ద్వారా విశ్వాసాన్ని వ్యాప్తి చేయడానికి క్రైస్తవులుగా మనం ఎప్పుడూ వెనుకంజ వేయకూడదు. అవసరంలో ఉన్నవారికి ఆహారం మరియు ఆశ్రయం కల్పించడం వంటి దయగల చర్యల ద్వారా, ఇతరుల పట్ల ప్రేమగా నిండు మనసుతో సేవ చేయడం ద్వారా మరియు మంచి స్వభావం సమగ్రతతో కూడిన జీవితాన్ని గడపడం ద్వారా, సువార్త యొక్క పరివర్తన శక్తిని ప్రదర్శించడం

ద్వారా ఏసుక్రీస్తు వలే జీవింపగలం ఎందుకంటే మత్తయి సువార్త 20:28 లో మనిషి కుమారుడు సేవ చేయించుకోవడానికి రాలేదు, సేవ చేయడానికి మరియు అనేకులకు తన ప్రాణాన్ని ధారబోయడానికి వచ్చి యున్నాడని క్రీస్తు భగవానుడు తన సేవా భావం ద్వారా విశ్వాసాన్ని నెలకొల్పారు చివరికి సిలువపై మన కోసం మృతి చెందారు. మనం కూడా మన వంతు గొప్ప గొప్ప కార్యాలు చేయలేకపోయినా చిన్న చిన్న కార్యములందు మంచి ప్రేరణతో గొప్ప క్రైస్తవులగా సేవా భావం కలిగి మనం విశ్వాసంలో ఎదుగుతూ పరులను కూడా విశ్వాస మార్గంలో నడిపించేలా యత్నిద్దాం మరియు జీవిద్దాం.

# 14. క్రైస్తవ మౌలిక సంఘాల ద్వారా విశ్వాస భోధన

– బ్రదర్ బలసాని ప్రభుదాస్

**ఉపోద్ఘాతం**



చిన్న దీపం వెలిగితే చీకటి పారిపోతుంది, ఒక గుండె తెరచుకుంటే దేవుని కాంతి ప్రసరిస్తుంది, రెండు చేతులు కలిస్తే సోదరత్వం పెరుగుతుంది,మూడు మనసులు కూడితే క్రీస్తు అక్కడ ప్రత్యక్షమౌతాడు. ఈ సత్యాన్ని సజీవంగా అనుభవింపజేసిన వారు క్రైస్తవ మౌలిక సంఘాలు (BCCs). ద్వితీయ వ్యాటికన్ మహాసభ మనకు అందించిన నూతన ఊపిరితో, విశ్వాసులను కేవలం దేవాలయ గోడలకే పరిమితం కాకుండా, వారి ఇల్లు, వీధి, గ్రామం, పట్టణం వరకు సువార్తను విస్తరింపజేయడానికి పిలిచింది. అక్కడే ప్రార్థన గళం, అక్కడే వాక్య ప్రతిధ్వని, అక్కడే సోదరభావ సాక్ష్యం – ఇవన్నీ కలసి క్రీస్తు రాజ్యాన్ని ఇక్కడే ఆవిష్కరించాయి. క్రైస్తవ మౌలిక సంఘాలు అంటే కేవలం చిన్న సమావేశాలు కాదు. అవి ఆధ్యాత్మిక పునరుద్ధరణకు ఒక మార్గము, సాంస్కృతిక అన్వయానికి వేదిక, ప్రేమతో కూడిన సహవాసానికి జీవం, సమాజ రూపాంతరానికి విత్తనం. ప్రారంభ క్రైస్తవులు ఇళ్లలో, ఆవరణల్లో, గుహలలో కూడి రొట్టె విరిచి, వాక్యాన్ని పంచుకుని, ఒకరికొకరు బలమై నిలిచారు (అ.కా. 2:46). అదే ఆత్మను తిరిగి ప్రాణం పోసిన వారు ఈ క్రైస్తవ మౌలిక సంఘాలు (BCCs). ఇవి కేవలం చిన్న సమావేశాలు కావు. ఇవి “క్రీస్తు శరీరమంతా ఒకటే” (1 కొరింతీ 12:12) అనే సత్యానికి సజీవ సాక్ష్యం. ఇక్కడ ప్రతి మనిషి తన వరాన్ని పంచుకుంటాడు, ప్రతి కుటుంబం తన బాధను వెలిబుచ్చుతుంది, ప్రతి సంఘం తన విశ్వాసాన్ని చాటి చెబుతుంది.

## క్రైస్తవ మౌలిక సంఘము యొక్క చరిత్ర

కతోలిక విశ్వశ్రీ సభ చరిత్రలో ద్వితీయవ్యాటికన్ మహాసభలు శ్రీసభకు చెరగని మైలురాయిగా చిరకాలము నిలచి ఉంది. పునీత 23వ జాన్ పాపు గారి పిలుపుమేరకు 1962వ సంవత్సరంలో ప్రారంభమైన ఈ మహాసభ పునీత ఆరవ పౌలు పాపుగారి ఆధ్వర్యంలో 1965 వరకు జరిగిన ఈ మహా సభ శ్రీసభలో వినూత్నమైన నవయుగానికి నాంది పలుకుతూ ప్రజలను దేవుని వైపుకు మరింత చేరువయ్యేలా చేయగలిగింది. ఈ మహాసభ అందించిన నూతన ఒరవడి, ఉత్సాహంతో సువార్త వ్యాప్తి ప్రపంచ నలుమూలల నూతన ప్రణాలికలతో మొదలయింది. ప్రపంచంలోని ప్రతి వ్యక్తి దేవునికి సొంత ప్రజలుగా చూడటం మొదలుపెట్టింది. శ్రీసభ ఒడిలోనికి క్రీస్తు సహచరులుగా తండ్రికి బిడ్డలుగా జీవించే జీవితమునకు అందరూ అర్హులే అని గ్రహించగలిగింది. క్రీస్తుని సువార్త వ్యాప్తి నూతన విధానాలతో ప్రపంచ నలదిశల అద్భుతంగా కొనసాగుతున్న రోజులవి. కానీ అదే సమయంలో లాటిన్ అమెరికా దేశంలో ఆర్థిక సామాజిక సంక్షోభం మొదలైంది. ధనికులు పేదలు ఉన్నవారు లేనివారు అని వర్ణ వర్గ విభజన జరిగి పెద్ద వర్గం వారు చిన్న వర్గం వారిని దోచుకోవడం అనగదొక్కడం జరిగింది. ఈ సంక్షోభం క్రైస్తవ మతమును కూడా ప్రభావితం చేసింది. కేవలం ధనికులు మాత్రమే దేవాలయంలో ప్రార్థనలు దివ్యబలిపూజలో పాల్గొనడానికి వీలుగా ఉండేది పేదలను అణగారిన వర్గాల వారిని దేవాలయాల్లోకి రానిచ్చేవారు కాదు.

కానీ ద్వితీయ వ్యాటికను మహాసభ నుండి ప్రేరణ పొందిన క్రైస్తవ మత గురువులు అటు సమాజంలో ఇటు దేవాలయంలో ధనికులు పేదల పట్ల చూపుతున్న వివక్షతను క్రైస్తవ ధర్మానికి విరుద్ధంగా ఉన్నాయని గ్రహించి పేదల వైపు ఉండి వారి హక్కుల కోసం పోరాడారు. 1968వ సంవత్సరం కొలంబియాలోని మిడిల్ ఇన్ అనే పట్టణంలో లాటిన్ అమెరికా మేత్రాణులు ఒక పెద్ద సమావేశాన్ని ఏర్పరిచి. "శ్రీసభ పేదలతో ఉండాలి, వారి స్వరాన్ని వినాలి, వారి బాధను తన బాధగా మలుచుకోవాలని, పెద్ద పెద్ద దేవాలయాలలోనే కాదు చిన్న చిన్న ఇళ్లలో, గ్రామాల్లో, కుటుంబాల్లో కూడా విశ్వాసాన్ని పెంచాలి"

అని నిర్ణయించారు. కతోలిక గురువులు ఇతర క్రైస్తవులతో కలిసి పేదలందరినీ చిన్న చిన్న గుంపులుగా తయారుచేసి ఒకచోట సమావేశమై ప్రార్థనలో, దైవ వాక్య ప్రకటనల ద్వారా వారిని ఐక్యపరిచి, బానిసత్వపు బ్రతుకు నుండి విడుదల పొందే విధంగా మార్గ నిర్దేశాలను చర్చించుకునీ వారిని ఉత్సాహితులను చేసి వారి జీవితాలలో ఆశను నమ్మకాన్ని నెలకొల్పారు. గురువుల లేకపోయినా చిన్న చిన్న ప్రార్థన కుటుంబాలుగా మారి దేవుని వాక్యాన్ని ధ్యానించుకుంటూ వారి బాధలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ప్రార్థనలో గడిపేవారు. శ్రీసభ వీరి ప్రార్థన విధానానికి మద్దతు తెలుపుతూ వీరిని క్రైస్తవ మౌలిక సంఘాలుగా గుర్తించింది. అలా మొదలైన ఈ మౌలిక సంఘాలు కేవలం ప్రార్థనకే కాదు జీవన మార్పుకు కూడా ఒక మార్గం అయింది. అలా మొదటగా లాటిన్ అమెరికాలో గుర్తింపు పొందిన ఈ మౌళిక సంఘం అంచెలంచలుగా ప్రపంచమంతటా ప్రాచుర్యం పొంది అనేక దేశాల్లో గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో పేద మరియు సాధారణ ప్రజల మధ్య విస్తరించాయి. ఈ సంఘంలో ప్రతి సభ్యుడు స్వయంగా సువార్తను పంచుకుంటూ తమ జీవితాన్ని కూడా సువార్తకు అనుగుణంగా జీవిస్తూ ఇతరులకు ఆదర్శప్రాయమైన జీవితాన్ని జీవిస్తున్నారు.

## క్రైస్తవ మౌలిక సంఘాల యొక్క ప్రాముఖ్యత

క్రైస్తవ మౌలిక సంఘం అనేది చిన్న చిన్న ప్రార్థన కుటుంబాలు ఇందులో జ్ఞాన స్నానం పొందిన ఏ వ్యక్తి అయినా భాగస్వామ్యం పొందవచ్చును. "ఎక్కడైతే ఇద్దరూ లేదా ముగ్గురు నా నామమును కూడి నన్ను ప్రార్థిస్తారో వారి మధ్య నేను తప్పక ఉంటాను" (మత్తయి 18:20) అను క్రీస్తు వాక్యమును మూలంగా చేసుకుని ఈ మౌళిక సంఘం ఏర్పడినది. సాధారణంగా ఇందులోని సభ్యులు వారంలో ఒకసారి లేదా రెండుసార్లు తమ విచారణలో ఒక ప్రార్థన కుటుంబాలుగా సమావేశమై బైబిల్ గ్రంథ పఠనం చేసి వాక్యము ధ్యానిస్తారు. సభ్యులు వారి జీవిత సమస్యలను సమాజంలోని సమస్యలను మరియు ఆధ్యాత్మిక సమస్యలను పంచుకొని, సువార్త ప్రకారము పరిష్కారాన్ని కనుగొని సువార్తనుసారంగా ఏ విధంగా జీవించాలి అని తమ భావాలను పంచుకుంటారు. అదేవిధంగా విచారణ గురువుకు పలు కార్యక్రమాలలో సహాయపడుతూ ప్రజలం

మేలులు కోసము పలు స్వచ్ఛంద కార్యాలను చేపడతారు. ఈ మౌలిక సంఘంలో ప్రతి సభ్యుడు పెద్దవాడైన చిన్నవాడైనా వారు ఇతరులను ప్రభావితం చేసి సువార్త వ్యాప్తికై శ్రీ సభకు సహాయపడగలరు. "అందరి మేలు కొరకై ఒక్కొక్కరికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహించబడినది" (1 కోరింతీ 12:7) కనుక సంఘంలోని సభ్యులందరూ దేవుడు వారికి ఒసగిన విశేష వరములతో ద్వారా ఒకరినొకరు ప్రార్థనలో బలపరుచుకుంటూ దేవుని వాక్యాన్ని పఠించి అర్థం చేసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా వారి జీవితాలను మలుచుకుంటారు.

## ఆధ్యాత్మిక పునరుద్ధరణ

మౌలిక సంఘాలలోనీ సభ్యులు, కలసి పరిశుద్ధ గ్రంథాన్ని చదివి ప్రార్థించి అనుభవాలను పంచుకోవడం ద్వారా తమ ఆధ్యాత్మిక జీవితాన్ని పునరుద్ధరించుకుంటారు. ఇది ఒక సమూహంగా దేవునితో సంబంధాన్ని బలపరచగలుగుతుంది. ప్రతి వ్యక్తి దేవుని పట్ల విశ్వాసాన్ని మరింత అధికము చేసుకొనుటకు ఇతరులతో ప్రేమగా మెలగుటకు, క్రైస్తవ విలువలను పాటించుటకు ఈ మౌలిక సంఘం సహాయపడుతుంది. ఈ సమావేశంలో తమ జీవిత అనుభవాలను పంచుకోవడం ద్వారా వారు ఒకే కుటుంబంగా ఒకే క్రైస్తవ విశ్వాస పుత్రులుగా జీవించగలుగుతారు. స్వార్థపు జీవితం కాకుండా పరుల కోసం జీవించే క్రీస్తు సైనికులుగా మారతారు. ఇది చిన్న సమూహమైనప్పటికీ వారు ఆధ్యాత్మికంగా ఎంతో బలంగా తమను తాము మార్చుకొని ఇతరులను ప్రభావితము చేయగలుగుతారు.

## ప్రాంతీయ మరియు సాంస్కృతిక అన్వయం

మౌళిక సంఘాలు ప్రతి ప్రాంతంలోని సాంస్కృతిక, భౌగోళిక, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఏర్పాటు చేయబడతాయి. అంటే, ప్రతి సంఘం అక్కడి స్థానిక భాష, సంప్రదాయాలు, జీవన విధానంను పరిగణలోకి తీసుకుని, సువార్తను ప్రజలకు చేరుస్తుంది. ప్రతి ప్రాంతంలో మాట్లాడే భాషలో బైబిల్ చదవడం వల్ల ప్రజలకు సులభంగా అర్థమవుతుంది, హృదయానికి దగ్గరగా చేరుతుంది. పండుగలు, సామాజిక వేడుకలు, స్థానిక సంప్రదాయాల ద్వారా సువార్తను అనుసరించడం, ప్రజల చింతన విధానానికి దగ్గరగా సువార్తను

చేరవేయడంలో సహాయపడుతుంది. గ్రామీణ, పట్టణ, ప్రాంతీయ పరిస్థితులను బట్టి, పేదల పక్షాన నిలబడడం, విద్య, ఆరోగ్య, ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలు చేయడం, ఇలా ప్రజల జీవన సమస్యలకు అనుగుణంగా సేవలు చేస్తారు.

## BCC ప్రార్థనా క్రమము

భారతదేశంలో క్రైస్తవ మౌళిక సంఘాల (BCCs) ప్రార్థనా సేవా నిర్మాణం సాధారణంగా ఈ క్రింది విధంగా ఉంటుంది.

### 1. ప్రారంభ ప్రార్థన (Opening Prayer)

సభ్యులు కలసి ప్రార్థనతో సమావేశాన్ని ప్రారంభిస్తారు. దేవుని నామంతో ప్రార్థన చేయడం ద్వారా, సమావేశం ఫలవంతంగా ముగియుటకు పవిత్రాత్మ శక్తిని పొందుతారు.

### 2. బైబిల్ పఠనం (Bible Reading)

పరిశుద్ధ బైబిల్ గ్రంథము నుండి వాక్యమును చదివెదురు. పఠించిన వచనంపై చర్చలు జరుపుతారు. ఇలా ఒక్కొక్కరు తమ హృదయానికి హత్తుకుని నా బైబిల్ వచనమును అందరితో పంచుకుంటారు.

### 3. విశ్లేషణ మరియు అనుభవాన్ని పంచుకోవడం (Reflection and Sharing)

బైబిల్ వచనంపై సభ్యులు తమ అనుభవాలను పంచుకుంటారు. ఈ ప్రక్రియ ద్వారా, సభ్యులు ఒకరికొకరు ప్రేరణను అందిస్తారు.

### 4. విన్నప ప్రార్థనలు (Prayers)

సభ్యులు వ్యక్తిగత మరియు సామూహిక అవసరాల కోసం ప్రార్థనలు చేస్తారు. ప్రార్థనలు ద్వారా, సమాజంలో శాంతి మరియు ఐక్యత కోసం ప్రార్థనలు చేయబడతాయి.

### 5. సేవా కార్యక్రమాలు (Service Activities)

సభ్యులు సమాజంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. భవిష్యత్తులో వారి ద్వారా జరగబోయే పలు స్వచ్ఛంద కార్యక్రమాలను గూర్చి చర్చించుకుంటారు. ఈ కార్యక్రమాలు ద్వారా, క్రైస్తవ ప్రేమను సమాజానికి చేరవేయడం లక్ష్యం.

క్రైస్తవ మౌళిక సంఘాలు, ప్రార్థన ద్వారా, సేవ ద్వారా సభ్యుల ఆధ్యాత్మిక అభివృద్ధికి, సమాజ సేవకు, మరియు క్రైస్తవ విలువల ప్రాచుర్యానికి కృషి చేస్తాయి.

**ముగింపు**

క్రైస్తవ మౌలిక సంఘాలు మొదట ఒక చిన్న ప్రయత్నంలా మొదలయ్యాయి. కానీ నేడు ఇవి విశ్వాసజీవితానికి వెలుగుని నింపే ఒక పెద్ద అఖండ జ్యోతిగ మారింది. లాటిన్ అమెరికాలో పేదల మధ్య మొదలైన ఈ ఆలోచన, ద్వితీయ వ్యాటికన్ మహాసభ ప్రేరణతో ప్రపంచమంతట వ్యాపించింది. మన భారతదేశంలో ఇవి ప్రార్థనా కుటుంబాలు, సువార్తను పంచే వేదికలు, సమాజానికి సేవచేసే సాధనాలుగా రూపుదిద్దుకున్నాయి. పునీత 6వ పౌలు పాపు గారు “చిన్న క్రైస్తవ సంఘాలు సువార్తను సమాజంలో బలంగా పంచే మార్గాలు” అని ప్రోత్సహించారు. పునీత రెండవ జాన్ పాల్ పాపు గారు ఇవి కేవలం ప్రార్థనకే పరిమితం కాకుండా, న్యాయం మరియు ప్రేమతో కొత్త సమాజ నిర్మాణానికి ఉపయోగపడాలని చెప్పారు.ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలను విని, సువార్తను జీవంతో చూపించే సంఘాలుగా BCCలు ఉండాలి అని శ్రీసభ ఈ మౌలిక సంఘాలను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుంది.

భారతదేశంలో క్రైస్తవ మౌళిక సంఘాలు (BCC) కేవలం గ్రామాల్లోనే కాదు, పట్టణాల్లో కూడా విశ్వాసులను దగ్గరగా కలిపాయి. వేర్వేరు మతాలు, భాషలు, సంస్కృతుల మధ్య ఐక్యతను నిలబెట్టడానికి ఇవి వేదికలుగా మారాయి. CCBI మరియు CBCI కూడా ఎప్పటికప్పుడు ఈ మౌలిక సంఘాలను ప్రోత్సహిస్తూ, ప్రతి పరిషత్తులో, ప్రతి కుటుంబంలో ఇవి జీవించాలి అని చెబుతున్నాయి. అందువల్ల మనం చెప్పగలిగేది ఏమిటంటే క్రైస్తవ మౌలిక సంఘాలు ఒక చిన్న విత్తనం లాంటివి. కానీ ఇవి నేడు పెద్ద వృక్షంలా పెరిగి, అనేక కుటుంబాలకు ఆశ్రయం, ఆధ్యాత్మిక బలం, సువార్తకు సాక్ష్యం, సమాజ మార్పుకు  మార్గదర్శకమయ్యాయి.

❋ ❋ ❋ ❋

# 15. సమాజం తిరస్కరించినవారికి క్రైస్తవ బోధన

– బ్రదర్ చిన్నం హూపర్ వర్ధన్

## పరిచయం



సమాజ వ్యవస్థలో వ్యక్తులు వివిధ కారణాల వలన తిరస్కరణకు గురవుతారు. అందులో పేదరికం, దివ్యంగత్వం, సామాజిక అసమానతలు, పాపపు జీవితం, జాతి–లింగ వివక్షలు వంటి కారణాలు అవుతాయి. అలాంటి తిరస్కరణకు ప్రధాన కారణాలు. ఇటువంటి తిరస్కరింపబడిన వ్యక్తులు ఒంటరితనానికి, నిరాశకు మరియు మానసిక వత్తిడికి లోనయ్యే స్థితికి వారిని తీసుకెళ్తుంది. క్రైస్తవ బోధలు స్వయంగా ఈ తిరస్కరింపబడిన వ్యక్తులకు దేవుని కరుణ, అపరిమితమైన ప్రేమ మరియు సమానత్వం గల దృష్టితో వారిని దేవుని వైపు మరల్చే మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి. ఈ బోధనలు పవిత్ర బైబిల్ గ్రంథం, కతోలిక శ్రీసభ సత్యోపదేశము (Catechism of the Catholic Church - CCC) మరియు ఇతర అధికార పత్రాలు ఈ బోధనలకు ఆధారంగ నిలుస్తాయి.

వీటి లోని పాఠాల ద్వారా, సమాజంలో తిరస్కరింపబడినవారికి క్రైస్తవ బోధనలు ఎలా మార్గదర్శకాన్ని ఇస్తాయో, వారి ఆధ్యాత్మిక వృద్ధికి ఎలా తోడ్పడుతాయో వివరించబడింది. పవిత్ర బైబిల్ గ్రంథం మరియు అధికార పత్రాలు వివిధ ఉదాహరణలతో ఈ విశ్లేషణను బలపరచడం జరుగుతుంది.

క్రైస్తవ మత సిద్ధాంతాల్లో ప్రేమకు మరియు క్షమాపణకు అత్యధిక ప్రాధాన్యత ఉంది. యేసు క్రీస్తు బోధనలలో సమాజం విస్మరించిన, తిరస్కరించిన వారిని దేవుని రాజ్యంలోకి ఆహ్వానిస్తాయి. కతోలిక శ్రీసభ సత్యోపదేశము 2443 ప్రకారం, “దేవుడు పేదలకు సహాయం చేసేవారిని ఆశీర్వదిస్తాడు,

వారిని విస్మరించేవారిని శిక్షిస్తాడు” అని నేపథ్యం ఉంది. ఇది పేదలకు ప్రాధాన్యత (Preferential Option for the Poor) అనే సిద్ధాంతాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ ద్వితీయ వాటికన్ మహాసభ పత్రం *Gaudium et Spes* (1965)లో కూడా, మానవ గౌరవం మరియు సామాజిక న్యాయం అనే ముఖ్యమైన అంశాలని స్పష్టంగా వివరించింది.

## పవిత్ర బైబిల్ గ్రంథంలో తిరస్కరణకు గురైనవారి ఉదాహరణలు

పవిత్ర గ్రంథం అనేక ఉదాహరణతో సమాజ తిరస్కరణను ఎదుర్కొన్న వ్యక్తులకు దేవుని కరుణను వివరించారు. పాత నిబంధనలో దావీదు రాజు ఒక ప్రాముఖ్యమైన ఉదాహరణ. సాధారణ గొర్రెల కాపరి అయిన ఆయనను తన కుటుంబీకులు చిన్నచూపు చూసి వున్నారు. అయినప్పటికీ దేవుడు అతని హృదయాన్ని చూసి ఇశ్రాయేలీయులకు రాజుగా ఎన్నుకున్నాడు (సమువేలు మొదటి గ్రంథం 16:7). “దేవుడు నరుడు చూచిన చూపుతో చూడడు. నరుడు వెలుపలి రూపును మాత్రమే చూచును. కానీ దేవుడు హృదయమును ఆవలోకించును” అన్న వాక్యము తిరస్కరణ సమయంలో దేవుని దృష్టిని తెలుపుతుంది.

మరియొక ఉదాహరణ, రూతు మోవాబీయుల మహిళగా విదేశీగా ఉండి తిరస్కరణకు గురైన ఆమె, తన విశ్వాసం మరియు నీతి కారణంగా దేవుని కరుణని పొంది దేవుని ఆశీర్వాదానికి అర్హత పొందింది (రూతు 1:16). ఆమె క్రీస్తు వంశావళిలో భాగమైంది.

యెషయా 61:1 ప్రకారం, “పేదలకు శుభవార్త ప్రకటించుటకును కృంగిపోయిన వారికి ఉత్సాహము పుట్టించుటకును బంధీలకు విముక్తియు చేరలోనున్నవారికి విడుదలయు లభించునని తెలియజేయుటకును అతడు నన్ను పంపెన.” ఇది తిరస్కరించబడినవారిపై ప్రేమను స్పష్టం చేస్తుంది.

కొత్త నిబంధనలో, యేసు క్రీస్తు స్వయంగా తిరస్కరణను అనుభవించాడు (మార్కు 6:4). ఆయన జక్కయ్య వంటి పన్ను వసూళ్ళు చేసేవారిని (లూకా 19:9), కుష్ఠురోగులను మరియు సమరియా స్త్రీని స్వాగతించాడు. లూకా 15:4-7లోని తప్పిపోయిన గొర్రెపిల్ల యొక్క ఉపమానము పొలి, తన మార్గం

నుండి వైదొలిగిన వారిని ప్రభువు తిరిగి తన వద్దకు చేర్చుకుంటాడని తెలియజేస్తుంది. అలాగే, తప్పిపోయిన కుమారుని యొక్క ఉపమానము (లూకా 15:11–32) తప్పిపోయిన కుమారుడి యొక్క క్షమాపణ మరియు తండ్రి యొక్క స్వాగతం మీద బోధిస్తుంది. లూకా 16:19–31లో, ధనికుడు లాజరు యొక్క ఉపమానము, పేదల పట్ల అవగాహన లేకపోవడాన్ని హెచ్చరిస్తుంది.

## యేసు క్రీస్తు బోధనలు: ప్రేమ, సమానత్వం మరియు క్షమాపణ

యేసు క్రీస్తు బోధలు తిరస్కరించబడ్డవారికి ప్రత్యేకమైన ఆశ్రయంగా నిలుస్తాయి. మత్తయి 11:28లో యేసు, "భారముచే అలసి సొలసి వున్న సమస్త జనులారా! నా యొద్దకు రండు. మీకు విశ్రాంతిని నొసగెదను." అని ఆహ్వానిస్తాడు, ఇది ఓ ఆత్మీయ విశ్రాంతిని, ఆదరణను సూచిస్తుంది. లూకా 4:18–19లో యెషయా ప్రవచనాన్ని సూచిస్తుంది, "పేదలకు సువార్త బోధించుటకును ఆయన నన్ను అభిషేకించెను చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును కలిగించుటకును, పీడితులకు విమోచనము కలుగ చేయుటకును, ప్రభుహితమైన సంవత్సరమను ప్రకటించుటకు ఆయన నన్ను పంపెను" దీని ద్వారా మనకు దేవుని రాజ్యం తిరస్కరింపబడిన వారి కొరకు తెరచిఉన్నదని తెలియజేస్తుంది.

క్రైస్తవ బోధనలలో ప్రేమ సిద్ధాంతం అత్యంత ప్రాముఖ్యమైనది. మార్కు 12:31లో "నిన్ను నీవు ప్రేమించుకొనునట్లు నీ పొరుగు వానిని ప్రేమింపుము" అనే ఆజ్ఞ బలంగా ఉంది. లూకా 10:25–37లోని "మంచి సమరీయుని" ఉపమానం ద్వారా మనకు తెలియజేస్తున్న విషయం ఏమిటంటే, సామాజిక హద్దులను దాటి ప్రత్యక్ష ప్రేమను ప్రదర్శించాలి. కథోలిక శ్రీసభ సత్యోపదేశము 1931 ప్రకారం, "మానవుల మధ్య సమానత్వం దేవుని సృష్టి నుండి ఉద్భవిస్తుంది" ఇది తిరస్కరణకు వ్యతిరేకంగా నిలబడే సూత్రం.

క్షమాపణ కూడా క్రైస్తవ బోధనలో కీలక అంశం. మత్తయి 18:21–22లో యేసు అపరిమితమైన క్షమాపణను సూచిస్తాడు. లూకా 23:34లో, క్రీస్తు సిలువపై "తండ్రీ, వీరిని క్షమింపుము" అని ప్రార్థించి, పాపులకు విముక్తికిని అనుమతిస్తాడు. పదమూడవ లియో పాపుగారు యొక్క అధికార పత్రం *Rerum*

*Novarum* (1891)లో పేదల హక్కులు మరియు సామాజిక న్యాయం అశించినట్టు, క్షమాపణ తదితర సూత్రాలు తిరస్కింపబడిన కార్మికులకు సంబంధించిన ప్రజాస్వామ్యం మరియు న్యాయాభివృద్ధి గల సందేశాలను పంచుతాయి.

## తిరస్కరణలో ఆధ్యాత్మిక వృద్ధి మరియు సమాజ సేవ

తిరస్కరణను మన ఆధ్యాత్మిక జీవితానికి, సమాజ సేవకు ఒక ప్రత్యేక అవకాశం అని భావించాలి. పౌలు రోమీయులకు వ్రాసిన లేఖ 5:3–5 ప్రకారం, "బాధలు సహనాన్ని, సహనం ఆశను కలిగిస్తాయి" అని చెప్పబడింది. అలాగే, పౌలు కోరింతీయులకు వ్రాసిన రెండవ లేఖ 12:9లో "బలహీనత యందు నా శక్తి పరిపూర్ణమగుచున్నది" అనే వాక్యం బలహీనతలో దైవ శక్తి పరిపూర్ణమై ఉంటుందని ప్రామాణికంగా బోధిస్తుంది. కీర్తనలు 34:18లో కూడా దేవుడు వేద హృదయవిదారకులకు సమీపంలో ఉంటాడు" అనేది తిరస్కరణలో దేవుని ప్రేమను సూచిస్తుంది.

క్రైస్తవులు సమాజ సేవలో కార్యసాధక పాత్ర పోషించాలి. కథోలిక శ్రీసభ సత్యోపదేశము 2447 ప్రకారం పేదలకు సహాయం చేయడం క్రైస్తవులయొక్క బాధ్యతగా భావించబడింది. ఫ్రాన్సిస్ పాపుగారు యొక్క అధికార పత్రం *Laudato Si* (2015) పర్యావరణం మరియు పేదల మధ్య సంబంధాన్ని పేర్కొని, తిరస్కరించబడినవారికి సమగ్ర సేవను ప్రోత్సహిస్తుంది.

పౌలు ఎఫెసీయులకు వ్రాసిన లేఖ 4:22–24లో పాత జీవితాన్ని వదిలి కొత్త జీవితం ధరించాలని బోధించడం ద్వారా, తిరస్కరించబడినవారి స్వయంపరిణామం ద్వారా సమాజంలో సానుకూల ప్రభావం చూపించవచ్చని తెలియజేస్తుంది.

## ఆధునిక సమాజంలో అనువర్తనం

ఆధునిక సమాజంలో తిరస్కరణ పలు రూపాల్లో కనిపిస్తుంది, ముఖ్యంగా జాతి వివక్ష, మానసిక ఆరోగ్య సమస్యలు వంటివి కనబడుతాయి. పునీత పౌలు గలతీయులకు వ్రాసిన లేఖ 3:28లో "ఏలయన క్రీస్తుయేసు నందు మీరు అందరును ఒక్కటే" అనే వాక్యం సమానత్వం మేరకు మనమందరం

క్రీస్తు యేసులో భాగమని తెలుపుతుంది. కతోలిక శ్రీసభ సత్యోపదేశము 1929-1933 ప్రకారం, మానవ గౌరవమే సమానత్వానికి ఆధారం. సమాజంలో తిరస్కరణకు గురైనవారిని పునరావాస ప్రదేశాలలో, కౌన్సిలింగ్ కార్యలయములలో ఉంచి వారికి సహాయం అందించడం ద్వారా ఎంతో దోహదపడగలం..

పౌలు రోమీయులకు వ్రాసిన లేఖ 8:38-39లో "మనకు లభించిన దేవుని ప్రేమ నుండి మనలను ఏదియు వేరు చేయజాలదు" అనే విశ్వాసాన్ని బలోపేతం చేస్తుంది. ఆ విశ్వాసంతో ప్రార్థన చేయడం ద్వారా మనం శాంతిని అనుభవించగలం.

## ముగింపు

సమాజంలో తిరస్కరణకు గురైనవారికి క్రైస్తవ బోధనలు ఒక దైవ ఆశ్రయంగా నిలుస్తాయి పవిత్ర బైబిల్ గ్రంథం, కతోలిక శ్రీసభ సత్యోపదేశము మరియు ఇతర అధికార పత్రాలు ప్రేమ, క్షమాపణ, న్యాయాన్ని ప్రధానంగా బోధిస్తాయి. ఈ సిద్ధాంతాలను అనుసరించడం ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం ఉన్న సమాజాన్ని నిర్మించవచ్చు. దేవుని అపరిమితమైన కరుణ తిరస్కరణకు గురైన వారిని ఆశీర్వదిస్తుంది.

# 16. గురు విద్యార్థులకు విశ్వాస బోధన యొక్క ప్రతిష్టత మరియు ఆవశ్యకత

- బ్రదర్ దొప్పలపూడి రవీంద్ర

## ఉపోద్ఘాతం



ప్రతి ఒక్కరూ దేవుని పిలుపును పొందుతుంటారు. బైబిల్ గ్రంథంలో దేవుడు అనేక మందిని తనకు సాక్షులుగా జీవించడానికి పిలిచారు. అబ్రహాము పిలుపు నుండి బాప్తిస్మ యోహాను అపోస్తులలు మరియు శిష్యుల పిలుపు వరకు అనేక ఉదాహరణలు వ్యక్తులు దైవ పిలుపులో ఏ విధంగా భాగం పొందారో మనకు బైబిల్ గ్రంథం బోధిస్తుంది. జ్ఞాన స్నానం పొందిన ప్రతి వ్యక్తి కూడా దేవుని కుటుంబములో సభ్యుడు మరియు సభ్యురాలు. ఈ విశ్వ కుటుంబంలోని సభ్యులు తమ బలహీనతల ద్వారా దేవుని విడిచి దూరంగా వెళ్ళిపోతూ ఉంటారు. అటువంటి వారిని సరైన మార్గంలో నడిపించడానికి ప్రభువు కొంతమందిని శాశ్వత ధీకనులుగా గురువుగా కాపరులుగా ఎన్నుకుంటారు. శ్రీసభలో వీరి పాత్ర చాలా ప్రముఖమైనది. విశ్వాస మార్గంలో అందర్నీ నడిపించే బాధ్యత వీరి భుజాలపై క్రీస్తు మోపారు. దేవుడు తాను సంపాదించిన రక్షణను తన సేవకుల ద్వారా బలిపూజను అర్పిస్తూ మానవాళిని మోక్షమునకు నడిపిస్తున్నారు. విశ్వాసులు యొక్క విశ్వాసాన్ని పెంపొందించే బాధ్యత శ్రీసభలో ప్రేషిత కార్యానికి పిలవబడ్డ వారిపై ఎంతగానో ఉంది. మరి అటువంటి ప్రేషితకార్యానికి తర్ఫీదు పొందే గురువిద్యార్థులకు ఎటువంటి జ్ఞానం కావాలి? వారి విశ్వాసం పరిణతి చెందేలా ఏ విధంగా చేయాలి? గురువిద్యార్థులకు వారి కర్తవ్యాన్ని తెలిసేలా ఎలా చేయాలి? తర్ఫీదు కాలంలోనే అన్ని అంశాల గురించి అధ్యయనం (సెమినరీలో) తర్ఫీదు గృహంలో గురువులు బోధించే

దైవశాస్త్ర జ్ఞాన సముపార్జన ద్వారా గురువిద్యార్థుల విశ్వాసాన్ని శ్రీసభ ఎడల తమకున్న ఆలోచన విధానాన్ని మార్చేలాగా క్రీస్తు సేవకులుగా ఉండేలాగున చేయాలని శ్రీసభ ఎంతగానో ప్రయత్నిస్తుంది. మరి అందుకే గురువిద్యార్థులకు ఈ విశ్వాస వికాస పరిణతి బోధన చాలా అవసరం. (Catechetical knowledge)

## గురువిద్యార్థులకు ఏ యే అంశాలలో ఈ విశ్వాస బోధన అవసరం?

గురువిద్యార్థి పవిత్రాత్మ ప్రేరణ ద్వారా దేవుని పిలుపుకు స్పందించిన ప్రతి వ్యక్తి, క్రీస్తును ఇతరులకు బోధించే క్రమములో ముందుగా తన విశ్వాసాన్ని ప్రతిష్టించుకోవాలి. క్రీస్తు గురించిన జ్ఞానం తన మనసులో రోజులు గడిచే కొంది పెరుగుతూ ఉండాలి. రేపటి గురువుగా అభిషేకింపబడే గురువిద్యార్థి ముఖ్యముగా దేవుని యొక్క సువార్తను ప్రకటించడానికి తృష్ణ కలిగి ఉండాలి. విశ్వాసులను మౌళిక మార్గాల ద్వారా దేవునిలో నడిపించాలి. అంటే విశ్వాసులకు దేవుని జ్ఞానాన్ని అందించడంలో సరియైన అవగాహన కలిగి ఉండాలి వారితో ముచ్చటించే శక్తిని కలిగి ఉండాలి. సువార్త అనేది ఒక ప్రదేశంలో ఉన్నటువంటి సంస్కృతిలో బాగా ప్రకటింపబడుతుంది అటువంటి సంస్కృతిని హత్తుకునేలా గురువిద్యార్థి ఉండాలి. తరువాత దేవుడు నన్ను పిలిచాడు నా ద్వారా తాను అనేక మందికి సువార్తను బోధింపబోతున్నాడు దివ్య బలిని అర్పించబోతున్నాడు అనే నమ్మకం గురువిద్యార్థిలో ఎప్పుడు కూడా పెరుగుతూ ఉండాలి. ఇంకా గృహస్థ క్రైస్తవులను కొంతమందిని ఎన్నుకొని వారిని దివ్య సంస్కారాలు, శ్రీసభ సత్యాలను గురించి జ్ఞానమును అందిస్తూ దేవాలయంలో దేవాలయం పనులలో వారు నిమగ్నం అయ్యేటట్లు ప్రజలను ప్రేరణ కలిగించేటట్లు వారిని తయారు చేయాలి. ఇంకనూ విచారణ స్థాయిలో విశ్వాసులకు ముఖ్యముగా దేవుని మార్గాన్ని విడిచిపెట్టి జీవిస్తున్న వారికి దేవుని యొక్క ఉనికిని ఆవశ్యకతను తెలియజేస్తూ, వారు తిరిగి దేవుని సన్నిధిలోకి వచ్చేటట్లు చేయాలి. ఇవన్నీ చేయాలంటే ముందుగా గురువిద్యార్థి దశ నుంచి పవిత్రాత్మ దేవుని సహాయముతో అన్ని విషయాలలో జ్ఞానమందును ప్రాయ మందును ఎదిగేలాగున జీవితాన్ని సవరించుకోవాలి.

## పిలుపొందిన వారికి విశ్వాసం పెంచే మార్గాలు

(1) పవిత్ర జీవితం పట్ల ఆశను పెంచే విధానం పిలవబడిన వారిలో పవిత్రాత్మ దేవుడు ఎప్పుడు కలిగిస్తారు. ఆత్మ నడిపింపు వల్ల వారిలో సువార్త వ్యాప్తి పట్ల తృష్ణ అధిక మవుతుంది. తద్వారా సువార్తను సమర్ధవంతంగా చేయటానికి క్రీస్తును అనేక మందికి పరిచయం చేయడానికి వారికి అవగాహన వస్తుంది. అంతేకాకుండా జ్ఞాన స్నానం పొందిన వారికి కూడా కావలసినటువంటి దేవుని జ్ఞానాన్ని అందించడానికి గురువిద్యార్థులు లేదా మఠవాస జీవిత అభ్యర్థులు శిక్షణ స్థలాలయందు సరైన విధంగా బోధించబడాలి. (2) గురువిద్యార్థులలో లేదా మఠవాస జీవితానికి పిలవబడిన వారికి అనేక రకాల విశ్వాస బోధన పద్ధతులు తెలిసేలా వాటిని ఎలాగా కార్యరూపం దాల్చేలాగా చేయాలి అనేటి దానికి వారికి శిక్షణ ఇవ్వాలి. (3) సత్యోపదేశం పట్ల వారి జ్ఞానాన్ని మరింత లోతుగా పెంచి కతోలిక విశ్వాసం సిద్ధాంతాలను అవగాహన చేసుకునేలా వారికి సరియైన ప్రోత్సాహం ఇవ్వాలి. (4) విచారణలో పెద్దలు దివ్య సంస్కారం పొందేటప్పుడు వారికి ఎటువంటి బోధన సలహాలు విచారణ గురువులు ఇస్తున్నారు అని గమనించడానికి గురువిద్యార్థులకు మఠవాస జీవిత విధానం అవలంబించే కన్యస్త్రీలకు అవగాహన ఇవ్వాలి. (5) శ్రీసభ విశ్వాస బోధన విధానంలో పాటించే మార్గదర్శకాలను ఇంకా పూర్వులు అనుసరించిన పద్ధతులను పిలుపు పొంది శిక్షణ తీసుకునే వారికి వివరించాలి. (6) విశ్వాస వికాసం కొరకు కేటాయించిన అధ్యయన పుస్తకాలలో శ్రీసభ బోధ, పాపు గార్ల లేఖల సారాంశము, విశ్వాసం పెంచే విద్యా మార్గము ఇంకా ఇతర సామాన్య శాస్త్రాలను వీరికి అందించి వాటిని అవగతం చేసుకునేలా వారిని ప్రేరేపించాలి. తద్వారా రేపటి గురువులగా కన్య స్త్రీలుగా ఖచ్చితమైన క్రైస్తవ విశ్వాస బోధ చేయటానికి వీరికి ఒక మార్గము ఏర్పడుతుంది

### ముగింపు


పైన పేర్కొన్న అంశాలు అన్నీ శిక్షణాకాలంలో అధ్యయన ప్రక్రియలో మిళితమై ఉండే విధంగా కాపరులు లేదా బిషపు గార్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కొంతమంది గురువుగా శాశ్వత ధీకనులుగా ఉండ ముందుకు

వస్తారు. వీరికి ఎటువంటి బోధ అవసరమో దానిని శిక్షణ కాలంలో ఇచ్చే విధంగా మేత్రాసన కాపరులు చూసుకోవాలి. గురు విద్యార్థులు కూడా విశ్వాస బోధన యందు శ్రద్ధ వహించాలి. శిక్షణ కాలంలో వారి విశ్వాసము ఎలా పెరుగుతుందో లేదా వృద్ధి చెందుతుందో గమనించుకుంటూ దాని ప్రకారం ముందుకు నడవాలి. అలా చేసినప్పుడు గురుత్వం పొందిన తరువాత వారు ఆత్మ శక్తితో వివిధ మార్గాలను పెంచుకుంటూ విశ్వాసాన్ని పెంచే కార్యక్రమాలు బోధనలు చేస్తారు. ఇంకా విచారణ స్థాయిలోఉపదేశులు ఏ విధంగా ఉండాలి, గుడి విషయంలో వారి బాధ్యతలు ఎలా చేయాలి అని వారికి సరియైన అవగాహన ఇచ్చే గురువులుగా ఉంటారు. కాబట్టి దైవ పిలుపు పొందిన వారికి విశ్వాస వికాస బోధన చాలా అవసరం. అంతే కాకుండా ఇటువంటి అవగాహన అందుబాటులో ఉన్నప్పుడు అనేకమంది దైవ పిలుపును పొందుకొనే వాతావరణాన్ని మనము సృష్టించవచ్చు. దైవ పిలుపుకు ప్రేరణ ఇవ్వటం కూడా ఒక విశ్వాస వికాస బోధనే. కావున తల్లిదండ్రులు, గురువులు, పెద్దలు, ఉపదేశులు, జ్ఞాన తల్లిదండ్రులు అందరూ కూడా పిల్లలు దైవ పిలుపు పొందుకునేలా ప్రార్థన చేయాలి. అంతేకాకుండా పిలుపుకు స్పందించిన వారి కొరకు కూడా ప్రార్థన చేయాలి. తద్వారా వారందరూ దేవుని పిలుపులో స్థిరంగా ఉంటూ ఆ పిలుపుని అర్థం చేసుకుంటూ దేవుని సువార్త వ్యాప్తి చేయటానికి సమర్థవంతమైన గురువులుగా తయారవుతారు.

❋ ❋ ❋ ❋



పరిశుద్ధాత్మ హృదయాలను తెరుస్తుంది, మార్గనిర్దేశం చేస్తుంది



# భక్త యోహాను ప్రచురణలు

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం
రామంతపురం, హైదరాబాదు-500 013. ఫోన్: 91-040-29561761, 29561762
e-mail: stjohnshyd2@gmail.com | www.stjohnseminaryhyd.org
Printed at : Jeevan Institute of Printing